ఆంధ్రసచిత్రవారపత్రిక



స్వర్ణోత్సవ సంవత్సరము 7-1-59



రాజూ రైతు
8
ఇదుగో ప్రభువులు రానే వచ్చారు...
నే చెప్పలేదూ!
బాణాలు వదలకండి - ఆ బందీ కన్నడనే కుర్రవాడు - నన్ను కాపాడ్డానికి నా స్థానంలో తను వెళ్ళాడు. అతన్ని ఎలాగైనా రక్షించాలి
అయితే ఓపని చేద్దాం!
మహామంత్రి ఒక ఉపాయం చెప్పాడు
వీరవర్మా - నీదగ్గర బందీ మా రాజే నని ధృవపడలేదు. తెల్లవారేసరికి రాజు రాకపోతే కోటవప్పగిస్తాం
సరే! కానీ సూర్యుడి ఉదయం, మీరాజు అస్తమయం ఒక్కసారే జరుగుతుంది జాగ్రత్త!
మంత్రి ఉపాయాన్ని అనుసరించి విజయుడు, భీమన్ననీ, మరి నలుగురు నమ్మిన బంట్లనీ వెంట బెట్టుకుని రహస్యమార్గంలోంచి అడవిలోకి వచ్చాడు. అప్పటికే రాత్రి అయింది ....
చీకట్లో నిశ్శబ్దంగా వీరవర్మ సైనిక శిబిరాన్ని సమీపించారు......


సంక్రాంతి
విడుదల....
మోసంచేసే వారు
మోసపోక తప్పదని
నిరూపించే నీతికథ..
విజయా
వారి
అప్పుచేసి పప్పుకూడు
డైరెక్షన్...ప్రసాద్ · · నిర్మాతలు...నాగిరెడ్డి & చక్రపాణి

సంవత్సర చందా
రు. 13-0-0
విడిప్రతిక 25న.పై

ఆంధ్రపత్రిక

సచిత్ర వారపత్రిక

సంపుటము 53
సంచిక 16
7 1-59

Founder : K. NAGESWARA RAO

విలంబి మార్గశిర బహుళ త్రయోదశి బుధవారం

విషయానుక్రమణిక

ముఖచిత్రం:
'మాంగల్య బలం' లో
రాగిణి, రాజసులోచన.

★

రాజధాని కబుర్లు


రాష్ట్రేతరాంధ్రుడు రామలింగస్వామి

దేశం విడిచి బయటికిపోతేగాని తెలుగువాళ్ళు బాగుపడరట! ఇదో నింద దేశంమీద. దేశంలోనే ఉండి, పైకి రాలేకపోయిన తెలుగు వాళ్ళంతా కలిసి కూడ బలుక్కుని, తెలుగుదేశం పై వేసిన నీలాపనింద. ఈ అపనింద పోగొట్టవలసిన బాధ్యత దేశంలో ఉండి కూడా, బాగుపడిపోయినవాళ్ళమీద ఉంది.

బాగుపడే లక్షణాలంటూ ఉంటే, ఎవడున్నా ఎక్కడున్నా బాగుపడతాడు. పరిస్థితుల ప్రభావం కూడా చాలవరకు ఉంటుంది. ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత, పరిస్థితులు చాలవరకు మారాయి. లక్షణాలన్నీ ఉన్నవాళ్ళు బాగుపడుతున్నారు సరే! ఏ లక్షణం, అర్హతా లేని వాళ్ళు కూడా బాగుపడిపోతున్నారు.

జంషెడ్పూర్ లో తెలుగువాళ్లు పనిచేస్తున్నారు. కాన్పూర్ లో పని చేస్తున్నారు. జబల్పూర్ లో ఆర్డినెన్సు ఫేక్టరీలోను, జి. సి. ఎఫ్. లోను తెలుగు కార్మికులున్నారు. మధ్య ప్రదేశ్ లో కొండల, అడవుల మధ్య ప్రదేశంలో ఉన్న దామా దరోలీలలో తెలుగు ఇంజనీర్లు, గుమాస్తాలు, టైపిస్టులున్నారు.

ఒకసారి నేను ఆగ్రా రైల్వే ప్లాటుఫారం పైన ఒక వైమానికాధికారి తల్లినీ, భార్యనీ తెలుగులో మందలిస్తూంటే చూశాను. ఇటార్సి ప్లాటుఫారం పైన ఇద్దరు టికెట్ కలెక్టర్లు తెలుగులో సంభాషించుకోడం విన్నాను. జబల్ పూర్ ప్లాటుఫారం పైన ఒక కార్మిక యువకుడు నాలుగేళ్ల తన కుర్రాడిని కాశీ ఎక్స్‌ప్రెస్ ఎక్కిస్తూ, తెలుగులో బుజ్జగించడం విన్నాను. ఆకాశవాణి వార్తా ప్రసార కేంద్రంలో ఇంగ్లీషుశాఖకు చెందిన ఒక ఉన్నతాధికారి, హిందీ విభాగంలోని ఒక ఉద్యోగికి తెలుగులో సూచన లివ్వడం చూశాను.



శ్రీ వి. రామలింగస్వామి

ప్రవాసాంధ్రు లందరు బాగుపడిపోయినవారే అనుకోడం పొరపాటు. ప్రవాసాంధ్రులందరు చెడిపోయిన వారే అనుకోడం కూడా పొరపాటే!

ఒక్కమాట నిజం! "నాదేశం గొప్పది. నా సంస్కృతి గొప్పది. దేశభాషలందు తెలుగులెస్స, తెలుగును 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్' అంటారు: నేను తెలుగువాణ్ని! దేర్ ఫోర్ గొప్పవాణ్ణి" అన్నవాడు దేశానికి, తనకి కూడా గౌరవం తెచ్చుకోలేడు. "నేను గొప్పవాడి నౌతాను. నా గొప్పతనంలో నాదేశం పాలుపంచుకుంటుంది. ఏదో ఒకరంగంలో నేను ప్రకాశిస్తాను. నా కృషి నా దేశానికి కీర్తి కాంతుల్నిస్తుంది" అంటూ ప్రయత్నించేవాడే దేశానికి కీర్తితెస్తాడు.

వారు విజయాలు సాధించడం మంచిదే. కాని కృషి ఫలించినా, ఫలించకపోయినా, వివిధరంగాల్లో తెలుగువారి ప్రయత్నాలే తెలుగుదేశపు కీర్తిప్రతిష్ఠల నినుమడింప చేస్తాయి.

ఈ 'ప్రవీణుడు' రాజధానీ నగరవాసి. తెలుగుగడ్డమీదుండి కూడా తెలుగువాళ్లు పరాయివాళ్ళుగా భావింపబడిన నాటినుండీ రాజధానీ నగరవాసి. తాళం చెవులు గుప్పిట్లో పట్టుకొని, తెలుగు వారు తెలుగు నేర్వడం, నేర్పడం నేరంగా భావించే నాటి పరిపాలనాకాలంనుంచీ రాజధానీ నగరవాసి. ఈ కారణాలవల తెలుగుగడ్డమీదున్న 'రాష్ట్రేతరాంధ్రుల' మనస్తత్వాలతో పరిచయం గలవాడు.

ఇది కాక, ఇతర రాష్ట్రాలలోని తెలుగు వారితో కొద్దిగానైనా పరిచయం గలవాడు. అందువల్ల 'రాష్ట్రేతరాంధ్రుల' మనస్తత్వాన్ని గురించి తన అభిప్రాయాన్ని తెలపడానికి సాహసిస్తున్నాడు.

దేశం వెలుపలున్న తెలుగువారిలో ముఖ్యంగా రెండు లక్షణాలు కనుపిస్తాయి. రెండూ మంచివే. రెంటిలో ఒకటి 'నెగటివ్'. తెలుగు దేశంలో ఒకప్పుడు స్పష్టంగాను, మరొకప్పుడు అస్పష్టంగాను కనుపించే సంకుచిత భావాలు — బ్రాహ్మణ అబ్రాహ్మణ, రెడ్డి - కమ్మ, విభేదాలపై ఆంధ్ర - తెలంగాణా, సర్కార్ - రాయలసీమ, ప్రాంతీయాభిమానాల ప్రాతిపదికపై ఏర్పడ్డ సంకుచిత భావాలు — రాష్ట్రేతరాంధ్రుల్లో సామాన్యంగా కనబడవు. వారికి సంబంధించినంతవరకు తీయని తెలుగు పలుకులు ఏనోటినుండి వినవచ్చినా సంతోషమే.

రాష్ట్రేతరాంధ్రుల్లో కనవచ్చే మరో మంచిలక్షణం ఉంది. ఇది 'పాజిటివ్': తమ్ముతాము అభివృద్ధి చేసుకొని, తోటి తెలుగు వారికి సహాయంచేసి, తమలో అణగిమణగియున్న తెలుగు తనాన్ని పెంపొందించుకోవాలనే ఆకాంక్ష. మరచిపోరాని తెలుగు సరస్వతిని తమకు మరచిపోరానిదిగా చేసుకోవాలనే ఉత్కంఠ.

* * * * *

గతవారం బొంబాయి ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసయిటీ అధ్యక్షులు, బొంబాయి ఆంధ్రమహాసభ మాజీ అధ్యక్షులు శ్రీ వి. ఆర్. స్వామి హైదరాబాదు నగరం వచ్చారు.

రాజధాని కబుర్లు

రిట్ హోటల్ లో పత్రికా విలేఖరులగోష్ఠి జరిపి, బొంబాయిఆంధ్రులు చేస్తూన్న నిరంతరకృషి ఏమిటో వివరించారు.

నిర్మాణాత్మక కృషి

రిట్జ్ హోటల్ ఒక గుట్టపై ఉంది. క్రింది వాలులో ప్రభుత్వాధికారులకై ఆవాసగృహాలు లేస్తున్నాయి. వందలాది కూలీలు, మేస్త్రీలు, స్త్రీలు, పురుషులు పని చేస్తూ కనపడుతున్నారు. పాటలు పాడుతూ స్త్రీలు ఇటుకలు తెస్తూంటే, పురుషులు ఒక దానిపై ఒకటి పేర్చి కడుతున్నారు. ఆ స్త్రీ పురుషుల భవన నిర్మాణ కృషి బొంబాయి ఆంధ్రుల నిర్మాణాత్మక కృషికీ, భవన నిర్మాణ కృషికీ చిహ్నంగా కనుపించింది శ్రీ స్వామికి.

బొంబాయిలోని ఆంధ్రుల్లో చాలామంది కార్మికులు, కూలీలు, మేస్త్రీలు, దర్జీలు. చేయెత్తి, ఆ భవనాలవైపు చూపిస్తూ శ్రీస్వామి: "బొంబాయిలో ఎక్కడ మేడలు లేచినా, తెలుగు కూలీలు త్రవ్విన పునాదులపైనే" అన్నారు. తెలుగు మేస్త్రీలు సిమెంటు కలపనిదే, బొంబాయిలో భవనాలు సాధారణంగా నిర్మింపబడవట.

ఎన్నో వేల భవనాలు "బొంబేయులకి" నిర్మించి ఇచ్చిన తెలుగు వారి సంస్కృతికి భవనం లేదు ఇంతవరకు అక్కడ. ఆ భవన నిర్మాణంయొక్క అవసరాన్ని మాటలతో వివరించవచ్చు; అంకెలతో చెప్పవచ్చు. అంకెలతోనే చెప్పారు శ్రీ స్వామి.

బొంబాయి నగరంలో ఎనభై వేలమంది ఆంధ్రులున్నారు. అందులో పన్నెండు వేలమంది దాకా పిల్లలు; పాఠశాలలకు పోయి చదువుకోదగినవారు. బొంబాయి నగరపాలకసంఘం నగరంలో తెలుగు వారు ఎక్కువగా ఉండే స్థలాలలో తొమ్మిది ప్రాథమిక పాఠశాలలు నిర్వహిస్తూంది. ఇవి తెలుగు వారి కోసమే ఉద్దేశింపబడినవి. ఈ పాఠశాలల్లో కొన్నింటిలో మాధ్యమిక తరగతులవరకు ఉన్నాయి.

బొంబాయి విశ్వవిద్యాలయం తెలుగుభాషను నేర్పదగిన భాషల్లో ఒక భాషగా గుర్తించింది.

ప్రాథమిక విద్యాదశలో తెలుగు నేర్చిన బాలబాలికలు, తరవాత తెలుగు నేర్వడానికి అవకాశాలు లేకపోవడంవల్ల కళాశాలల్లో ప్రవేశించే సమయానికి మాతృభాషలో ప్రావీణ్యం కోల్పోవడం జరుగుతుంది. ఈ లోపాన్ని సవరించడానికి జన్మించింది 'ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటీ'!

ఈ సంస్థ సభ్యుల ఉత్సాహానికి చిహ్నంగా ఇప్పుడు బొంబాయిలో తెలుగు విద్యార్థులకి ఒక ఉన్నత పాఠశాల నడుస్తూంది. తొమ్మిదిగురు విద్యార్థులతోను ఇద్దరు ఉపాధ్యాయులతోను ప్రారంభమైన ఈ పాఠశాలలో ఇప్పుడు 511 మంది విద్యార్థులున్నారట. గత సంవత్సరం పదకొండుగురు విద్యార్థులు స్కూల్ ఫైనల్ పరీక్షకు కూచుంటే పదిమంది కృతార్థులయ్యారు.

ఈ పాఠశాలకు తనది అని చెప్పుకోదగిన భవనం లేదు. సౌత్ ఇండియన్ సొసయిటీవారి భవనంలోనే తరగతులు నడుస్తున్నాయి. వడాలా ప్రాంతంలో నాలుగు వేల చదరపుగజాల నివేశన స్థలాన్ని బొంబాయి నగరపాలక సంఘం 99 సంవత్సరాల కౌలుకిచ్చింది. భవన నిర్మాణానికి ఇదివరలోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఐదు వేల రూపాయలు విరాళం ఇచ్చింది. నాటక ప్రదర్శనలద్వారా, విరాళాలద్వారా ప్రోగయిన ముప్పై వేల రూపాయలు ఫిక్సెడ్ డిపాజిట్లో ఉన్నాయి. రెండు లక్షలైనా కావాలన్నారు శ్రీ స్వామి.

శ్రీ స్వామి ఈ సందర్భంలో విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. ని కలుస్తున్నామని తెలిపారు. ఇంటర్వ్యూ మంచి ఫలితాలకు దారితీసిందనే ఆశిద్దాం.

డా. ఎల్లాప్రగడ సుబ్బారావు పేరు వినని తెలుగువాడుండడు. చిన్నతనంలోనే దేశం విడిచివెళ్ళి, అమెరికాలో స్థిరపడి, నిరంతర పరిశోధనా ఫలితంగా 'ఏరోమైసిన్' వంటి మందులు కనిపెట్టి, తనకు, తెలుగుదేశానికి, భారతదేశానికి, తనది చేసుకున్న అమెరికా దేశానికి గౌరవం తెచ్చాడు డా. సుబ్బారావు. అతడు కీర్తిశేషుడు—నిజంగా కీర్తిశేషుడు.

డా. సుబ్బారావు స్థాపించిన సంస్థ లెడర్లీ. ఈ లెడర్లీసంస్థలో భారతదేశంలో మహోన్నత పదవి నధిష్ఠించినవారు శ్రీ వి. రామలింగస్వామి. తమ పదవి నిర్వహణవల్ల దొరికిన అవకాశాలను బొంబాయి ఆంధ్రుల అభివృద్ధి కార్యక్రమాలలో వినియోగిస్తున్నారు వారు. ఏ విషయం గురించి ప్రస్తావించినా, వారి దృష్టి ఆ కార్యక్రమాలపైనే ఉంటుంది.

ఈ 'ప్రవీణుడు' వారితో మాటాడుతున్న తరుణంలో 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక' ప్రస్తావన వచ్చింది. సచిత్ర వారపత్రిక స్వర్ణోత్సవ సందర్భంలో బొంబాయి ఆంధ్రుల అభినందనలు తెలిపారాయన. 1908వ సంవత్సరంలో పత్రిక స్థాపింపబడింది బొంబాయిలోనే నని గుర్తుకు తెచ్చారు.

"ఆ నాడు నాగేశ్వరరావుగారు స్థాపించిన ఆంధ్ర పత్రికకు సంక్రాంతి పండుగ దినంనాడు స్వర్ణోత్సవం జరుగుతూంది. సంక్రాంతినాడే మేమొక ఉత్సవం జరుపుకుంటున్నాం. నాగేశ్వరరావుగారి పేరట ఒక గ్రంథాలయం స్థాపిస్తున్నాం. ఈ స్థాపనోద్దేశ్యం సంగతి మేము తెలియపర్చగానే, శ్రీ శంభుప్రసాద్ మాకు మూడు వేల రూపాయలు పంపారు" అని శ్రీ స్వామి తెలియచేశారు.

బొంబాయి ప్రభుత్వంయొక్క ఔదార్యాన్ని కూడా ప్రస్తుతించారు శ్రీ స్వామి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాదులోని మరాఠీ, తమిళ సంస్థలకు సహాయం చేస్తూన్నట్లే, బొంబాయి ప్రభుత్వం సాధ్యమైనంతలో సహాయపడుతూందని, ఐతే, ఈ సహాయం చాలదని శ్రీ స్వామి అన్నారు. బొంబాయినగర పాలకసంఘం, ఇతర భాషా సమూహాలు తమతో చాలా సహకరిస్తున్నాయని వారు తెలిపారు.

బొంబాయిలోని ఉన్నత పాఠశాలని సర్వార్థసాధక పాఠశాలగా రూపొందించాలని వారి దొక స్వప్నం. శ్రీ స్వామిలో రెండు పేర్కొనదగిన లక్షణాలున్నాయి. ఒకటి: చక్కటి కలలు కనగల్గడం. రెండు: ఆ కలలను నిజాలు చేయగలగడం. వారిది మితిలేని ఉత్సాహం. వారికే విషయంపై అభిమానమున్నా, దాన్ని గురించి ఉత్సాహంగా మాటాడతారు. వినునిముషాల్లో ఆ ఉత్సాహం వినే వారికి సంక్రమిస్తుంది.

అమెరికాలోని వాల్ డిస్నీ నగరంలో, ఆ నగరంలో రబ్బరు జంతువులు స్విచ్చి నొక్కితే కరచ రావడం, జపాన్ దేశపు రాజధాని నగరంలో సల్ఫర్ స్నానాల ఏర్పాట్లు, హైదరాబాదులోని 'దిల్కుష్' అతిథిగృహ ప్రాంగణంలో నిలబడితే కలిగే ప్రాతఃకాల సూర్యోదయ దర్శనానుభవం, బాంకాక్ నగరంలోని దర్జీవాళ్ళ పనితనం—ఇవన్నీ ఆయనలోని ఉత్సాహాన్ని రేకెత్తిస్తాయి.

'ఫణి' ప్రదర్శనం

డిటెక్టివ్ కథలు, నవలలు, నాటకాలు అంటే ఏగాదిగా చూసే మిత్రులు చాలమంది కనిపిస్తున్నారు. అవి పాశ్చాత్యులు కూడా సాహిత్యంగా పరిగణించరని వారి వాదన. పాశ్చాత్యుల విమర్శలకు నిష్కారణంగా మనం ఎందుకు బద్ధులంకావాలో అర్థంకాదు.


పాశ్చాత్యులుకూడా మనుష్యులే కనక, వాళ్ళ అభిప్రాయాలలో కూడా తప్పులు ఉండడం సహజమే కనక, వాళ్ళ అభిప్రాయాలను మనకు తోచిన విధంగా స్వీకరించడం మంచిది.

పదహారో శతాబ్దంవరకు నాటకాన్ని సాహిత్యఖండంగా పరిగణించడానికి సందేహించిన పెద్దలు చాలామంది కనపడ్డారు ఇంగ్లండులో. ఆ ఇంగ్లండులోనే నాటకరచన అత్యుత్తమమైన సాహిత్యోపాసనగా పరిగణింపబడుతోంది నేడు. 'కావ్యేషు నాటకం రమ్యం' అని మన పెద్దలు ఎన్నడో చెప్పారు. పాశ్చాత్యులు కూడా అప్పుడప్పుడు తప్పుటభిప్రాయాలు వెలిడిస్తూంటారని, అవ పరమనిపిస్తే వారాభిప్రాయాలు మార్చుకుంటారని అనడానికి ఇంతకంటె తార్కాణం వేరే ఏం కావాలి?

ఈ విషయం అటుండనిచ్చి—పేకముక్కలు కలిపిపంచినట్లు, పిల్లలకి మిఠాయి పంచిపెటినట్లు, ముందే సిద్ధాంతాలు ఏర్పరచుకొని అవి అవసరం వచ్చినప్పుడల్లా పంచిపెట్టడానికి విమర్శకులకు అధికారం లేదు. కొ త్తరకం రచనలు వచ్చినప్పుడు, ఆ రచనలను పరిశీలించి నిర్ణయాలకు రావల్సి ఉంటుంది. ఈ విషయం కూడా విమర్శకులు గమనించాలి.

డిటెక్టివ్ సాహిత్యానికి వ్యతిరేకంగా విమర్శకులు వెలిబుచ్చే అభిప్రాయాలు మరి రెండు ఉన్నాయి: ఒకటి, షర్లాకుల్లాటి వారు తెలుగుదేశంలో లేరని. అందువల్ల, డిటెక్టివ్ నవలల్లో, కథలోని పేర్కొనబడే విషయాలు ప్రకృతి విరుద్ధాలని. రెండు, డిటెక్టివ్ కథల్లో సంఘటనలు దొంగలకి, దోపిడీదారులకి, హంతకులకి సంబంధించినవి అని. అందువల్ల పాఠకులను అవినీతి కార్యాచరణకు ప్రోద్బలం చేస్తాయని.

మొదటి వాదనలో కొంత బలం ఉంది. కాని, మన పోలీసుశాఖ దేముడిపై భారంవేసి దొంగల్ని పట్టుకుంటూందా? హైదరాబాదు నగర పోలీసుశాఖ నేరాన్వేషణలో అవలంబించే పద్ధతులు కొన్ని ఈ విమర్శకులు తెలుసుకుంటే ఆశ్చర్యపోతారు. గత సంవత్సరం సెంగరేణి కాలిరీస్ కార్యాలయంలో ఒకహత్య జరిగినప్పుడు, ఇరవై నాలుగు గంటల్లో హంతకుని నిర్బంధంలోకి తీసుకుంది పోలీసుశాఖ. ఈ నేరాన్వేషణ హంతకుడు పొరపాటున వదలివెళ్ళిన ఉత్తరీయంపై చాకలి గుర్తుపై ఆధారపడి జరిగింది.



జుమ్మా మసీదు (ఢిల్లీ)

[ఫొటో: ఎస్. రామస్వామి-మద్రాసు.

హైదరాబాదులోని రెడ్‌హిల్సు ప్రాంతంలో ముప్ఫై వేల రూపాయల దొంగతనం జరిగింది. దొంగలు కాల్చిన సిగరెట్లనుబట్టి ఆధారంగా, పాకిస్తాన్ సరిహద్దువరకు వెళ్ళి దాదాపు సొమ్మునంతా పోలీసుశాఖ వాపస్ తీసుకొచ్చిందని ఎంతమందికి తెలుసు?

హైదరాబాదు నగర పోలీసు క్రైమ్‌శాఖలో మొన్నమొన్నటివరకు అసిస్టెంటు కమీషనర్‌గా ఉన్న శ్రీ ఎస్. నరసింహమూర్తికి పోలీస్ మెడల్ రాష్ట్రపతి బహూకరించారని ఈ విమర్శకులకు తెలుసా?

కేవలం తమ అజ్ఞానంపైన, తెలుగు డిటెక్టివ్ రచయితల కల్పనాశక్తి విహీనతపైన ఆధారపడి, 'మూక' విమర్శలు చేయడం సాహితీ విమర్శకులకు న్యాయం కాదేమో?

డిటెక్టివ్ రచనలు అవినీతిని ప్రోత్సహిస్తాయేమోనన్న భయం సంగతి అలా ఉండనిచ్చి, అవినీతిని డిటెక్టివ్ రచనలు మాత్రమే ప్రోత్సహిస్తాయనే ఆరోపణ చేయడంకూడా న్యాయం కాదేమో?

*   *   *   *

గతవారంలో సికిందరాబాదు శ్రీ కాళిదాసు నాట్యమండలి ఆంధ్ర యువతీమండలి హాలులో శ్రీ ప్రఖ్య శ్రీ రామమూర్తి రచించిన 'ఫణి' నాటకం ప్రదర్శించింది. 'ఫణి' నాటకం ఆంధ్ర సచిత్ర వారపత్రికలో సీరియల్ నాటకంగా ప్రచురితమైన విషయం వారపత్రిక పాఠకులకు తెలిసినదే.

([illegible]-వ పేజీ చూడండి)



గతసంవత్సర సింహావలోకనం

గడిచిన సంవత్సరాన్ని ఒకసారి సింహావలోకనం చేదాం. పార్లమెంటు శీతకాలపు సమావేశాన్ని ఒకసారి అవలోడనం చేదాం.

ఈ శీతకాలంలో పారమెంటు 26 సార్లు సమావేశమైంది. ప్రభుత్వానివి 17 బిల్లులు ఆమోదింపబడ్డాయి. 10 బిల్లులు వాయిదాలో ఉన్నాయి. వీటిలో మూడు బిల్లులు సెలెక్టు కమిటీదశలో ఉన్నాయి. 1248 ప్రశ్నలు స్టార్ గుర్తుగలవి, 2196 ప్రశ్నలు స్టార్ లేనివి, 8 స్వల్పవ్యవధి ప్రశ్నలు వచ్చి ప్రభుత్వ సమాధానం పొందాయి. లోక్ సభ సమావేశాలు చూట్టానికి మొత్తం 29 076 మంది ప్రేక్షకులు హాజరయ్యారు.

ఢిల్లీనిగూర్చి దాదాపు 800 ప్రశ్నలు వచ్చాయి. వీటిని వేసినవారిలో చాలా మందికి ఢిల్లీతో ఎటువంటి సంబంధమూ లేదు. పార్లమెంటులో ఢిల్లీ ప్రతినిధులు ఎనిమిదిమంది ఉన్నారు. వీరిలో శ్రీ ఎస్. కె. డే, శ్రీమతి సుచేతా కృపలాని బెంగాలీలు. కృష్ణనాయర్ అనే ఆయన ఇంకో ప్రతినిధి. ఆయన మలయాళీ. ఈ ఢిల్లీ ప్రతినిధులంతా వేరే విషయాలపై ఆసక్తి ఉండగా, ఢిల్లీకి ప్రాతినిధ్యం ఏ మాత్రం వహించని సభ్యులు ఢిల్లీనిగూర్చి ఉత్సుకత పడిపోతారు. ఢిల్లీకి నిజానికి ఇంతమంది ప్రతినిధులు అనవసరం. వీరి సంఖ్యని తగిస్తూ రాజ్యాంగాన్ని సవరిస్తే కొంత డబ్బైనా కలిసొసుంది.


కాంగ్రెసుపలుకుబడి తగ్గిపోవటానికికూడా ఇదే కారణమై ఉండవచ్చు. ఢిల్లీకి చెందని వారిని ఈ నగర ప్రతినిధులుగా కాంగ్రెసు పార్టీ అంటగట్టింది. మంత్రి ఎస్. కె. డే. ఏ లెక్కలో చూసినా ఢిల్లీ ప్రతినిధి కాలేరు. మునిసిపల్ కార్పొరేషను పార్లమెంటులోని ఢిల్లీ సభ్యులను పిలిచి 'మీ బదులు ఢిల్లీమీద మరికొంత ఎక్కువ శ్రద్ధతీసుకొనే సభ్యులనెందుకు నియమించకూడదు ?' అని అడగటం తప్పనిసరయ్యేట్లు కనిపిస్తోంది. లేకపోతే 'ఈసారిసమావేశంలో మీరేం సాధించినట్లు ?' అని కాంగ్రెసో కార్పొరేషనో ఈ సభ్యులను నిలేసి అడగాలి.

ఈసారి సమావేశంలో, జలియన్ వాలా వీరుల స్మారకచిహ్నాన్ని గూర్చి ప్రశ్నలు వేశారు. ఇలాగే ఢిల్లీ పౌరులు కూడా, 1919 వ సంవత్సరంలో జాతీయోద్యమంలో మరణించిన ఢిల్లీయోధుల స్మారక చిహ్నం కోసం చాలా డబ్బు పోగుచేశారు. నాటికి 8 వంతుల మాయాలు వడీలెక్క కట్టిచూసినా ఈపాటికి ఆడబ్బు రెండింతలైఉండాల్సింది. ఇప్పుడీ డబ్బు ఏమైందో ఎవరికీ తెలియదు. స్మారకచిహ్నం సంగతి సరేసరి, దాని అతీగతీ లేదు.

డబ్బంటే జ్ఞాపకంవచ్చింది. మహాత్మా గాంధీ స్మారకచిహ్నానికి ఢిల్లీ ప్రజలు రు10 లక్షలు పోగుచేశారు. ఇందులో ఇప్పటికే రు8 లక్షలు ఖర్చయిపోయిందని తెలుస్తోంది. ఈ మూడు లక్షలు దేనికి ఖర్చయింది ఎవరికీ తెలియదు. స్మారకనిధి తాలూకు ఆడిట్ అయిన పద్దులుకూడా ఉన్నాయో లేదో తెలియదు. ప్రజాహితం కోరే పెద్దమనిషి ఎవరైనా దీనివిషయమై భోగట్టా చేసి యథార్థం బైటపెడితే బావుండును.

డిసెంబరు 19-న లోక్ సభలో ఒక స్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ పునరావాస శాఖామంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నా, పశ్చిమ బెంగాల్ లోని కాందిశీక శిబిరాలలోను, రక్షణార్థి గృహాలలోను దర్యాప్తులు చేశామన్నారు. "ఈ దర్యాప్తుల ఫలితంగా, ధన సహాయానికి అనర్హులయిన వారనేకులు అక్కడ నివసిస్తున్నట్టు కనుక్కొన్నాము. కొందరు ఉద్యోగాలు చేస్తూకూడా ధనసహాయం పొందుతున్నారు. కొంతమంది పిల్లల తల్లిదండ్రులు బ్రతికేవున్నారు, కాని అనాథలని చెప్పి సహాయం పొందుతున్నారు. కొందరు స్త్రీల భర్తలు బ్రతికే వున్నారు, కాని ఆ స్త్రీలు అనాథలుగా చెలామణీ అవుతున్నారు.

ఇది పశ్చిమ బెంగాల్ లో రక్షణార్థుల సంగతి. మరి పశ్చిమ పాకిస్తాన్నుంచి వచ్చేసిన రక్షణార్థుల సంగతేమిటి? వీరిని గూర్చి కూడా యథార్థ సమాచారం ప్రజలకు వెల్లడించటం అవసరం. పునరావాస శాఖ మాజీ మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ లోగడ ఒక కమిటీని నియమించిన సంగతి తెలిసినదే.



భారతదేశంలో పర్యటిస్తున్న ఘనా ప్రధాని డా॥ క్వామే న్క్రుమా (ప్రధాని నెహ్రూజీ పక్కన), భారతదేశంలో ఘనా హై కమీషనరు శ్రీ జె. బి. ఎర్జువా.

పశ్చిమ పాకిస్థాన్‌నుంచి వచ్చామని చెప్పుకుంటున్నవారు నిజంగా రక్షణార్థులేనా? ఒకసారి కాకుండా ఎక్కువసార్లు పునరావాస సహాయం పొందినవారెవరైనా ఉన్నారా? షాపులు పెట్టుకునేందుకు గృహాలిస్తే వాటిని ఎక్కువ అద్దెలకు ఇతరులకిచ్చిన వారున్నారా? ఇలాంటి విషయాలన్నీ సాకల్యంగా కనిపెట్టేందుకు ఈ కమిటీని నియమించారు. కాని ఈ కమిటీ నివేదిక ఇంతవరకూ వెల్లడి కాలేదు.

తూర్పు పాకిస్థాన్ రక్షణార్థులపట్ల ఒక వైఖరీ, పశ్చిమపాకిస్థాన్ రక్షణార్థులపట్ల ఒకవైఖరీ ప్రభుత్వం ఎందుకు అనుసరిస్తోందీ అని ప్రశ్న. తూర్పు పాకిస్థాన్ రక్షణార్థులకు వస్తుపరిహారం లభించటంలేదు. కాని పశ్చిమపాకిస్థాన్ రక్షణార్థులకు పరిహారం లభిస్తోంది. సహాయానికి అనర్హులైనవారు కొందరు కాందిశీక శిబిరాల్లో ఉంటున్నారని అంటున్నారు. కాని రక్షణార్థులుగా పరిగణింపబడి సహాయం పొందుతున్నవారు కూడా ఆ శిబిరాల్లో ఉంటున్నారా అనేది తేల్చాలి. పశ్చిమపాకిస్థాన్ రక్షణార్థుల పట్ల మాత్రమే దాక్షిణ్యం ఎందుకు చూపిస్తున్నారో తెలియదు. ఈ ప్రశ్నను వార్తాపత్రికలవారుగాని, పార్లమెంటు సభ్యులుగాని అడుగుతారని తోచదు.

* * *

పోయే సంవత్సరానికి వీడ్కోలు, వచ్చే సంవత్సరానికి స్వాగతం చెబుదాము. ఢిల్లీ ప్రజలు కొత్తసంవత్సరానికి విందులతో వినోదాలతో స్వాగతమిస్తారు. దీనికప్పుడే ఢిల్లీ క్లబ్బులూ, హోటళ్ళూ ఆయత్తమవుతున్నాయి. చిత్రమేమిటంటే, భారతీయులు క్రైస్తవ సంవత్సరాదికి పాశ్చాత్య పద్ధతిలో పండుగ చేసుకుని, అదయిపోయిన తర్వాత ఇంగ్లీషు భాషతో సహా పాశ్చాత్య సంప్రదాయాలన్నిటిని దుమ్మెత్తిపోస్తారు.

1958 సంవత్సరాన్ని సింహావలోకనం చేస్తే "ఏమున్నది గర్వకారణం?" అనిపిస్తుంది. ఎక్కడ చూసినా సంక్షోభం, నైరాశ్యం, ఆందోళన. భారతదేశాన్ని సైనిక నియంతృత్వాలు చుట్టుముట్టివేశాయి. కొన్ని దేశాలలో ప్రజలు తమంత తామే నియంతృత్వాల్ని ఆహ్వానించారు. కొన్ని దేశాలలో నియంతలు ప్రజాస్వాతంత్ర్యాన్ని బలాత్కారంగా హరించారు.

ఇక భారతదేశం సంగతి. గతసంవత్సరం భారతదేశం పెద్ద ఆర్థిక సంక్షోభానికి లోనైంది. తీవ్రమైన తిండి కొరత ఏర్పడింది. భాషావాద భేదాలపై వివాదాలు చెలరేగాయి. కార్మికుల ఆందోళన ఎక్కువైంది. భారత జాతీయ కాంగ్రెసుకు అంతర్వ్యాధి కూడా 1958 లోనే ప్రారంభమైంది. ప్రధానమంత్రి చెప్పినట్లు కాంగ్రెసు వాదులు మహంతులుగా తయారయ్యారు. పదవులపై వ్యామోహం పెంచుకున్నారు. కష్టపడి పనిచెయ్యటం ఆదర్శంగానూ, క్రమశిక్షణ కేవల నినాదంగానూ మిగిలిపోయాయి.

ఇతరులు మన్ని గూర్చి ఏమనుకుంటున్నారో అప్పుడప్పుడు తెలుసుకోవటం మంచిది. ప్రసిద్ధ చరిత్రకారుడు డా॥ ఆర్నాల్డ్ టాయిన్‌బీ 1957లో మనదేశం వచ్చారు. ఆ తరవాత ఆయన "ఈస్ట్ టు వెస్ట్" అని ఒక పుస్తకం రాశారు. అందులో ఆయన భారతదేశాన్ని గూర్చి తన అభిప్రాయాలు ఇలా వెల్లడించారు:

"తిండికి లేకపోయినా భారతీయ గోవులకు హక్కులకేం తక్కువ లేదు. పాశ్చాత్య గోవులకుకూడా అన్ని హక్కులు లేవు. భారతీయగోవులు నిర్భయంగా పొలంమీదికి దాడిచేసి పండినపంటను ధ్వంసం చెయ్యవచ్చు; కూరగాయల అంగళ్ళమీదికి దాడిచేసి అన్నీ నాశనం చేయవచ్చు. ఆవులకేంగాని, పక్షులు ఇంకా దూకుడుగా ఉంటాయి. ఒకరోజున నేనూ, మా ఆవిడా ఎల్లోరా గుహలకు వెళ్ళాము. ఒక గుహ బయట చెట్టుక్రింద కూర్చుని అల్పాహారం తీసుకుంటున్నాము. ఎప్పుడు చూసిందో ఒక డేగ—రివ్వున వచ్చి నా ప్లేటులోంచి ఒక మాంసంముక్క తన్నుకుపోయింది. మా కారు డ్రైవరు కర్రతో అదిలించాడుగాని, తన్ను చంపడని తెలుసుగావును, నిర్భయంగా వచ్చి తన్నుకుపోయింది. హోటలులో ఎలక్ట్రిక్ లైట్ల బ్రాకెట్లమీద పిచ్చుకలు కాపురం ఉంటాయి. మనం భోజనం చేసేటప్పుడు 'మాకూ కొంచెం పెట్టరూ' అంటున్నట్లు బల్లమీద వాలాయి. నేను తాగుతుంటే నాకు మూడుగజాలదూరంలో ఒక కాకి వాలింది. 'నాకు పెడతావా పెట్టవా?' అని బెదిరిస్తున్నట్లు నన్ను చూసింది. పోనీగదా అని ఒక రొట్టెముక్క పడేశాను. వెంటనే బాల్కనీ గోడమీద బ్రహ్మదేవుడు మరో ఆరు కాకుల్ని అప్పటికప్పుడు సృష్టించాడు. ఏముంది? కాకులమూక నా రొట్టె కొస్తా

(54-వ పేజీ చూడండి)

వడ్రంగి పిట్ట

పడాల్ దొర ఫెడేల్ ఫెడేల్‌మని తలుపులు తన్నేసి బొందలాంటి పళ్ళింకా తోముతూ బడ్డీమీద కూలబడాడు.

ఎదురుగా పశువులపాకలో గవుసిగెడ, పెటకొరంగా చూసింది దొరవెంపు...... నా పళ్ళూ నీపళ్ళూ పోటీవేసి చూసుకో అన్నట్లు......

"ఛస్...దిక్కుమాలిన తలుపులు..." అని అరిచాడు. పాలికాపు తలుపులయ్య 'వొస్తన్నా దొరో!' అని రంగంలో ప్రవేశించి... "ఏం పిలిచారూ?" అని ముఖం బోకి ముఖంలోకి చూశాడు

కున్నయేనుకు పిలలా ఏకాగ్రని ధాన్యం కొట్టు తలుపులు తన్ని పోశాడు. ఫెళఫెళ విరుచుకపడాయి తాతలనాటి పుచ్చిపటిక చెక్కలు...

"తిన్నకుపచ్చినా, ఊడిపడం వేదురా! తలుపులు...అందుకే పిదగాలేన్నేశాను..."

తలుపులయ్య విరిచెక్క కొచెక్క, విముక్క కొముక్క చూసి, భోరుమన్నాడు.

గవుడిగేది పాకలో భళ్ళున తుమ్మి ఫక్కున నవ్వింది. పేడకంపు గుప్పుమంది. పాకమీద తాటాకులు అపతెపలాడాయ్ గాలివిసురుకి!

తలుపులయ్య పలుపులు తెంచుకొన్న పశువులా బెదురు బెదురుగా చూసి, ఇకిలించి..."దొరోయ్! కొత్త తలుపులు చేయించాలి......అదలిల జోరుగా కుప్పలు నూరిపే సంతే...దాన్నెందెంటోపోస్తావ్? అతాపేకీ కొట్టు తయ్యారవ్వకపోయేనా... బట్ల యీదిలో నిలబడి యేడవాల్సిందే!" అన్నాడు.

పడాల్ దొర పళ్ళు భళ్ళున తిప్పుకొని... కళ్ళు మిటకరించి, గేదెవంపు చూస్తూ, "ఒరేయ్ తలుపులూ...! గేదెని తోలుకుపోయి, అప్పగిచ్చి......దాన్లో వొడ్రం మేస్త్రిని యెంటేసుకురా! యెలు...... బొయ్యిందో నీతల పితకబోదుసా...పో"

పడాల్ దొర కాలు నొప్పిపుట్టే తన్నుకొన్నాడు. తలుపు చెక్కలు విషాదంగా కోదిస్తున్నయ్! వాడు పొగాకుకాడ పైకిదీసి, పాయలుదీసుంటే తలుపులు, చెయ్యి చాచాడు "దొరోయ్! దొరా!" అంటూ...

"పొగాకు పాయలు దీసినపుడలా చెయ్యి చాస్తావు...ఏం కర్మరా! నాలు తిరుక్కుండానే, జీతం జీతంలాగ తీసికెల్తావు....ఇంకెప్పుడన్నా అడిగావో...! హుం" అని ఉరిమాడు దొర.

తలుపులయ్య పొణాంగుకుని, గేదెని తోలుకొని, బయల్దేరాడు...దొరమాటలు 'వొడ్డరం మేస్త్రిని తీసుకరాపోయ్యావూ... బుర్ర తలుపులుమధ్య క్కుక్కిన నొక్కుతా' అన్న విసురులు...నెమరేసుకుంటూ ముందుకు పోగాడు.

"రమణశ్రీ"

"శామ్యేల్ గాడు లేదూ...? ముసలి తొక్కు......ఆణిపిలూ" అంటోంది మనస్సు...

పడాల్ దొరంటే, తనలాంటి వానిపీళ్ళకి దొర. పొలం పండిసాడు. ధాన్యం తీసుకొచ్చి కొట్లు నింపుతాడు. అమ్ముతాడు. మళ్ళీ పొలం పెట్టుబడిపెట్టి పండిస్తాడు. తన కళ్ళ చుట్టూ గుండ్రంగా తిరుగుతోంది జీవితం...

పొగాకుపాగుతో జానెడు చుట చుట్టి వెలిగించాడు దొర...గుప్పు గుప్పున పొగ బండిలా చప్పుడు చేస్తూ పీలుస్తూ...కమ్మని వాసన గుండెల్నింపుకొంటూ...ఎదురు చూస్తూ...

అంతా తను సంపాయించిందే...స్వార్జితం... ఓహ్ ధాన్యం పంట...విరగబండిన చేలు...చిమా వాల్లాకుప్పలు ఆకాశమంత యెత్తు లేచి...ఎన్నాళ్ళు నూర్చినా తరగడం లేదు. నాలుగు బంతులు దూడలు రాత్రింబగళ్ళు తొక్కిరి దిక్కిరెపోయి తిరుగుతున్నా తరగడం లేదు.

ఏనాటి తలుపులో...? ధాన్యంకొట్టువి, తడిసి, వాన ఎండకెండి. అటూ యిటూపడకుండా పేచి పెడితే కాలితో పకల దన్నాడు...అదృశ్యం మరీ మరీ గుండెలకి తెరగటి తోలు బొమ్మలాట లాడుతోంది.

కొబ్బరి చెట్టుమీదవడ్రంగిపిట్టముక్కుతో బెరడుమీద చప్పుడు చేస్తూ చూస్తోంది దొర వెంపు...'నీకొబ్బరి చెట్టు బెరడి కింద పురుగుల్నే తింటే?' అంది గొంతు చించుకొని...

వడ్రంగి పిట్టమీద దొర కోరగా చూసి... తల దించేసుకొన్నాడు...

కళ్ళెం తెంచుకున్న గుర్రంలా మాట్లాడే పెళ్ళాం లోపల్నుంచి తొంగిచూస్తోంది...

"ఏయ్! ఇదిగో! నూడు...ఆ తలుపులలా పగల్నాకకపోతే, కొబ్బరిచెట్టెక్కి కొబ్బరికాయలు దింపరాదూ!" ఇలాగే, నా నా వాగుడూ వాగుతూ రెచ్చగొడుతోంది.

"కొత్త తలుపులు చేయించనా కెంతవుద్దో ఎరుగుదువా?...ఇలాగే, డబ్బు తగలెట్టేయ్! నిప్పు నెత్తిన పెడతా...అనుక్కు తన్నొచ్చు. యెవరో కుర్రా ఋఖ్యాన్నారు...మనిషి కెంత తోపి అంతే?...నా మెళ్ళో పుస్తె తప్ప మారేం చేయించావు?!...తెచ్చిన దాన్నెంత ధర నిలబెట్టమ్మతావా? అంటే అది నేను...తేనమ్మి పారనూకుతావు... నీతో యెలాపొవను?...ఎటి ముందు కాపరం?...ఎందుకొచ్చిన కాపరం?..."

పడాల్ దొర పొగాకు పొగలో పొగచెక్కినముఖం...ఇల్లాలు నిరంతరం ఉపయోగించే సాహిత్యంతో జేవురించింది. బుసబుస పొంగిపోయాడు. చంటిమీద జాగుతోన్న గొడెలాంటి సువ్వాలు తో పళ్ళు బిగుక్కుంటూ, "ఛీ...నోరుమ్మయ్!" అని అరిచాడు.

ధాన్యంకొట్టు వోరుమని, ఆవులించింది. పరిసర వాతావరణం కుక్కలా మొరిగింది... తన యింటి చుట్టూ పాకలూ...గడ్డిమేట్లూ, పశువులపాకలూ...మేకలూ...గొర్రెలూ... అదికి బళ్ళు తోలుకొచ్చే యిస్తూ...పశువుల సంతలో బేరగాళ్ళు...ఒక శ్రేమిటికి నానాకాని కాంగలం...తన యింటి చుట్టూ ముసురుతోంది!

'అలా పొలాల కోట్లు బాగుసేయించి తిలుపులు కటించి ఉంచాల... లేకపోతే...' అంటోంది మనస్సు.

'ఏదీ యిలాగుద్దీ... లే!' అంటోంది పెళ్లాం గొంతు. వడ్రంగిపిట్ట చెట్టు మీద ఎగురుతో, ఉలిలాంటి ముక్కుతో బెరడుని కలిచి, పురుగుల్ని తిని కడుపు నింపుకొంటోంది.

పెళ్లాం గొంతు ఖణఖణ మోగుతుంది.

"అబ్బబ్బ! వకోగా సెప్పాలేటి! నాకు తెలీదూ? ఏ సేమా, లేటి గేళనుంచే దాకాల వంతు ల్నడిగితే సరి! ఆయనే సెప్పి తిప్పి పాడు... ఈపడాల్ దొరదగ్గిరా! దొంగ కాలు... వినా, రానీ... ఆడి మొగం... అతేం సేసును?" అనుకున్నాడు.

"వొడరం మేస్త్రీ సంగతి నాకు తెలదు. జాగర్తగా సుసులు కో! అన్నీ కొత్తుమ్మిర్చి పెట్టమంటాడు. అది గాకా లేది గాదాలని పదిసార్లు తిప్పి పంపుతాడు. సూసుకో! ఆడివల్లో ఒడావో, లేని వట్టు పిండి వట్టు పిండివారేసాడు."

మళ్ళీ కంచులా మోగింది పెళ్లాం...

తిలుపులయ్య తిగావుకొంటూ సంకటి పాక్స్యేల్ ని వెంటబెట్టు కొచ్చాడు.

"సిక్కాడు దొర'య్! పామేల్ తాం. బలే పనోడులే! అన్ని మాడాల... అడిపని మాడాల... పెద్దబాడిలి సుక్కడులో, ఈడి ఆర్నాలే... తాట పెటకి పెట్టు మంగలి పదాలు పెక్కినట్టు పెక్కి పారేసాడు! ఇక మోటపనో! ఊళ్ళోవాళ్ళందరికీ, ఈడే గురువు... మా సెపెపనోడులే దొరా!"

"అబ్బ! యేటాసోద..." కొండించి ఉమ్మేసి, "ముసలి తొక్కని లాక్కొచ్చేవేం? లోపడిక్కి?... ఈడికంటే, సద్ది ముండావో డివడూ దొరకలేద్రటా నీకు!" అని గదిమాడుదొం.


"అంతా పనులోకి పొయ్యారుదొరా! ఎవడూ కనిపించక... ఈడు మాతిరం... తిక్కవోడా?... కొంచెం సరిగా సేయిం చొప్పని లాక్కొచ్చాను."

అన్నాడు తిలుపులు...

పామ్యేల్ పాటిగా, ముడతలుపడి, అద్దుడు కొగితం పెల్చిన కల్ల సిగరంగులో, సెత్తిమీద తెలుపూనలుపూ కలిసిన వెంట్రుకలూ పద్పాడీ, ఎండుగడ్డి కలిపి మోతికు పడేసినట్టున్న తలా, పెన్సులు రేగిన గాజు గోళీల్లా కళ్లు, బక్కచిక్కిన శరీరంలో ఎముకలు తపతప లాడించుకొంటూ నిలబడ్డాడు పడాల్ ముంగు.

తిలో ఇష్ట్వాకులనాటి రంపం... పిడి పగిలి, దారం చుట్టబడి. ఊడి కింద పడ్డానికి సిద్ధంగా తడతడ లాడుతోంది.

అప్పటికప్పుడే దుకాణం పరిచేశాడు. చిత్రీపల్లా, చిత్రీపల్లూ. ఉలీ, ఉక్కు బాకీ, వెదురు బొంగుతాణీరంతో ఇన్ని బలుగులూ, కొలతలు కొలవడానికి అడుగు



పంటకళ్లంలో పల్లెపడుచులు

[ఫొటో: ఎస్. పరశురాం—నాసిక్.

బద్దా, మాలమట్టం, రంధ్రాలు తొలిచే బర్మా... అన్నీ సద్దుకొంటున్నాడు చిరిగి పోయిన పంచీలోంచి భద్రంగా పైకిలాగి...

"ఏటిదొరా! పెం పనిసెప్పు! సిటికిలో సేసి పారేస్తాను..." అని చిత్రిక లుతీసి, ఇంత కొబ్బరినూని ముక్క వేసి, పలకరాయి మీద పదునుపెక్కించడం మొదలెట్టాడు చక చక నూరుతూ...

చిత్రిపల్ల నూరుతోంటే పామ్యేల్ తమినా ఊగుతోంది. చేతిమీద నరాలు ఉబ్బి తేలినట్టు, రక్తంలేనంత ముందంగా పాతతో, కోరికలు చచ్చిపోయిన జనం పరల్లో గుంటుతో, మధ్యాహ్నాం రబోయే ఆకలితో పడాల్ వెంపు ఆశగా చూస్తూ, తిలుపులువెంపు గర్వంగా నవ్వుతో చూస్తూ... తినపనిలో కొస్తదరుతున్నాడు.

'నూడరా! పామేల్! దానికెం కొట్టు తిలుపులు కూడు. తిలుపు లాడించనా కేటిమ్మంటావో? సెప్పం పైన దిడ్డీ పుద్యానికి గొళ్ళెమెయ్యాలి!'

పడాల్ దొర గద్దించాడు. మాటల్లెండా మూలుంపు కొడుతోంది.

చేసేమెలా జరుగుతోందోనని... పెళ్లాం దగ్గరకొచ్చి, పర్యవేక్షిస్తోంది.

"మీకి తెం దొరా! మీపాదాలకాడొట్టి! మా రెంతిచ్చినాసరే! సొంతపనిలాంటిది..."

"అలాటియ్యనదావు. అవక పెప్పీలుపడటం మాసీత గాదు... నిక్కచ్చిగా చెప్పు..." అంది పెళ్లాం గొంతు.

పామ్యేల్ పగిలిపోయిన గాజుకళ్ళు చిత్రంగా మెరిశాయి.

★ వడ్రంగిపిట్ట ★

"రోజుకూలి...రెండున్నరా ఇప్పించు దొరా!"

'ఏడిసినట్టుంది. తొమ్మిదిగంటలకి పనిలో కొచ్చి, రోజుకూలడగటానిక్కి సిగు లేదురా! పోనీ...కంట్రా టెంతిమ్మంటావ్?'

'ఇంతోటి పిలరపనికి కంటరా టెందుకు? మీయిటం...ఏంతో సే అదివ్వండి'"

దొర, పెళ్ళాంగొంతువైపు చూశాడు. రుసరుసలాడింది. తలుపుల దగ్గరికెళ్ళి చూశాడు. కళ్ళు గిలికి, గిలికి చూశాడు. కిందా ప్రక్కా మీదా పరికించి చూశాడు. చెక్కముక్కలు చూసి ఫకాల్మన్నాడు. 'పెళ్ళాంమీద కోపం, కుండలమీద నూపిచ్చినట్టు, బాగా పగల్నొకావు దొరోయ్!" అన్నాడు.

బందులు, గోడికెలూ తుప్పుపట్టి బలహీనంగా నిస్సారంగా వున్నయ్!

"అన్నీ కొత్త యినపసామాన్లెయ్యాలి దొరోయ్! లిస్టు రాసిస్తా తెప్పించు..."

"హోరి! ఇదంట్రా నువ్వు సేసేయివ్వారం? ఆటితో అసెక్కలతో, పాత సామానుతో సరిపుచ్చి సెయ్యి! లేపోతే దయసెయ్యి"

"కొత్తసరుకులెయ్యకుండా ప్రత్నమ్నదేవుడే నా, సెయ్యలేడు...ఇక నాకెంత... నా బతుకెంత."

తలుపులయ్య అందుకుని 'ఏందొరా! ఏవాటియొయ్య! ఆటితో సేయించావో, ఖళ్ళన తెల్లారుద్ద... ఒక్కగింజ నేకండా...సుబ్బు పక్కలోళ్ళు యేసుకుపోతారు. అన్నీ ఇరిగిపోనయ్. మొత్తం యెవ్వారం కంట్రాటిచ్చెయ్!...మిద్దెమీద కూనిడి బల్లలు రెండుండాల...తెచ్చి కిందేత్తా...పని జరిపియ్య...''

పడాల్ వెంపు తీపిగా చూశాడు కామేల్!

"ఇంకా ఈ ముసలి బతుకులో ఎందుకు కష్టపెడతావ్ మమ్మల్ని..." అంటున్నయ్ చేతులు...

పడాల్ దొర కొత్తతలుపులు కట్టించడానికి పెళ్ళాం లేకండా చూసి ఒప్పుకున్నాడు. కూతురిపెళ్ళి సారెకి బొమ్మలబల్ల చేయించడానికి దాచింది పాపం! గుండెల్లో తెరుగా గరుగా ఆలోచిస్తుంటే...బల్లలు దిగాయి క్రిందికి..

పెళ్ళాంకోపం...ఎదురుచూశాయి ఇంతలు కళ్ళు విప్పుకుని...తనకు జరగబోయే అన్యాయం గురించి, మొరపెట్టుకుంటూన్నట్టు—పడాల్ గుండె గుభేల్ మంది! కొత్త చెక్కలు...ఏడెనిమిదిరూపాయల ఖరీదు... పెళ్ళాం గొంతు చించుకొని పోగు...

"దొరోయ్! ఈ సెక్కల్తో సేయిస్తే, దాన్నింకోటు ఇనపగుదాల్లా వుంటయ్! తలుపు తెరిసికిందా... ఎలకా పిలకా దూరిందన్న మాటే... కొత్తసరుకులే అన్నీ యేయించేద్దాం..."

అంటున్నాడు తలుపులయ్య... పడాల్ దొరం వొళ్ళు మండింది. మన్య వినడేం? ప్రతిదానికీ బోడిసలహా...

"...నీదగ్గర సొమ్ముంటే కానియ్యరా! కానియ్య! అడ్డగాడిదలా అరుస్తున్నావు!"

తలుపులయ్య బిక్కచచ్చిపోయాడు. కామేల్ కిసుక్కున నవ్వాడు.

"ఏరా! కంపుమొహం వెధవా! బల్లలు తెప్పించాను. ఇనపసగాకులు పాతాటితో కే తగలడు! పాడుచేశావో, నీబుర్ర రామకీర్తన పాడిస్తాను"

"తొకుపోళ్ళం... నీయిష్టం దొరగా!" అని కామ్యేల్ పనిలో దూరబడ్డాడు.

ఒక్కగింజ బీగువా ఏల్లేదేం?

ఒక్కగింజ మొక్క మొలవడానికి దారి లేదేం?

పడాల్ దొర కక్కుర్తి ఫజేల్ మని వీపులు చరుస్తోంది-బోలెడంత ఆస్తి సంపాయించాడు! అదంతా యేంగాను? ఎవరు తినిపోను?

కామ్యేల్ గాజుకళ్ళు పగలగొట్టుకొని, మామిడి బల్లలవంక. ప్రతిపాదు బందులూ గోడికెల వంక దీనంగా చూశాడు. గొంతులో గొణుక్కున్నాడు. ముఖం చిట్లించుకొన్నాడు. పెదవులు బిగాని దీసుకున్నాడు. గడ్డంబరుక్కున్నాడు. "ఇయ్యేసి, తలుపులాడిస్తే తగలడినట్టుంటది"

అంటూ పనిగాడు.

పడాల్ దొరం బెస్తుమీద కూచుని, వడ్రంగి పిట్టవెంపు దీక్షగా చూస్తున్నాడు. "చెక్కలు నొక్కలైన ముసిలిపక్షి" అనుకుని నవ్వాడు.

"ఏటిరా! పణుకుతు?... ఒరేయ్ తలుపులయ్యా! ఈణ్ణిదుసుకెళ్ళి... టెన్నయ్యగాణ్ణి పిలుసుకురా! ఈడిగల వదు..." అని బెదిరించాడు.

తలుపులయ్య గాజుకళ్ళవంక చూశాడు. నీళ్ళు సుడిత్రిప్పుకొంటున్నయ్! కష్టపడి పనిచేసి చెక్కలు ముక్కలు చేసుకొంటున్నాడు బిడ్డలు చెక్కలొచ్చి, ఎగిరిపోయారు. ముసలమ్మ, తనూ—చిన్న గుడిసెలో కాపురం... పాతకాలం నాటి కోకోటు, అతని శరీరంమీద చర్మంలా వేలాడుతోంది!

ముసల్ది పనిపాట్లుకి పోయి, ఇన్నిగింజలు తెస్తే... కామ్యేల్ వడ్రంపనిచేసి, ఇన్ని డబ్బులు గుంజుకొస్తే... ఆరోజు వెళ్ళమారుతుంది! పనిముట్టూ, పరికరాలూ అన్నీ పాతకాలం నాటివి! కొత్తవి కొనుక్కోవడానికి తన ఊపిరి చాలదు!


తలుపు చెక్కలు గోడకి మోపుచేసి... చిత్రిక పట్టడం మొదలుపెట్టాడు హోరుగ వగురుస్తూ...

"అరిసెంబులూ, పంపు పర్సీసూ, బందులు మేకులూ, చుట్టగందులకి తగ్గ మేకులూ తెప్పించుదొరా! కొత్తగోళ్ళం ఒకటి!"

"ఎందుకురా! ఇయ్యన్నీ పనికిరావా? పాతాటితో సరిపెట్టమంటే... తెగ నీలుగు...!" అని ఉరిమాడు దొర—

"పైగా కొత్తల...పని ఖచ్చింపుగా ఉంటది. మా కొన్నిసారులు చెప్పినా తెలవకుంటే నే సేటప సెయ్యను."

చిత్రిపాటు ఉంగరాలు చుట్టూకొంటూ రాలుతోంది. బొత్తిగా పలెటూరు కొక



ధాన్యం నూర్పిళ్ల

ఫొటో: డి. వి. ఎస్. సోమరాజులు.]

పోయినా, అక్కడివన్నీ దొరకవు! పట్నం పంపించాలి! తలుపులయ్యని సిద్ధంచేశాడు. ఇన్ని డబ్బు లివ్వలేక యివ్వలేక యిచ్చి పంపాడు.

"శామ్యేల్! సాయంకాలందాకా పని చెయ్యరా! ఓ రూపాయి డబ్బులటుకుపో! పాలు...కళ్ళంలో కెళ్లావంటే ఇన్ని గింజ లిప్పిస్తాలేరా! ఏం మాటాడవేం?"

"నీ తిండి దొరా! మీ పుణ్యానా అని ఇన్ని గంజినీళ్ళు కాచుకు తాగుతాం!"

అని బల్ల చెక్కలు బాడితతో చెక్క మూలమట్టంతో సరిజేసి—ఛర్రు ఛర్రున చిర్రిపల్లు ఆడించాడు.

"బల్ల సరువ తగ్గిపోనీకు! ఊరికే చెక్క పారేస్తన్నవ్? చెక్క మందం తగ్గిపోయిందంటే, నిబ్బర రాంకీరతన పాడుద్ది...అది వరికాంగానే, హై దిడ్డిగుమ్మానికి గొళ్ళె మెయ్యి"—అన్నాడు దొర.

శామ్యేల్ చేతిలో పని తెమలటంలేదు. పదే పదే పొత్పరిస్తున్నాడు. మధ్యాహ్నం కావస్తోంది.

"నిచ్చిని తెచ్చాయి, దొరా!"

బల్ల చెక్కలు పూర్తి చేసి, కొలతయారుగా వుంచాడు. తుప్పపట్టిన బందులు వంకర టింకర లేకుండా బాడితతో కొట్టి చదును చేశాడు.

కొట్టుకుమ్మం దగ్గిరికెళ్ళి చూశాడు. దిడి అంతెంటుంది. పడాల్ పాకలోకి నిచ్చెన కోసం వెళ్ళాడు.

పాత ముక్కాలిపీటా, భోజనాలపీటా తెచ్చి, "అబ్బీ! వీటన్నింటికి మేకు లెయ్యరా!" అంది.

బల్ల చెక్కలు ఎగాదిగా చూసి, "కొత్తవిలా వున్నాయేం? మిద్దిమీదియ్ కాదు కందా!" అంది.

"కాదమ్మగోరు! పాతచెక్కలే సిర్రీ పట్టం."

"ముందిటికి మేకులు వెయ్యి! పాతవొ కొత్తవొ మిరెక్కడే తెలుస్తుంది."

"ఏటండమ్మగారూ! నాది కంటరాట్టు కేం! ఇయ్యన్ని తెస్తాకూకుంటే అసలు పనవ్వదు. అతా పేలకి (అస్తమయపు వేళ) దాక్కొం బళ్ళోసాయని, దొర తొందర పడితంటే, మీరేటి వచ్చన...ఐనా, యీ పీటలూ మేకులేసే ఉంటాయనా... పొయ్యిలో యెట్టానికి పనికొస్తియ్!..."

"పోరి నీ పొగరుతూగ! చెప్పిన పని చెయ్యవూ? కంటరాట్టయితే మటుకు... ఐతే కూడు...పట్టుకెలువుగాని డబ్బులు" అని ఒక్క విసురు విసిరి...పెళ్ళాం గొంతు సాధించ బూనుకొంది.

పడాల్ దొరరాగానే, "దొరోయ్! అమ్మగారు పనిగట్టేసినోరు ... చెక్కలు మిదెమీదినించి దింపేశారని..." అని ముసలి ఇకిలింపు ఇకిలించాడు.

తలుపులయ్య కొలసిన సామాను తెచ్చాడు...రెండేసి చెక్కలు సాపుజేసి, అలుగుతో కన్నాలు కొట్టి...చెమ్మలు వేసి జాయింటుచేశాడు. పాత బందులు బిగించి మేకులు వేసి......తలుపులయ్య సాయంతో కొత్త తలుపులు గోడకెలమీద ఆడించాడు. కొమ్ములగుల్లా సే బాడితతో బాదాడు.

దొర గుండెలు గుభిగుభిలాడాయి. పాత

వడ్రంగిపిట్ట

బందులు అటుముక్కలా ఫెళీ ఫెళీ విరిగి పడేలా వున్నయ్! బాడిశ దెబ్బమీద దెబ్బ తగిలి...బందులు అతుకులదగ్గర టుప్పున విరిగిపోయి, ఫెళాఫెళార్భటులతో తలుపులు భూతలానికి ఒరిగిపోయాయి.

"దొరోయ్! నే సెపితే యిన్నావా! పాత సగాకు టుప్పు విరిగిపోనాయ్! కొత్త బందులు రెండు దెప్పించు...లేపోతే పణా డదు."

దొర పళ్ళు పటపటగొరికి..."హరి జోసి డిక్కి! బందు విరగ్గొట్టావు! సెక్కలు చీట పేశాయ్! అటి సామ్మొంతో తెలుసా? నాలుగు రూపాయలు.. నాలుగు రూపాయలు అక్కడికిక్కి మరికదులు—దొంగ నాయాల..." అని గర్జించాడు.

తలుపులయ్య తలుపుచాటున నక్కాడు. ఇలాంటి పెనిమ పోగయ్యా వేమా అని...

"...నేనేటి సెయ్యను? పాతబందులు యిరిగిపోనయ్? నే సెప్తుండలా?... ...సెభం నామీద సి ఏటి నాభం? మూటికి లేసొస్తి! కనికరించు దొరో! యేసు గారి సాచ్చి"

"డాబాల పంతుల్ని పిలిసి నీ అంతు తేలుస్తా! దొంగనాయాల! నిచ్చేపంలాంటి తలుపులు బద్దలుగొట్టావు. బందు విరిసి పారనూకావ్? కోరటులో కిడ్పించి నిన్నెటి సేయిస్తానో సూడు"

"పాత..బందులుదొరోయ్...పాతయ్.."

శామ్యేల్ మాలిగాడు తాటిసందు మీద పడి నక్కలా...గోళ్ళు మెయ్యాలని...... నిచ్చెనానించి పైకెక్కాడు. తల దిమ్మెక్కింది. కడుపులో పడాల్ దొర మాటలు పేగులు కెలుకుతున్నయ్! తనెంత? తన బతుకెంత? కాళ్ళూ చేతులూ వణికాయి...నిచ్చెన దలికాలపు నగ్న దేహంలా గజగజ వణికి జర జర జారింది.

శామ్యూల్ త్రిశంకుస్వర్గంనించి...... అంచెలంచెలుగా భూపతనమైనల్లె వచ్చాడు. ఉలి, బాడిశా మువలిపళ్ళు కప్పకొని యేడ్చాయి.

పడాల్ దొర 'హరి మువలిపినుగా!' అని కలుక్కుమన్నాడు.

తలుపులయ్య గొలుమన్నాడు.

పెళ్ళాం గొంతు తొంగిచూసింది.

వడ్రంగిపిట్ట కొబ్బరిచెట్టుమీద క్లిక్కున కూసింది.

వాతావరణం బావురుమని కన్నీళ్ళు రాల్చింది.

"దొరోయ్! ఏటి దారి...సచ్చే సావొచ్చింది"

తలుపులయ్య ముక్కు దగర చేతెట్టి చూశాడు. ప్రాణపక్షి టెక్కలు టప టప గొట్టుకొంటోంది.

(63-వ పేజీ చూడండి)

తెగింది తీగ!

విశ్వానికి ఆ ఉద్యోగం వచ్చింది. ఆ గేటు చూడగానే 'చాల అదృష్టవంతుణ్ణి' అని తనను తాను అభినందించుకొన్నాడు. ఇక తన బ్రతుకు ఏకరీతిగా' దివ్యంగా వెలిగిపోతుందనుకొన్నాడు. జీవిత మనే రస్తాలో చాల ఉత్తమమైన చోట మలుపు తిరిగిందనుకొన్నాడు. 'స్టార్ తిరిగి పోయింది మరి' అని మురిసిపోయాడు. గేటు ఇరువేపులా మందార చెట్లు నవనవలాడుతూ ఎర్రగా మెలుగులీనుతున్న పూలతో స్వాగతం చెప్పాయి. రిక్షామనిషి బేడూ అదీ తేస్తూ వుంటే, తీవిగా నడిచాడు లోపలికి. ఇంజను 'మోతగా' పనిచేస్తున్నాయి. ఎడంచేతి ప్రక్క కొబ్బరికీతులతో వేసిన పొడవైన గుడిసెలోంచి నడుముకు తుండుగుడ్డ చుట్టుకొని అప్పుడే స్నానానికి వెళ్తున్న కళ్లద్దాల మనిషి ఒకరు విశ్వాన్ని తీక్ష్ణదృక్కులతో పొడలెతించాడు. 'ఇల్లా బెదిరింపులకు బెదిరే రకం కానే' అనుకొని, ఒకసారి కళ్ళు మూసుకొని, తెరచి, ఆ చూపుల్ని తప్పించుకొన్నాడు. ఈసారి ఆ మనిషి బక్కపలుచని దేహంలో ఎముకలగూడు కనిపించి జాలిపడ్డాడు.

"ఎవరు నువ్వు. ఏం పనిమీద వచ్చావు" అన్నాడా మనిషి. ఏకవచనప్రయోగం చేసినందుకు కోపమొచ్చింది. కోపాన్ని అణచుకొనే ప్రయత్నం చెయలేదు.

"ఎవరైతేంది...తర్వాత తెలుస్తుందిలెండి. మీ మేనేజరుగారున్నారా లోపల," అంటూ అతని జవాబుకోసం చూడకుండా, ఆఫీసులోపలికి నడిచాడు. రిక్షామనిషికి డబ్బులిచ్చి పంపించేశాడు.

ఆఫీసులో ఎవరూ కనిపించలేదు. ఒక పెద్ద టేబిలుకు ఒకప్రక్క చిన్న ఐరన్ సేఫ్ బిగించబడివుంది. మరోప్రక్క టెలిఫోను అమర్చబడివుంది. టేబిలు వెనకగా గోడకు ఎలక్ట్రిక్ బెల్ స్విచ్ వుంది. టేబిలుమీద కాలింగ్ బెల్, ఇంక్ స్టాండ్, బ్లాటర్ ...వగైరా వుండి, ఆ సీటు హుందాగా వుంది. ఇదేనన్నమాట తను ఆక్రమించబోయే సీటని విశ్వం ఆనందించాడు.

ఫ్యాక్టరీ మెషన్ పనిచేస్తున్న వేపున్న ద్వారంగుండా ఒక నల్లటి పొట్టిమనిషి అలా చూస్తూ లోపలికొచ్చాడు. అతని బట్టలు పూర్తిగా మాసిపోయి, నూనెమరకలతో పరమ ఛండాలంగా వున్నాయి. క్రింద డ్రాయరు, పైన బనియను...అతని వేషం. గడ్డంమాత్రం నీట్ గా షేవ్ చేసినట్లున్నాడు. అతని ముఖంలో ఏదో క్రూరత్వంవంటిది స్పష్టంగా తెలుస్తోంది. 'ఇతను డ్రైవరయి వుంటాడ'నుకొన్నాడు విశ్వం.

"నేంగు యూర్ సార్ ...ఉక్కోరుంగో... మా మేనేజరు వస్తారు," అన్నాడతను.

"మీ మేనేజరు ఎక్కడున్నారు," అన్నాడు విశ్వం.

"ఓహో... తెలీగా...కూర్చోండిసార్. ఆయనే సార్ మేనేజరు," అని దూరంగా, నీళ్లతొట్టెదగరకు వెళ్తున్న కళ్లద్దాలమనిషిని చూపించాడతను.

'చచ్చా'ననుకొని ఓ కుర్చీలో కూర్చున్నాడు.

ఇంతలో లోపలనుంచి ఒక వికృతమైన

రాజేంద్ర

శబ్దం వినిపించింది. డ్రైవరు హడావిడిగా పరుగుతీశాడు. తనూ లోపలికి వెళ్లాడు. అమోనియా గ్యాస్ వాసన ముక్కెక్కించింది. ఐస్ ప్లాంట్ చాల మురికిగా, నానా గలీజుగా కనిపించింది. "ఇదంతా చాలాశుభ్రంగా వుంచాలి" అనుకొన్నాడు విశ్వం.

డ్రైవరు ఏవో వట్టు బిగించాడు. ఆ శబ్దం పోయింది.

తర్వాత యిద్దరూ ఆఫీసులోకి వచ్చారు.

"మీరుఎవరో తెలుసుకోవచ్చా సార్" అన్నాడతను.

"నేనూ...ఈ ఫ్యాక్టరీ మేనేజర్ పని తీసుకోవడానికివచ్చాను. ఒక నెలరోజులు, ఈ పాత మేనేజరుదగ్గర పనంతా నేర్చుకోవాలి," అన్నాడు.

"పావుం" అని సానుభూతి వ్యక్తపరిచాడతను.

పాపమేమిటి? తను హాయిగా, దర్జా అయిన ఉద్యోగంలో ప్రవేశిస్తుంటేను అనుకొని—

"ఏం? ఎందుకనీ," అన్నాడు.

"అంతా మీకే తెలుస్తుందిలెండిసార్. ఈ మేనేజరు ఈ ఫ్యాక్టరీని సగం తినేశాడిప్పటికి. ఈ మెషను సరీగా పనిచేయదు. సరీగా జీతాలివ్వరు. పైగా దర్బార్ జాస్తి. ఇక్కడ నానా యాతనాపడాలి," అన్నాడతను.

"మీది ఏవూరసలు?" అంటే,

"నెల్లూరుసార్. తెలుగువాణ్ణే" అన్నాడతను. విశ్వానికి సంతోషం కలిగింది.

"మద్రాసులో ఇలాంటి ఐస్ ఫ్యాక్టరీలు ఎన్ని వున్నాయి? దీనికన్న పెద్దవి వున్నాయా?" అని అడిగాడు.

"చాలా వున్నాయిసార్! అన్నిటికన్న యిదే చిన్నది. దీనికికోల్ స్టోరేజి లేదు. ఒకరోజు మెషన్ పనిచేయక ఐస్ తయారుకాక పోతే, బిజినెస్ అంతా చెడిపోతుంది. కంట్రాక్టులు పోతాయి. రెండు వేల రూపాయలు పెట్టి రిపేర్లన్నీ చేస్తే బాగుంటుంది," అన్నాడతను.

తన మేనేజిమెంటులో ఇవన్నీ బాగుపడతాయని విశ్వం విశ్వసించాడు.

అతనే మళ్ళీ అన్నాడు:—

"ఈ మేనేజర్ని కావాలని పంపించేస్తున్నారుసార్. ఈయన ఈ ఫ్యాక్టరీ డబ్బు చాలా తినేశాడు. అమ్మే ఐస్‌కు బిలు రాయడు. రాసినా పొందు అణా కమ్మితే అర్ధణాకు అమ్మినట్లు రాస్తాడు. మాకు బత్తా రోజుకు అరణాలిచ్చి తొమ్మిదణాలకు లెక్క చూపిస్తున్నాడు. డైరెక్టరుగారికి చెప్తే మా ఉద్యోగం వూడుతుందని ఇన్నాళ్ళూ వూరుకున్నాము. ఆఖరుకు సెక్రటరీగారు అన్నీ తెలుసుకొని డైరెక్టరుగారికి చెప్పేసినారు. దానితో స్వంత మనిషిని ఒకరిని ఇక్కడ వేయాలని, మిమ్మల్ని వేసినట్లున్నారు. డైరెక్టరు మీకు బంధువాసార్" అనడిగాడతను.

ఈ డ్రైవరుకు ఇన్ని వివరాలు ఎలా తెలిశాయి? ఇంత ఫ్రీగా ఎలా మాట్లాడగలుగుతున్నాడు? తను మేనేజరయింతర్వాత,

★ తెగిందితీగ! ★

ఇతణ్ణి ఎలా కంట్రోల్ చేయాలి అని ఆలోచిస్తూ-

"అవును" అనేసి, లేచి టెలిఫోన్ డైరెక్టరీ తీసుకుని చూస్తున్నాడు.

మేనేజరు వచ్చాడు. తను హెడ్డాఫీసు నుంచి తెచ్చిన ఉత్తరాన్ని అతనికి అందచేశాడు విశ్వం.

ఆ కవరులోని ఉత్తరం చూసి, అతని ముఖం ఇంకా నల్లగా, వికృతంగా మారిపోయింది. పెద్దలోతైన కళ్ళతో తీవ్రంగా చూశాడు విశ్వాన్ని. అటువంటి క్రూర జంతువుల చూపుల్ని విశ్వం ఎరగడు. ఈ చూపులతన్ని సారి నిజంగా కూడకెత్తించాయి.

"సరే ఉండండి... కాఫీ తీసుకున్నారా" అని అడిగాడు.

"ఇంకా లేదు. ముందు స్నానం చేయాలి" అన్నాడు విశ్వం.

"వేన్నీళ్లు వీలుండదు. ఓవర్ వాటర్ టాంక్ వుంది. అక్కడకు వెళ్ళి తొట్టెలో నే హాయిగా చన్నీళ్ళ స్నానం చేయొచ్చు" అని—

"ఏయ్ అమీర్" అని కేక వేశాడు.

పొట్టిగావున్న ఒక పదహారేళ్ళతను వచ్చి "ఎస్సార్?" అన్నాడు.

"ఇంజను... సంబపుడు రైటర్ (!) వీరు టాంక్ చూపయండి. ఏంకావాలో వీరికి చెప్పండి తెచ్చిపెడతాడు," అని అతను కూర్చుని ఏదో లెక్క రాసుకోవడంలో నిమగ్నుడయ్యాడు.

విశ్వం స్నానంచేసి అమీర్ని టిఫిను, కాఫీ తీసుకురమ్మని పుమ్మకొన్నాడు.

మేనేజరు పేరు రామకృష్ణయ్య అని తెలుసుకొన్నాడు.

రామకృష్ణయ్య ఒక లెక్కపుస్తకం యిచ్చి అన్ని పేజీలలోనూ కూడిపెట్టమన్నాడు. కూడుతూ, ఏయే రకాల ఖర్చులు చేయబడినాయో, ఏవేవి అక్రమమైన ఖర్చులో, ఏ ఖర్చులు తగ్గించవచ్చునో జాగ్రత్తగా ఆలోచించాడు.

సాయంకాలం చేపలవాళ్ళు ఐస్ కోసం వచ్చారు. చేపలకంపు గుప్ మని విశ్వం కళ్ళు తిరిగి, తలనొప్పి వచ్చేసింది.

కొన్నిరోజులు గడిచాయి. దాదాపు నలభైవేల రూపాయలు పెట్టుబడితో నెలకొల్పబడిన ఆ ఫ్యాక్టరీ నేటి దుస్థితి విశ్వానికి పూర్తిగా అవగాహనమైంది. ఆ ఫ్యాక్టరీ సరిగా నిర్వహింపబడటంలేదు. పనివారికి సరియైన జీతాలు యివ్వకపోవడంచేత, వాళ్ళు సరిగా పనిచేయడంలేదు. సైకిల్ బాయ్స్, టాంక్ బాయ్స్ దొంగతనంగా ఐస్ అమ్మేస్తున్నారు. పార్శిళ్లలో నలభై పౌండ్ల బదులు అరవై పౌండ్ల ఐస్ పెట్టి కట్టేసి, తర్వాత చాటుగా డబ్బు వసూలు చేసుకొంటున్నారు. రంపపు పొట్టు మాయం చేస్తున్నారు. రామకృష్ణయ్య విశ్వమొచ్చిన తర్వాత తప్పులెక్కలు రాయడం తగ్గించేశాడు. అతనికి సిటీలోని ఐస్ డిపో వాళ్ళతో లాలూచీ వ్యవహారాలున్నట్లు కూడా విశ్వం పసికట్టాడు. అందుకని ఈ విషయం డైరెక్టరుకు రాశాడు విశ్వం. ఇకమీదట డిపోలకు (ఫ్యాక్టరీకి అవి శాఖల వంటివి) డబ్బు వసూలు చేయడానికి, వస్త్రాలకు విశ్వమే వెళ్ళవచ్చునని కేంద్ర కార్యాలయంనుంచి ఉత్తరువు జారీ చేశారు. రామకృష్ణయ్య కళ్లలో నిప్పులు చెరిగినట్లు బాధపడినాడు. ఇక తను వీలయినంత త్వరగా వక్కిన దానితో జారుకోవడం ఉత్తమమని అతను నిర్ణయించుకొన్నాడు.

నెల రోజులుగడిచాయి. విశ్వానికి ఏభై రూపాయిలిచ్చి రసీదు తీసుకొన్నాడు రామకృష్ణయ్య. మొదటి నెల ఖర్చులకు మాత్రమే ఇవ్వమన్నారని, రెండో నెల తర్వాత జీతం నిర్ణయిస్తారని చెప్పాడతను.

రెండో నెల మధ్యలో హెడ్డాఫీసు కార్యదర్శి వచ్చాడు. రామకృష్ణయ్య లెక్కపుస్తకాలూ వగైరా అప్ప చెప్పేసి, వెళ్ళిపోయాడు.

విశ్వం తను గమనించిన విషయాలన్నీ

కార్యదర్శికి నివేదించాడు. అతని బుద్ధికుశలతకు, చురుకుదనానికి కార్యదర్శి సంతసించాడు. విశ్వం జీతం వీలయినంత ఎక్కువగా నిర్ణయించబడేటట్లు చూస్తానని మాట యిచ్చాడు. ఉద్యోగాన్ని ఎలా నిర్వహించుకోవాలో, పనివాళ్లను ఎలా అదుపులో పెట్టుకోవాలో కొన్ని సూచనలిచ్చి ఆయన వెళ్లిపోయాడు.

ఫ్యాక్టరీ నిర్వహణ పూర్తిగా విశ్వంమీద పడింది. అతను స్వతంత్రించి; వ్యాపారం అభివృద్ధికి కృషి చేశాడు. అనేక కంపెనీలతో, హోటళ్ళ వారితో ఫోన్ ద్వారానూ, స్వయంగా వెళ్ళి కలుసుకొనీ సంప్రదించి అమ్మకం రెండు రెట్లు ఎక్కువ చేశాడు. ఫ్యాక్టరీ పరిసరాలు శుభ్రం చేయించి, చుట్టూ ఎన్నో పూలమొక్కలు వగైరా వేశాడు. ఎన్నో మాసాలుగా కట్టవలసివున్న కార్పొరేషన్ టాక్స్ కట్టేశాడు. ఫ్యాక్టరీ కోసం ఇదివరకు వివిధ కంపెనీలలో చేసిన చిన్న చిన్న అప్పులన్నీ, రోజువారీ అమ్మకంనుంచి మిగిల్చి తీర్చేశాడు. ఇదివరకు ఇవన్నీ, హెడ్డాఫీసు డబ్బునుంచే తీర్చబడేవి.

ఫ్యాక్టరీ చిన్నది గనక, ఇదివరలో వ్యాపారం తక్కువ గనుక, వేరే గుమాస్తా లేడు. మేనేజిమెంట్ చూసుకొంటూ, లెక్కలన్నీ కూడా తనే రాసుకోవాలి. ప్రతిరోజూ ఉదయం మూడుగంటలకు లేచి. బండివాళ్ళను లేపి, పార్సెల్స్ పోయేలా చూడాలి. ఆ బండి వాళ్ళను చూసినప్పుడల్లా విశ్వానికి ఆవేదన కలిగేది. ఆ బండివాళ్లు ముసలివాళ్ళు, శక్తిలేని వాళ్ళు. వాళ్ళు ఒక చిన్న బండిలో దాదాపు వెయ్యి పౌండ్ల బరువు వేసుకొని, రోజూ ఇరవై మైళ్ళు లాగుకొనివెళ్ళి, అక్కడి కాంట్రాక్టుదార్లకు అప్పజెప్పి సాయంకాలంలోగా తిరిగి రావాలి. వాళ్ళ జీతం నెలకు ఇరవై ఐదు రూపాయలు మాత్రమే. ఇదిగాక మూడు పౌండ్లకు అణా చొప్పున దారిలో టీ వగైరాలకు దినబత్తెం యిస్తారు. అందులో ఒకతని భార్య, ఆ దినబత్తెం ఉదయమే లాక్కుంటుందనీ, అతను రోజంతా ఖాళీ పొట్టతో బండి లాగాల్సిందేనని తెలిసి విశ్వం రోజుకు రెండణాలు బత్తా అదనంగా యివ్వడం ప్రారంభించాడు.

ప్రతిరోజూ లెక్కలన్నీ రాసి, డబ్బు లెక్క చూసుకొని మర్నాడు ఉదయానికి పంపవలసిన పార్సిళ్ళను గురించి కంపెనీల వారికి ఫోన్ చేసి తెలుసుకొని, అన్నీ సర్దుకొనేసరికి రాత్రి పన్నెండు గంటలవుతుంది. ఆ ఫ్యాక్టరీలోనే పడుకోవాలి. ఇంజను మోతలో నిద్ర రాదు. ఆ మూడు గంటలసేపైనా సరియైన విశ్రాంతి లేక, విశ్వం ఆరోగ్యం చెడింది.

విశ్వానికి హోటల్ భోజనం పడలేదు. దూరంగావున్న మంచి హోటలుకు వెళ్ళడానికి మధ్యాహ్నంగానీ, రాత్రిగానీ వ్యవధి వుండదు.

మూడోమాసంలోకూడా అతని జీతం గురించిన ఉత్తర్వు అందలేదు. విశ్వం డైరెక్టరుకు ఉత్తరం రాశాడు.

కార్యదర్శి మళ్ళోసారివచ్చి పదిరోజులున్నాడు. ఆయన అన్నాళ్ళుండి ఏం చేశాడో విశ్వానికి తెలియదు. ఆయనకు రోజుకు పదిరూపాయలు మద్రాసులో వున్నన్నాళ్ళూ దినబత్యం ముట్టుతుంది. ఫ్యాక్టరీకి ఎందుకు లాభం రావడంలేదో విశ్వం బోధపరుచుకొన్నాడు. లాభం రాకపోయినప్పటికీ, ఇంకా రకరకాల వ్యాపారాలున్న ఆ కంపెనీవాళ్లు మద్రాసులో ఈ చిన్న ఫ్యాక్టరీని నడపడం ఎందుకోకూడా అతనికి బోధపడింది. ఫ్యాక్టరీపనిమీద డైరెక్టర్లు, సెక్రటరీ మొదలైనవాళ్లు మద్రాసువచ్చి జల్సా చేసుంటారు. ఈ కంపెనీకి పెట్టుబడి పెట్టిన లక్షాధికార్ల డబ్బు ఆ విధంగానన్నా కరుగుతున్నందుకు విశ్వం సంతోషించాడు.

విశ్వం ఫ్యాక్టరీని శుభ్రంగా వుంచుతున్నందుకు, పనివాళ్ళను దాదాపు ఇరవై మందిని "పకడ్బందీ" కంట్రోల్ చేసి బాగా చేయిస్తున్నందుకు అమ్మకం రెండురెట్లు ఎక్కువ చేసినందుకూ, ఖర్చులు తగ్గించి అమ్మకంనుంచి డబ్బుమిగిల్చి కంప్రెషన్ పంపును రిపేరు చెయించినందుకు, డిపోవాళ్ళ మోసాల్ని, పనివాళ్లలో అక్రమాలను అరికట్టినందుకూ, అప్పులు తీర్చినందుకు, ఫ్యాక్టరీకి అద్దెబండి మానిపించి, స్వంతంగా ఒక బండికొనే ఏర్పాటు చేసినందుకూ కార్యదర్శి విశ్వాన్ని అభినందించాడు. విశ్వం మిక్కిలి సంతోషించాడు.

ఆ మరునాడు కార్యదర్శి చావుకబురు చల్లగా అందజేశాడు.

"నువ్వు స్వంత మనిషి అని డైరెక్టరుగారన్నారు. నీ జీతాన్ని ఇప్పట్లో నిర్ణయించనవసరం లేదన్నారు. మరికొంత కాలం నీ ఖర్చుల నిమిత్తం ఏభైరూపాయల వరకు తీసుకోవచ్చు" అన్నాడాయన.

విశ్వం ఉత్సాహం చల్లారిపోయింది. తనను, తననిజాయితీనీ, తనశక్తినీ వీళ్లు ఎలా 'ఖరీదుచేసుకొని' 'లాభం'అని విలువగా మార్చుకొంటున్నారో విశ్వానికి బోధపడింది. ఈసారి డైరెక్టరు వచ్చినప్పుడు తనే జీతంవిషయం అడిగి తెలుసుకోవాలని నిర్ణయించుకొన్నాడు.

కార్యదర్శి తనప్రవర్తనగురించి, డైరెక్టరుతో రహస్యంగా మాట్లాడడం విశ్వం గమనించి కుపితుడైపోయాడు.

కార్యదర్శి వెళ్ళిపోయిన పదిహేను రోజులకు డైరెక్టరుగారు స్వయంగా వచ్చి ఫ్యాక్టరీని తనిఖీ చేసే నిమిత్తం.

ఇందుకోసం పదిహేనురోజులు ఆయన మద్రాసు క్యాంపు వేసుకొన్నారు. కానీ ఆయన ఫ్యాక్టరీకి వచ్చి వున్నదల్లా పదిహేను నిముషాలు మాత్రమే.

ఆయన దిగిన మరుక్షణం విశ్వం మీద విరుచుకు పడినాడు.

"నీ ప్రవర్తన ఏమీ బాగులేదని తెలిసింది. అప్పుడప్పుడు ఫ్యాక్టరీ వదిలిపోతున్నావట. నువ్వువెళ్ళిపోతే ఇక్కడ అమ్మకం వగైరా ఏమవుతాయి?" అన్నాడు.

విశ్వానికి ఆశ్చర్యం కలిగింది.

"నేను మీరనుకొన్నంత బాధ్యతారహితంగా వెళ్ళిపోవడం లేదు. విశ్రాంతిలేక నా ఆరోగ్యం చెడింది. వారానికో రోజు, ఆదివారమన్నా సెలవులేదు. రాత్రి పగలూ పని. నా ఆరోగ్యం చెడింది. తరచు జ్వరం వస్తోంది. అందుకని ఇక్కడే దగ్గిర వున్న డాక్టరు దగ్గరకు రోజూ సైకిలు మీద వెళ్ళి మందు తెచ్చుకొంటున్నాను" అన్నాడు

"మందుకు నువ్వే ఎందుకు వెళ్ళాలి. జవాన్ని పంపించరాదా?" అన్నాడాయన.

"మనిషిని చూడకుండా డాక్టరు మందివ్వరు."

"అదిసరే మొన్న ఈవూళ్ళో ఉన్న వెంకటరత్నం అనే ఆయన్ని ఎందుకు కలుసుకొన్నావు. ఆయన ఎన్నికలలో నాకు వ్యతిరేకంగా పనిచేశాడు."

"కావచ్చు కానీ ఆయన నాకు చిన్నప్పటి మేష్టారు. ఆయనదగ్గర ఒక పుస్తకం



భిక్షుక దంపతులు

—చిత్రకారిణి : శీలం ఇందిరాదేవి.]

★ తెగింది తీగ! ★

నేర్చుకోవాలని వచ్చానండీ" అన్నాడు విశ్వం. ఇదివరకెప్పుడు తనాయన్ని అండీ అనలేదు. 'పెదనాయనా!' అనేవాడు. ఆయన అధికారి! తను ఆయనక్రింది ఉద్యోగి అనుకొన్నాడు విశ్వం.

"ఎదురు తిరగడం నేర్చుకొన్నావన్నమాట. ఇట్లా పూరికేవున్నావని రమ్మన్నాను కానీ యిలా అవుతావనుకోలేదు. సరిగ్గా పని చేస్తూవున్నావని సంతోషిస్తూ నీకు మంచి జీతంకూడా ఏర్పాటు చేద్దామనుకుంటూ వుంటే, నువ్వు శాత్రువులతో స్నేహం చేస్తున్నావు. ఇక ఇలాచేసే నీతో నాకేమీ అవసరం వుండదు" అన్నాడాయన.

విశ్వాన్ని కోపము, ఆవేదన కలచివేస్తున్నాయి. కార్యదర్శి 'కులతత్వవాద' వ్యాధి పీడితుడు. తనపట్ల ఈర్ష్యతో తన స్థానంలో మరొక తన కులంవాడిని (ఈ విషయాలు మాటలమీద డైరెక్టర్ తనతో చెప్పారు) వేయించాలనే కుట్రతో, తనమీద చాడీలు చెప్పాడని విశ్వం ఊహించుకున్నాడు.

"మీకు ఇష్టం లేకపోతే తక్షణం వెళ్ళిపోతాను. మా నాన్నకు ఏవో ఆశలు పెట్టి నన్నేదో ఉద్ధరించేస్తానంటే కాదను. ఈ జీతం నాకు చాలదు. ఇప్పటికే వంద రూపాయలు ఇంటి నుంచి తెప్పించుకొన్నాను. ఇంక అలా తెప్పించుకోదలచడం లేదు. నా శక్తినంతా ఈ ఫ్యాక్టరీకోసం ధారపోస్తున్నాను. నాకు వెంటనే జీతం నిర్ణయించండి" అన్నాడు విశ్వం.

ఆయన ఆశ్చర్యంతో విశ్వాన్ని చూశాడు. కాస్త బెదిరిస్తే దారిలోకొస్తాడనుకుంటే, ఇలా మాట్లాడుతున్నాడే అనుకొన్నాడు.

"నువ్వింకా చాలా చిన్నవాడివి. ఉద్రేకం కూడదు. అసలు ఇంతకన్న యొక్కువ జీతాన్ని ఏం చేసుకొంటావు? మొన్న మీ వూరు వెళ్ళినప్పుడు మీ నాన్నగారితో మాట్లాడాను. వాళ్ళ నడక్కుండా, నీ ఖర్చులు నువ్వు చూసుకొంటే చాలని చెప్పారు. ఇంతకన్న ఎక్కువ జీతమిస్తే యీ మద్రాసులో చెడిపోతావు. ఈ పట్నంలో ఎన్ని వింతలైనా దుబారా చేయిస్తై. అన్యాయంగా పాడయిపోతావని నా భయం" అన్నారు డైరెక్టరుగారు.

"మీ కా భయం అక్కరలేదు లెండి. ఇంత పెద్ద బాధ్యతల్ని, బరువును నామీద వేసేప్పుడు మీకు నేను చిన్నవాడుగా కనిపించలేదు. జీతం ఎక్కువ విషయాలంటే మాత్రం 'పసివాడై' పోయాను. మా నాన్న అలా అని వుండొచ్చు కానీ నాకు సరియైన తిండి బట్టకయినా డబ్బవసరం లేదూ! అదీ గాక ప్రతినెలా కొంతడబ్బు నేను మా అమ్మకు పంపాలనుకొన్నాను. మీరు ఈ కంపెనీడబ్బు వేలరూపాయలు ఖర్చు పెడుతున్నప్పుడు (దుర్వినియోగం చేస్తున్నప్పుడు) నేను వందరూపాయలైనా తీసుకోవడానికి నాకు అర్హతవుంది. ఈ ఫ్యాక్టరీ ఆదాయం ఎక్కువచేశాకనే నేను యిలా అడుగుతున్నాను" అన్నాడు విశ్వం.

"లాభంలేదు. నువ్వు పూర్తిగా చెడిపోయావు" అన్నాడాయన.

ఇంతలో టాంక్ బోయ్ కప్పులు, గ్లాసులో ఐస్ ముక్కలు వేసి తీసుకొచ్చాడు. సీసాతీసి గ్లాసులోపోసి ఇద్దరికీ యిచ్చాడు.

"బయట కారులో ఒకగ్లాసు యివ్వు" అన్నాడు డైరెక్టరు.

విశ్వం తన గ్లాసు యిచ్చేద్దామని కారు దగరకు తీసుకెళ్లాడు. "కారులో ఫ్రంట్ సీట్ లో ఒక అందమైన అమ్మాయి!

ఆమెకు గ్లాసు అందిచ్చాడు విశ్వం.

ఆమె పుచ్చుకొని వాసనచూసి గ్లాసును రోడ్డుమీదికి విసిరి కొట్టి చురుగా చూసింది.

మూడిపోయాడు విశ్వం. ఎంత అవమానం. ఈ ముసలివాడి ప్రియురాలి దగ్గరకూడా అవమాన పడాలా! అనుకొన్నాడు.

జీతం ఇప్పట్లో ఎక్కువ చేయనని చెప్పి డైరెక్టర్ వెళ్ళిపోయారు.

హెడ్డాఫీసుకు ట్రంక్ కాల్ బుక్ చేసి రాజీనామా యిస్తున్నట్లు కంపెనీకి తెలియజేశాడు విశ్వం. ★

సీరియల్ నవల

జీవనలీల



మూలం: మానిక్ బంద్యోపాధ్యాయ
అనువాదం: మద్దిపట్ల సూరి...

11

మతికి మనసులో మళ్ళీ క్రొత్త ఆశలు మొలకెత్తాయి. బల్ల మీద పక్క నలిగిపోనీకుండా శుభ్రంగా ఉంచేది. తనకి ఉన్న కొద్దిపాటి అలంకరణ సామగ్రి టేబిల్ మీద అమర్చుకునేది. గుడ్డలూ అవి 'నీట్'గా దండేలకి తగిలించేది. టేబిల్ లాంప్ నిండా నూనె పోసి, సంజె పడుతూండగానే వెలిగించేది. తుణకుణానికి వత్తి హెచ్చిస్తూ ఉండేది, తగ్గిస్తూ ఉండేది.

"ఇంకా పెద్దది చెయ్యనా? తగ్గించనా? కాస్త తగ్గిస్తా పోనీ, ఏమంటావు?"

"ఉండనియ్, అలాగే ఉండనివ్వరాదూ?" అన్నాడు కుముద్ నవ్వుతూ.

రాత్రిళ్ళు జయే వండుతోంది. రాత్రి భోజనాలయ్యాక జయ కోసం ఆ గదిలోకి వెళ్ళగానే సిగ్గేసింది మతికి. జయ ఏదో పని చేసుకుంటూ "నుంచున్నావేం, వెళ్ళు గదిలోకి" అన్నది.

"నువ్వు ముందుపద అక్కా!"

"ఎవరి గదిలోకి వెళ్ళమంటావ్? నీ గదిలోకా?" జయకి నవ్వు ఆగలేదు. చేతిలో పని సాగలేదు. మతి విస్తుపోయింది. ఏమిటంత వెళాకోళం, ఇంత నవ్వు! తర్వాత జయ మతిని చెయ్యి పుచ్చుకుని గదిలోకి తీసుకువెళ్ళింది. "గదిలోకి రావటానికి మీ ఆవిడకి సిగ్గేస్తోంది కుముద్!" అన్నది.

కుముద్ తీరిగ్గా పడుకుని పుస్తకం చదువుకుంటున్నాడు. "అది మామూలేగా! కూర్చో."

"అహఁ వెళతా, నిద్రొస్తోంది" అంటూ జయ కుర్చీలో కూర్చున్నది—లేవనే లేదు. కుముద్‌తో కబుర్లాడుతూ అలాగే కూర్చుంది. ఆమె ఏం మాట్లాడుతున్నదీ తలా తోకా తెలియటం లేదు మతికి. ఉండి ఉండి జయ నోటివెంట వచ్చే ఇంగ్లీషుముక్కలు మతి మనస్సుని కలుక్కుమనిపించేవి. స్నేహితురాలు! జయ కుముద్‌కి స్నేహితురాలు! కుముద్ ప్రవీరరాజపుత్రుని వేషం ధరించటానికి గాఁవాఁదియా రాకముందునుంచే స్నేహితురాలు. ఈర్ష్యతో మతి హృదయం ఉద్వేలితమయింది. సాయంకాలం ఉన్న ఆనంద-చిహ్నాలు మాయమయినాయి.

హోటల్లోని చెరసాల జీవితంనుంచి, కుముద్ స్నేహితుల గుంపునుంచి బయటపడి ఇక్కడికి రావటం మతికి తెరపిన పడినట్లుంది. కాని ఇప్పుడు గాఁవాఁదియామీదికి పోతోంది మనస్సు ఆమెకి. ఆమె లేతహృదయంలో ఎన్నో ఆశలు పెంచుకుంది. కావలసినన్ని కలలూ కంటూ ఉంటుంది. అవి ఇప్పుడైనా సఫలమయితే! కాని తాను ఇక్కడా కలిసిపోలేక పోతోంది. చిన్నప్పట్నించీ ఉన్న అలవాటుకీ—స్వభావానికీ ఇక్కడా దెబ్బతగులుతోంది. పుట్టి పెరిగిన ఊరు, అక్కడివాళ్ళ సంగతులు జ్ఞాపకం వచ్చినప్పుడల్లా కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయి. ఎన్నాళ్ళయింది తాను వాళ్ళందర్నీ చూసి! సంజెవేళ పరాన్ కూడా కుసుమలతో తనసంగతులే మాట్లాడుతూ

జరిగిన కథ

శశి పల్లెటూరి డాక్టరు. అతని తండ్రి గోపాల్ పరవంచన వృత్తిగా పెట్టుకుని డబ్బు గడించాడు. ఉన్నతాశయాలు ఉన్న సంస్కారం కలిగిన శశికి తండ్రితో పడదు. అతనికి ఆ పల్లెటూళ్లో సన్నిహితులయిన వారు చాలా కొద్దిమంది. పిడుగు పడి మరణించిన హారూఘోష్ కుటుంబంలో హారూ కొడుకు పరాన్, అతనిభార్య కుసుమ, పెళ్లి కానికూతురు మతి, నాటు వైద్యుడు యామినీ కవిరాజుపడుచు భార్య సేన్‌దిదీ—వీళ్ళే. అతడు కలకత్తాలో చదువుకుంటూండగా సహాధ్యాయిగావున్న కుముద్ ఇప్పుడు విధి భాగవతులజట్టులో చేరి ఊరూరా తిరుగుతూ శశివాళ్ల గాఁవాఁదియా గ్రామంవచ్చి నాటకాలువేసి మతిని మంచి మాటలతో వలలో వేసుకున్నాడు. సేన్‌దిదీ మశూచికం పడి శశి వైద్యంతో చావు తప్పి కన్ను లొట్టపోగొట్టుకుంది. శశి చెల్లెలు బిందూను తండ్రిగోపాల్ కలకత్తాలో పెద్దవ్యాపారస్తుడయిన నందలాల్ కిచ్చి బలవంతపు పెళ్ళిచేశాడు. ఒకసారి శశి ఏదో పని మీద కలకత్తా వెళ్ళాడు. అక్కడ శశి తన చెల్లెలు బిందూ భరించలేక పడుతున్న అగచాట్లు చూడలేక ఆమెను నందలాల్‌కు తెలియకుండా స్వగ్రామం తీసుకువచ్చేశాడు. ఆతరవాత ఒకనాడు శశి మిత్రుడుకుముద్ గాఁవాఁదియా వచ్చాడు. శశి ఇష్టపడకపోయినా అతన్ని ఒప్పించి మతిని పెళ్ళిచేసుకున్నాడు. తరవాత భార్యతో 'హనీమూన్'కి వెళ్ళిపోయాడు. ఆ తరవాత ఇక అతనిపత్తా ఎవరికీ తెలియలేదు. చెల్లెలు బిందునుమళ్ళీ భర్త దగ్గర వదిలిరావటానికి కలకత్తా వెళ్లిన శశి ఎంతవాకబు చేసినా అతనిజాడ కనుక్కోలేకపోయాడు. కుముద్ కలకత్తాలోనే ఒక యింట్లో భార్యతో సహా కాపురంపెట్టాడు. స్వేచ్ఛాచారి అయిన అతని జీవిత విధానం పల్లెటూరిపిల్ల మతికి అంతే సరిపడలేదు. ఇక చదవండి:

★ జీవనలీల ★

ఉండొచ్చు అప్పుడప్పుడు శశికూడా అక్కడికివచ్చి కూర్చుంటూ ఉండవచ్చు. కుముద్ మళ్ళీ తనని గాంధారియాకి ఎప్పుడు తీసుకు వెడతాడో ఏమో!

"మనం ఇక్కడిహ స్థిరంగా ఉంటున్నట్టేగా! ఇప్పుడైనా మా అన్నయ్యకోక ఉత్తరం రాయండి. వాళ్ళేం బెంగెట్టుకున్నారో!" అన్నది మతి.

"అప్పుడే మరిచిపోయావా మతీ?"

"ఏమిటి? ఏం మరిచిపోయాను?"

"గాంధారియామాటే ఇహ తలపెట్టవని, ఆ ఊరితో ఇహ ఏం సంబంధం పెట్టుకోవనీ చెప్పావ్ గా నాతో? పెళ్లికిముందు నీతో స్పష్టంగా చెప్పలేదూ నాతో రావటమంటే శాశ్వతంగా వచ్చెయ్యటమేనని? ఉత్తరాలూ అవీ రాయటానికి వీల్లేదుమతీ! ఆ సంగతి చెప్పాను"

ఆమాటలా? తొట్రుపాటులో ఆవేళ తెలిసీ తెలియనిస్థితిలో చేసిన ప్రతిజ్ఞా? కుముద్ ఆసంగతి జ్ఞాపకం పెట్టుకున్నాడా? మతికి చాలాభయం వేసింది. కుముద్ అప్పుడు ఏదిచెపితే అది తాను ఒప్పుకుంది నిజమే. కాని అప్పుడు ప్రవీరరాజపుత్రునివెంట ఉన్నా తన మనసు గాంధారియాకోసం పీకుతుందన్నమాట మాత్రం తోచలేదు. నూతన జీవితం—నూతన ప్రపంచం—కుముద్ చేతిలో బొమ్మఅయిపోయి, అతడు ఎటుతిప్పితే అటు ఆడవలసి వస్తుందని ఊహించటానికి-గ్రహించటానికి తగిన త్రాణలేకపోయింది మతికి. కుముద్ యిప్పుడు అక్షరాలా ఆమాటల్నే పాటించదలచాడా యేం!


మతి హీనస్వరంతో—"అవన్నీ నిజం కావు" అన్నది.

"అలా అని అనుకుంటున్నావా నువ్వు? తమాషా చేస్తున్నానా ఏం?"

రోజులు గడిచిపోతున్నాయి. జీవితంలో ఇహ ఎన్నడూ గాంధారియా వెళ్ళటం అంటూ ఉండదు అని తోచినప్పట్నుంచీ మతికి ఆశా-ఆనందం చప్పబడిపోసాగాయి. నిజానికి సంకెళ్ళు లేవు లేకపోయినా ఇక్కడి ఒకరకంగా కారాగార జీవితమే. ఒక్కొక్కప్పుడు కుముద్ ఎంత గుండెలేనివాడిగా—ఎంత భయంకర వ్యక్తిగా, ఎంత శత్రువులా కన్పించినా—ఏదో ఆశ్చర్యకరమైన మంత్రంతో అతడు మతిని మళ్ళీ ముగురాలిని చేసేసేవాడు.

మతి కొంచెం నిర్లక్ష్యాన్ని నేర్చుకుంది. ఎంత దుబారాగా ఖర్చుచేసి చేతిలో కానీ లేకుండా పోయినా—డబ్బులేకపోవటం కుముద్ కి ఓ ప్రతిబంధకం కాదని మతి గ్రహించింది. అదీకాక చుట్టూ అప్పులు పెరిగి చేతిలో చిల్లిగవ్వయినా లేనప్పుడే కుముద్ ఏదో హాయిగా ఉన్నట్లుంటాడు. డబ్బు అత్యంత కోరికేస్తుంది ఇంట్లో డబ్బున్నప్పుడు రాత్రిళ్ళు నిద్రపట్టదులా ఉందతడికి. అదీకాక మరో విషయాన్నికూడా మతి క్రమక్రమంగా గ్రహించింది తన నేదో క్రొత్త మనిషిని చెయ్యాలనేది ఊరికే పైకి చెప్పటం సరదా కాని, దాన్ని ఆచరణలో పెట్టే ఉత్సాహం లేదతడికి ..జీవితంలో కుముద్ పెద్దగా దేన్నీ ఆశించడు. తనకు విఖ్యాతీ దొరకా అది నెరవేరితే చాలు అతడికి సంతృప్తి. నియమ నిబంధనలు, బాధ్యత, మంచీ చెడు-ఉచితానుచితాలు అనేవి అతడికి సుతరాం కిట్టవు. కుముద్ కోతలు కోయటంలో గట్టివాడు. అతనేది చెప్పటం మొదలెట్టినా ఊం. కొడుతూంటే చాలునన్న సంగతి మతి గ్రహించి విశ్రాంతురాలైంది. అయినా కుముద్ కి ఒతులు ఒత్తలేకమాత్రం నలిగిపోతోంది మతి. అది పెద్దబాధగా ఉంది. కుముద్ కి తాను భార్యనికాను, దాసీ దాన్నేమో అనిపిస్తూఉంటుంది అప్పుడప్పుడు. సిగరెట్ అంటించటం దగ్గర్నుంచి కళ్ళు ఒత్తటం వరకు అనేకపనులూ చేయించుకోవచ్చుకదా అనే ఇలా





"మీరాకే ప్రభుగిరిధర్ నాగర్......"

ఫొటో: ఎస్. పరశురామ్—నాసిక్]

ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడేమో తనని: మతికి కాస్త వినోదం, విలాసం, విశ్రాంతీ కావాలి. కుముద్ యాతనతో ఆమెకవి లభించేట్లుగా లేవు.

జయ వనవిహారుల జీవితాన్ని మతి ఎంతో ఆసక్తితో గమనించ సాగింది. జీవితాన్ని వాళ్ళు ఆ చిన్నయింట్లోనే ఇముడ్చుకున్నారు. బయటనుంచి ఎలాంటి వైచిత్ర్యాన్ని తెచ్చుకోటానికి ప్రయత్నించరు. రోజల్లా కూర్చుని బొమ్మలు వేస్తూంటాడు వనవిహారి. ఆ బొమ్మల్ని అమ్మటానికిమాత్రం అప్పుడప్పుడు బయటికి వెడుతూంటాడు. మిగతా రోజల్లా స్టూడియో గదిలోనే ఉంటాడు. ఒకప్పుడు పుష్కలంగా డబ్బూ వస్తూ ఉంటుంది. ఒకప్పుడు దారిద్ర్యమూ తాండవిస్తూంటుంది. డబ్బు విషయాల్లో మాత్రం వనవిహారి కుముద్ కి పూర్తిగా విభిన్నుడు. ఒక్క కానీ అతడెప్పుడూ అప్పు చెయ్యడు. ఈ విషయంలో జయ ఇంకా గట్టిమనిషి. రెండు సంసారాలూ ఒకయింట్లోనే ఉంటున్నాయి. కాని కరివేప రెబ్బయినా బదులు తీసుకోవటానికైనా సహించదు జయ. ఒకరోజున మిగిలిపోయిన కూర జయకి యివ్వబోయి తిన్న దెబ్బను మతి జీవితంలో మరచిపోలేదు.

"వృధాగాపోతుంది. పారెయ్యాలి. అయినా తీసుకోవా అక్కా?"

"ఉహూఁ ఇలా ఇచ్చిపుచ్చుకోటాలు నచ్చవు నాకు"

"సరే అయితే, సరేలే, నేనెప్పుడూ నీ దగ్గిర నిమ్మకాయ ముక్కయినా తీసుకోలేదా?—"

"ఎప్పుడిచ్చాను నీకు?"

కోపం వచ్చినప్పుడు మతిలో పల్లెటూరితనం బయటపడుతుంది. "నీ మనస్సు చాలా సంకుచితం. అతిశయంమాత్రం ఉంది" అన్నది మతి.

జయ ఏమీ మాట్లాడలా. నవ్వి ఊరుకుంది.

మతి కోపాన్నే కాదు, ఆమె పల్లెటూరితనాన్ని, సంకుచితత్వాన్ని కూడా జయ నవ్వుతూ నిర్లక్ష్యంచేస్తూ ఉంటుంది. సంకుచితత్వం మతికి ఒక్క విషయంలోనే కాదు. వాళ్ళు అక్కడికి వచ్చేలోపుగానే అవకాశం కనిపెట్టి, వసతిగా ఉండేవాటా ఆక్రమించుకుంది జయ. మతి కా సంగతి మనసులో ఉండనే ఉంది. పైకి మాటిగా అనకపోయినా తనకి తెలియకుండానే తన మనసులోని ఉద్దేశ్యాన్ని ఆమె ఎన్నోసార్లు బయటపెట్టుకుంది. వారికి వంటయిలు ఒక్కటే. ప్రక్క ప్రక్కనే పొయ్యిలు. మతి మంచి కూర వండుకున్న రోజైనయితే వంటిలు వాతావరణం మామూలుగానే ఉంటుంది. కాని జయ పటాటోపంగా వంట చేస్తున్న రోజుల మాత్రం మతికి మనస్సంతా చికాకుగా ఉంటుంది. ఆరోజు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
బాలల సంఘం

GROUP
A లేక B

[సభ్యత్వపు దరఖాస్తు]

సభ్యుని (సభ్యురాలి) పూర్తిపేరు (విడివిడి అక్షరాలలో) ....

పుట్టినతేదీ, నెల, సంవత్సరం : జులై 1 నాటికి వయస్సు ....
తండ్రి, లేక, సంరక్షకుని పూర్తి పేరు : ....
ఊరిపేరు, జిల్లా, తాలూకా, పోస్టు [వీధి: నెంబరు] ....
* చదువుతున్న తరగతి, లేక, ఫారము : ....
పాఠశాల పేరు : ....
ప్రధానోపాధ్యాయునిపేరు (తెలిస్తే) :

ఆర్యా :

ఆంధ్ర సచిత్ర వారపత్రిక బాలల సంఘములో నన్ను సభ్యునిగా/సభ్యురాలుగా చేర్చుకొనప్రార్థన. పైన వ్రాసిన విషయాలన్నీ యదార్థములు.

ఇట్లు

[తేదీ : -1958]

(సంతకము)

* వరా : వి. పాఠశాలలోనూ గాక ఇంటివద్దనే ట్యూషన్ చెప్పించుకొనే బాలబాలికలు కూడా సభ్యులుగా చేరవచ్చు. 'చదువుతున్న తరగతి' అనే విషయానికి ఎదురుగా 'ప్రైవేట్ స్టడి' అని వ్రాయాలి.

సంచిక: 7-1-5 | ఈ దరఖాస్తు 10-1-59 నాటికి మాకు చేరాలి]

★ జీవనలీల ★

నామెకి ఏదో చిన్నతనంగా ఉంటుంది. జయ వంటకేసి కోర చూపులు చూస్తూ ఉంటుంది. అంతలో ఆమెముఖం నల్లబడి పోతూ ఉంటుంది. వనవిహారికి జయ అంటే ఎంతో ప్రేమ. వారి ప్రేమ ఎంతచాలుగా, ఎంత పొంగకుండా ఉండేదయినా మతి గ్రహించక పోలేదు. కుముద్ తనని ఎంతయిదిగా ప్రేమిస్తున్నదీ మాటల్లో—చేతల్లో జయ ముందు బయటపెట్టబోతే అది హాస్యకరంగా పరిణమించేది.

జయ మొదలకుండా నవ్వి ఊరుకునేది.

"నవ్వుతావేమిటే అక్కా ?"

"నవ్వవదంటావా ? నువ్వేగ నవ్విస్తున్నావ్."

మతి గంభీరంగా "అంతనవ్వు మంచిదికాదు" అనేది.

జయతో మతికి కలవటంలేదు. కలిసి పనులు చేసుకుంటారు. కబుర్లు చెప్పుకుంటారు—అయినా ఆపేక్ష నేది ఏర్పడటంలేదు. ఆత్మీయురాలిలా వ్యవహరిస్తున్నా జయ ఏదో పరాయిదానిలా ఉన్నట్టే ఉంటుంది. మతిని చెల్లెలిలా చూసుకుంటున్నా ఆమెకి సంతృప్తి కలగటంలేదు. రోజంతా కలసిమెలసి ఉన్నా—ఆరోజు సాయంత్రానికల్లా 'అన్నీ ఉన్నాయి, కాని ఆపేక్షఏదీ?' అనిపించేది మతికి. వచ్చేటప్పుడు రైల్లో ఒకయువతి తానూ ఆపేక్షగానే మాట్లాడుతున్నారు. ఈ ఆపేక్ష అలాంటిదే. ఇందులో ఆనందం ఏదీ? ఖర్చు కలిసిరావటం, మరికొన్ని సదుపాయాలుండటం మూలంగానే తామంతా ఒకచోట ఉంటున్నారా ? తమ మధ్య వేరే సంబంధం ఏమీ ఉండబోదా ? జయ తప్పేమీ లేదు. లేతవాంగులో కలిగే ఉద్రేకంతో తాను ఆమెనుంచి ఆదరాన్ని—ఆపేక్షను ఆశిస్తోంది. కాని జయ ఎందుకుచూపాలి వాటిని ? ఆమె శిక్షణవేరు. 'పల్లెటూరిగబ్బిలం,' అని జయ మతిని ఎగతాళిచెయ్యదు. వంట చెయ్యటం నేర్పుతుంది. తలదువ్వి జడవేస్తుంది. సదుపదేశాన్నిస్తూ ఉంటుంది. జయకి భావోద్రేకంలేదు. అంచేత ఆమెది రాతిగుండె అనుకుంటుంది మతి.

అదికాక జయకి మనసులో ఓ విచారం ఉంది—తమకి డబ్బు లేకపోవటంమూలంగా తన భర్తలోని ప్రతిభంతా వ్యర్థమైపోతోందని—ఆమె కళాకారుణ్ణి—ఉజ్జ్వలమైన భవిష్యత్తు కలవాణ్ణి కట్టుకుంది. సంసారాన్ని నేర్పుగా నిర్వహిస్తోంది. ఎదుటివారి సానుభూతి జయకి కావాలి. అయితే మతికి జయ విచారం ఎలాంటిదో తెలియదు. ఒకరోజున జయ తన విచారాన్ని మతికి చెప్పుకోబోయింది; కాని మతికి గ్రహించేశక్తి లేకపోవటంతో చాలా కష్టం వేసిందామెకి. తమ ప్రక్కనే ఉన్న ఒక మహావ్యక్తి జీవితం కుంటుపడిపోతూంటే గుర్తించగలశక్తి అయినా లేని మతినిచూస్తే జయకి మనసులో కొంచెం చిరాకు కలిగినమాట నిజమే... పైకి నవ్వుతూ నిర్లక్ష్యంచేసినా కుముద్‌నీ తననీ గురించి మతికిగల ఈర్ష్యాభావాన్ని జయ గ్రహించకపోలేదు. వస్తుతః నిర్భయంగా ఉండే కుముద్ జయ అంటే కొంచెం భయపడుతూ ఉండటాన్ని మతి ఇటీవల గ్రహించసాగింది. తానిక్కడ ఎంతో నిగ్రహంగా ఉండగలుగుతోందంటే అది జయ మూలంగానే... ఆసంగతిని మతి జయకి కోపంవచ్చేటంత నూటిపోటీగా అనేది ఆమెతో.

"అదేమిటలా అంటావ్ ? నాకెందుకు భయపడతాడు ?"

"నీముందు కాస్త వినయంగా ప్రవర్తిస్తారనుకుంటా"

"అది నువ్వెలా తెలుసుకున్నావ్ ?"

(64-వ పేజీ చూడండి)

త్యాగమయి

గీత సాయంకాలం జనతాలో వస్తున్నది.

సుధాకర్ గీతరాకకోసం ఎంతో ఆనందంతో, ఆత్రుతగా ఎదురుచూస్తున్నాడు. స్టేషనుకు వెళ్ళేందుకు సిద్ధమవుతున్నాడు.

ప్రమీల సుధాకర్ హడావుడిచూసి ముఖం ముడుచుకుంది. అసలు ఆడబడుచు వస్తుందంటేనే ఆవిడకు అదోలా వుంటుంది.

సుధాకర్ నీలిరంగుషర్టు వేసుకుని, దాని మీద చుక్కచుక్కల నెక్ టై వేసుకుంటూ హుషారుగా ఈలవేస్తున్నాడు.

ప్రమీల సుధాకర్ వంక తిరిగి చూడకుండానే "ఏమిటో అంత సరదా! చెల్లెలు వస్తున్నదంటే మహారాణీగారు వచ్చినట్లే. స్టేషనుదాకా వెళ్ళి అడిగినంత ఆహ్వానించి తీసుకురాకపోతే కొంపలు మునిగిపోతాయా ఏం? ఏమీ తెలియని అమాయకురాలా, ఏమన్నానా? తనొక్కతే రాలేదూ?" అంది.

సుధాకర్ చటుక్కున ఈలఆపేసి నిశ్శబ్దంగా నిలబడ్డాడు. ప్రమీలకు గీతనుచూస్తే అంత పడదెందుకనో! లోకంలో ఆడవాళ్ళంతా ఆడబడుచులపట్ల ఇలాగే వుంటారా? లేక ప్రమీల ఒక్కతేనా?

"అదేమిటి ప్రమీలా! అలా అంటావు? చెల్లెలంటే ప్రేమవుండటం తప్పా? అందులోనూ పుట్టెడు గర్భశోకంతో మనింటికి వస్తున్నది. స్టేషనుకెళ్ళి ఇంటికి తీసుకొచ్చినంతలో తప్పేం? నీకు ప్రియమైనవాళ్ళు వస్తుంటే నువ్వుమాత్రం అలా చెయ్యవా? మొన్న మీ స్నేహితురాలు హేమ వస్తుంటే నువ్వు టాక్సీచేయించుకుని మరీ వెళ్ళావుగా?"

ప్రమీల సుధాకర్ కేసి చురచుర చూసింది. "అవును మరి! మీ కళ్ళకు మా హేమా, మీ గీతా ఒక్కలా కన్పిస్తున్నారన్నమాట. ఆవిడెవరో అనుకుంటున్నారు కాబోలు పాపం! కలెక్టరుగారిభార్య! నా స్నేహితురాలవటం చేత మన యింటికి వచ్చిందికాని కాళ్ళా, వేళ్ళాపడి బ్రతిమాలితే వచ్చేరకంకాదు హేమ. తనైనా కొత్త కాబట్టి తీసుకురావాల్సి వచ్చింది. కాని... ఈవిడకేం! అన్నిమాటు అటూ, ఇటూ తిరుగుతూనే వుంటుందాయె! అవిడ వచ్చినప్పుడల్లా స్టేషనుచుట్టూ తిరిగి వస్తుండండి. పాపం! మీకంత ప్రేమగా వుంటే మధ్య నాకేంపోయింది."

సుధాకర్ ప్రమీల మాటలు లక్ష్యపెట్టకుండా ముస్తాబు పూర్తికానిచ్చుకుని బయలుదేరాడు.

ప్రమీలకు అగ్గిమీద గుగ్గిలం వేసినంత పనయ్యింది.

"ఇంతప్రేమగల అన్నయ్య దొరకటం ఆ చెల్లెలి అదృష్టం, నామాట వినకపోతే పోయారుగాని నాలంటికి వచ్చేరైలు మీ చెల్లెలు వస్తున్నదని ఈరోజు రెండింటికే రాదులెండి. మరేమంత హడావుడి పడిపోనక్కరలేదు" అంది.

సుధాకర్ గేటు తలుపులు తీసి వెళ్ళిపోయాడు. ప్రమీలకు కళ్ళవెంట నీళ్లు కారిపోతున్నాయి. ఛీ! ఏం పుట్టుక పుట్టింది తను! ఈ రోజుల్లో అందరూ పెళ్ళాన్ని దేవతలా నెత్తిమీద పెట్టుకుని పూజిస్తుంటే ఈయన తన మాటైనా లక్ష్యపెట్టడేం? అందరూ పెళ్ళాన్ని, ఎంత ప్రేమగా చూస్తారు? ఈయన చెల్లెలో, చెల్లెలో అని ఇలా అఘోరిస్తాడేం? గీత వస్తున్నదంటే చాలు అతని ఆరాటం ఇంతా ఇంతా కాదు. అది చూస్తేనే తనకు ఒళ్ళు మండిపోతుంది. చీటికి, మాటికి వచ్చిపోయేవాళ్లకు ఈ ఆహ్వానాలేమిటి? ఊళ్ళోకి వచ్చినవాళ్ళు స్టేషను దగ్గరనుంచి యింటికి రాలేరూ? ఏం విడూరం! రాలేకపోతే ఏడవనీ! ఆ సమానంఇదేనా ఏం పని! చెప్పితే బుద్ధుండాలిగాని ఎవరేం చేస్తారు"

మందరపు పద్మ, లలిత

గీత ఇంట్లో కాలుపెట్టేసరికి రాముంవచ్చి అత్తయ్యా కాళ్ళుచుట్టేశాడు. సరోజ ఓ ప్రక్కగా నిలబడది. గీత రామున్ని ఎత్తుకుని ముద్దుపెట్టుకుంది: సరోజ చేతిలోనూ, రాము చేతిలోనూ రెండు మిఠాయి పొట్లాలు పెట్టింది. ప్రమీలను చూసి నవ్వుతూ పలకరించింది. "ఏం వదినా? కులాసాగా వున్నావా?"

"కులాసాకేం తక్కువ గీతా? మాలాంటి వాళ్ళకు భగవంతుడు ఆయుస్సు ఎక్కువే పోసాడు," అంది ప్రమీల.

గీత పకాలున నవ్వింది: "అదేమిటమ్మా వదినా! కులాసాగా వున్నావా అని అడిగితే, అంత వేదాంతం ఒలకపోస్తావేమిటమ్మా?"

గీత తనపెట్టె తెరచి రామునికి, సరోజకి తను తెచ్చిన ఆటవస్తువులన్నీ బయటకు తీసి చూపిస్తున్నది. ప్రమీల లోపలకు వెళ్ళిపోయింది.

గీతస్నానంచేసి బట్టలు మార్చుకుని, కాస్సేపు కూర్చుని బడలిక తీర్చుకుంది. సుధాకర్ ఆఫీసుకు వెళ్ళిపోయాడు. గీత వంటింట్లోకి వెళ్ళింది. ప్రమీల అరిటికాయలు తరుగుతూంది.

"వదినా! నేను తరుగుతానులేమ్మా" అందిగీత ప్రమీల నుద్దేశించి.

"ఎందుకులే గీతా! నేనే తరుగుతానులే. మళ్ళా ఏ వేలైనాకోసు కున్నావంటే మీ అన్నయ్య నామీద విరుచుకు పడతారు!" లోపలి కోపాన్నంతా పైకి నవ్వుతూనే వెళ్ళగక్కింది ప్రమీల.

గీత చిన్నబుచ్చుకుంది. "నువ్వు మరీను వదినా! మాయింటిలో నే వంటపని చేసుకోవటంలేదా ఏం? నాకేం పనులు చేతకావా వదినా? నేనేం మహారాణినా?"

ప్రమీలకు చెళ్ళున కొరడాపెట్టి కొట్టినట్టయి తెల్లబోయింది.

"అయ్యో! నీకు రావని అన్నానా? చేసిపెట్టేదాన్ని నేనుండగా నీకెందుకు శ్రమ! నువ్వెళ్లి బడలిక తీర్చుకో గీతా!

★ రాగమయి ★

రామాన్ని కాస అవతలకు తీసుకెళ్ళి ఆడించితే చాలు" అంది ప్రమీల కూర పోపెడుతూ.

గీతను ప్రమీల పరిహాసంగా మాట్లాడుతున్నదో, సహజంగా మాట్లాడుతున్నదో తెలియలేదు. రామాన్ని తీసుకుని అవతలగదిలోకి వెళ్ళిపోయింది. కిటికీలోంచి అవతల వేపు చూస్తూ గీత ఆలోచనలో పడింది.

వదినకు తననిచూస్తే ఎందుకు గిట్టదో తన కర్థంకాదు. తను చిన్నప్పుడే తల్లిదండ్రుల నిద్దరినీ పోగొట్టుకున్నది. అందరు అన్నయ్యలూ ఎవరిదారివాళ్ళు చూసుకుంటే సుధాకరన్నయ్య కనికరించి తన బాధ్యతను నెత్తిని వేసుకున్నాడు. గీతను పెంచటమే కాకుండా కాస్తోకూస్తో చదువుకూడా చెప్పించాడు.

"ఎవరికీ లేని తాపత్రయం మనకెందుకు? మనం పెంచకపోతేమాత్రం ఆపిల్ల పెరగదాయేం? మధ్య మనకెందుకొచ్చిన బెడద" అని విసుక్కుంది ప్రమీల.

సుధాకర్ "ఎవరూ చూడలేదని మనంకూడా దాన్ని వదిలేస్తే దాని బతుకేంగాను?" అని గీతను తన వద్దకే తెచ్చేసుకున్నాడు.

గీతకు ఐదేళ్లప్పటినుంచి ప్రమీలే పెంచింది. ప్రమీలకు పిల్లలు పుట్టడం కాస్త ఆలస్యం అయింది. మొదట్లో గీతను తీసుకు రావటం ఇష్టం లేకపోయినప్పటికీ రాను రాను ప్రమీల గీతను కన్నకూతురిలా చూసింది. పిల్లలు పుట్టగానే ప్రమీలకు గీత గురించి రకరకాల ఆలోచనలు కలిగాయి. మానవులకుండే సహజగుణాలే ఆవిడకూ వున్నాయి. ఉన్నదీ, లేనిదీఅంతా గీతకే దోచిపెడుతుంటే తన పిల్లల గతేంకాను? ఇదీ ప్రమీలకు పట్టుకున్న బాధ.

గీత అత్తవారికి ఆస్తి పాసులేం లేవు. భర్త చేసే గుమాస్తాపనే జీవనోపాధి.

వదిన తనని చిన్నప్పటినుంచి బాగానే పెంచింది. తనకేవిషయంలోనూ లోటు రానీయలేదు. పిల్లలు పుట్టినదగ్గరనుంచి వదిన బాగా మారిపోయింది తనేదో అన్నింటికీ అడ్డమైనట్లు వదిన తనని సూటిపోటీ మాటలంటూవుంటుంది. సుధాకర్ అన్నయ్య తన కోసం చాలా ఖర్చుపెడుతున్నాడని, తనవించే సంసారమంతా డబ్బయిపోతున్నదని అస్తమానం ఏదోవంక పెట్టుకుని దెప్పి పొడుస్తూనే వుంటుంది. చీటికీ మాటికీ విసుక్కుంటూ వుంటుంది. అన్నయ్య ఆ మధ్య మద్రాసు వెళ్తూ తనను ఏం కావాలో అడగమన్నాడు. తను పద్మ కట్టుకున్న చీరలాంటిది కావాలని అడిగింది. అదేమంత ఖరీదైనచీరకూడా కాదు. దానికి వదిన ఏం సమాధానం చెప్పిందో ఇప్పటికీ జ్ఞాపకం!

"నీ ముద్దులన్నీ తీర్చటానికి మా దగ్గర మూటలేం లేవు తల్లీ! రేపొద్దున్న నీకు పెళ్ళయ్యాక మా అన్నయ్య నీకు కావల్సినవన్నీ కొనిపెడతాడులే గీతా" అంది.

వదిన నవ్వుతూనే అన్నా అందులోని అంతరార్థం తనకు బోధపడకపోలేదు.

తీరా అన్నయ్య ఆ చీర తీసుకొచ్చిన నాడు వదిన "నీ కోరిక తీరిందిలేవమ్మ గీతా! చెలెలు కోరితే కొండమీది దేవుడైనా తీసుకొచ్చి నిలబెడతారాయన" అంది. దాంతో తనకి అభిమానం పెల్లుబికి ఆ చీర వక్కనే విసిరేసి "అస్తమానం ఎందుకలా ఎత్తిపొడుస్తావు వదినా? నా ఖర్మకాలి తల్లిదండ్రులు చిన్నప్పుడే దిక్కులేని దాన్ని చేసి పోయ్యారు" అని ఏడ్చేసింది.

వదినకు తను ఏడుస్తుంటే జాలేసిందికాబోలు, దగ్గరకొచ్చి 'సరదాగా అన్నానమ్మ గీతా! దానికి ఏడవటం ఎందుకు?' అని చాలాసేపు సముదాయించింది.

గీత వారంరోజులున్నాక తిరుగు ప్రయాణంకట్టింది. గీతవెళ్ళేరోజున సుధాకర్ ప్రమీలకు ఒక కాశ్మీర్ సిల్కుచీర తీసుకొచ్చి చూపించాడు. నీలిరంగుమీద ఎర్రటి చుక్కలు, అందమైన ఎర్రటి బార్డర్తో తళతళలాడుతూ మెరిసిపోతున్నది.

"ఎలా వుంది ప్రమీలా? గీతకిద్దామని కొన్నాను" అన్నాడు సుధాకర్.

"నా కోసం కొన్నారని అనుకోలేదులెండి. గీతకు ఇస్తే ఇచ్చారు, మధ్య నాకు చూపెట్టటం దేనికి?" అంది ప్రమీల కోపగించుకుంటూ. ఆ సిల్కుచీర మెత్తదనాన్ని చేత్తో తడిమిచూస్తూ ప్రమీల "ఇంత ఖరీదైన చీర! ఏమైనా వస్తు తెలిసే ఖర్చు పెడుతున్నారా? పిల్లలు చిన్నవాళ్లా, వాళ్లు ఎలా ఎదుగుతారోనన్న జ్ఞానమేలేదు మీకసలు" అని మూతితిప్పుకుంది ప్రమీల.

"ఇందులో అంత వస్తు తెలియక ఖర్చు చేయటానికి నాదగ్గర రాసులు రాసులు ఏం మూలుగుతూలేదులే! దానికి నేను పెట్టిన ఖర్చు మాత్రం ఏముంది? పెళ్ళినాడైనా దానికి ఖరీదైన చీర కొనిపెట్టలేకపోయాను. పోనీ పలాడుపోయి అది మనింటికొచ్చింది గదా, దాన్ని ఆమాత్రం సంతోషపెడితే ఏం తప్పే? దానికి మనం తప్ప మరెవరున్నారు? పెట్టినా, కొట్టినా మనమేగా?" అన్నాడు సుధాకర్.

"అవును మరి! అన్నీ నెత్తిన వేసుకున్నవాళ్లం మనమేనయ్యె!" అంది ప్రమీల.

"ఏదో మన సరదాకొద్దీ అవీ, ఇవీ పెట్టుకుంటాంగాని ప్రతిదానికీ ఇలా పద్దులేసుకుంటూ కూర్చుంటే ఎలా ప్రమీలా? అందరికీ బుద్ధిలేదని మనంకూడా వాళ్లతోపాటు గడ్డి తింటామా చెప్పు" అని విసుక్కున్నాడు సుధాకర్.

ప్రమీల మూతి వంకరగా తిప్పింది "ఆ! మీరే ప్రపంచంలో కల్లా మహా బుద్ధిమంతులు"

ఇంతలో సరోజ గంతులేసుకుంటూ అక్కడికి వచ్చింది. "అమ్మా! అత్తయ్యమ్మ నాకో ఐదు రూపాయలు, తమ్ముడికో ఐదు రూపాయలు ఇచ్చిందే" అంటూ తల్లి చేతిలో పది రూపాయలు పెట్టింది మురిసిపోతూ.

"అబ్బో! ఏమిటే ఆసంతోషం, గంతులునూ! అదేం తెలివితక్కువది కాదులే! పది రూపాయిలిచ్చి నలబై రూపాయిల చీర లాక్కుపోతున్నది" అంది ప్రమీల.

ప్రక్కగదిలోంచి వెళుతున్న గీత ఈ మాటలు విని గతుక్కుమంది. ఇక అన్నయ్య ఇంటికి రావల్సివుంటే తను ఇలాంటి మాటలన్నింటినీ సహించక తప్పదని తెలుసుకుని గీత కళ్లనీళ్ళుపెట్టుకున్నది.

ప్రమీల గీతకు పసుపు, కుంకుమతోపాటు ఆసిల్కుచీరకూడా పెట్టింది. గీతకు ఆ చీరను చూసేసరికి వదిన అన్న మాటలు జ్ఞాపకం వచ్చి మనస్సు కలతబారింది.

"ఎందుకమ్మా ఇంత ఖరీదైన చీర! వచ్చినప్పుడల్లా నాకోసం ఎంతో ఖర్చు చేస్తూనేవుంటారు. ఈ చీర నువ్వుంచుకో వదినా. మీరు నాకోసం ఇంత శ్రమపడటమే చాలు. పైగా ఇదికూడా ఎందుకమ్మా?" అంది ఎంతో నొచ్చుకుంటూ.

ప్రమీల ఒకక్షణం స్థాణువులా నిలబడిపోయింది.

"అలాగనకమ్మ గీతా! ఈ చీర తీసుకోకపోతే నామీద ఒట్టు" అంటూ ప్రమీల

చీరను గీతపెట్టెలో పెట్టింది. గీత వెళ్ళిపోయాక ప్రమీలకు ఎందుకో దుఃఖం పొంగుకొచ్చింది. ఎంత ఆపుకుందామన్నా ఆగలేదు.

గీత వెళ్ళిపోయాక కొన్నాళ్ళకు వుత్తరం వచ్చింది. గీతకు వంట్లో నలతగా వుంటున్నదనీ, వాంతులూ, వికారంగా వుంటున్నదనీ...

ప్రమీల ఆ వుత్తరం చూసి చాలా సంబరపడింది. కాని మళ్ళీ అంతల్లోనే ఈ సారి పురిటికి ఎంత ఖర్చు పెట్టాలో అని భయపడింది ఏమైనాసరే ఈ సారి పురిటికి గీతను తీసుకు రాకూడదని దృఢనిశ్చయం చేసుకుంది ప్రమీల. గీత మొదటి పురిటికి పోలెపెంత ఖర్చయ్యింది. మళ్ళా ఆపిల్లాడు పోయాక గీతను తీసుకురావటం, పంపటం అంతా చాలా అయ్యింది. తామేమైనా పోమన్నవం పాదులే గాని మరొకటి కాదుగా!

ఇప్పటికే నామెల్కొనక పోతే తన పిల్లలు విధివీధి అడుక్కు తిరగాల్సివస్తుంది.

గీతకు విదోశాల ప్రవేశించిన దగ్గరనుంచి సుధాకర్ ప్రమీలదగ్గర గీతను తీసుకురావటం గురించి ప్రస్తావిస్తూనే వున్నాడు. ప్రమీల మనస్సు మాత్రం కరగలేదు. కఠినంగానే వుండవల్సివుంది.

"గీతకు అక్కడ పురుడు పోసేవాళ్ళు ఎవరున్నారని? అత్తగారూవాళ్ళు ఎవరూ లేరయ్యె! మనమే తీసుకొచ్చి పురుడుపోసి పంపితే బాగుంటుంది" అన్నాడు సుధాకర్.

ప్రమీల ఛ్రుసలేచింది. "చేతిలో సంచుఉంటే అన్నీ బాగానే వుంటాయి. మొదటిసారి పురుడంటే మనకుతప్పదు. కాని ఈ సారికూడా మనం నెత్తి నెట్టుకోవటంలో అర్థమేమీ లేదు. అయినవాటికీ, కానివాటికీ ఇలా పూనుకు తిరగటానికి మనమేమైనా మహారాజులమా చెప్పండి! వాళ్ళే ఎలాగోలా పోసుకుంటారులెండి! కావాలంటే పురుడొచ్చాక మనంవెళ్ళి చూసొద్దాం" అంది.

సుధాకర్‌కి ఏంచెప్పటానికి తోచలేదు. గీతను తీసుకు రాలేకపోయినందుకు మనస్సులో ఎంతో నొచ్చుకున్నాడు.

గీతకు పురిటిరోజులు దగ్గిరపడుతున్న కొద్దీ ఎంతో భయంగావుంటున్నది. తనకింకో ఆడతోడైనా లేదు. పోనీ అన్నయ్య యింటికి వెళ్ళిపోదామా అని అనేకసార్లు అనుకుంది కాని అంతలోనే అభిమానం ముంచుకొచ్చేది. ఆ యింట్లో తనస్థానం ఎలాటిదో తనకు వదిన అనేక సార్లు చూచాయిగా చెప్పనే చెప్పింది. అలాంటిది తనిప్పుడు పిలవని పేరంటంగా వెళితే ఏం గౌరవం వుంటుంది? ఇదేబెంగతో మన స్థిమితంలేక బాధపడిపోతున్నది గీత.



"కడవా చంకాన బెట్టి......"

—చిత్రకారిణి : ఇ. ఎస్. లత.]

"గీతకు ఎలావుందో ఏమో" అనుకునేవాడు సుధాకర్ అస్తమానం.

ప్రమీల చికాకుపడేది "బాగుందండీ మీ కంగారు మరీను! ఆడవాళ్ళకన్నా అన్యాయంగావుంది," అని.

వున్నట్టుండి గీతభర్తదగ్గరనుంచి వుత్తరం వచ్చింది. గీత ప్రసవించిందని, కొడుకు పుట్టాడని – గీతకు వంట్లో ఏంబాగుండలేదని, ఒకసారివచ్చి చూసి వెళ్ళవలసిందని వ్రాశాడు.

ప్రమీల ఈ వుత్తరం చూసి చికాకుపడింది. "ఇది మహాబాగుంది, అన్నింటికీ మీరు తేరగా దొరికారు! ఇప్పుడు మీరక్కడికి వెళ్ళారా ఎంతఖర్చు! మనిషి అన్నతర్వాత రోగాలురావా, పోవా? దానికి ఇలా కంగారుపడితే ఎలా?"

ఏమైనా సుధాకర్‌కి గీతను చూడాలన్న ఆదుర్దా ఎక్కువైపోయింది. సమయానికి చేతిలో ఎర్రని ఏగానిలేదు. ఎరిగున్నవాళ్ళని అప్పడిగి చూసినా లాభంలేకపోయింది. దాంతో వూరుకున్నాడు. కాని రాత్రంతా గీతకెలావుందోనని ఆలోచనతో జాగారం చేశాడు సుధాకర్.

ప్రమీలకూడా రాత్రంతా అటూ, యిటూ దొర్లుతూనేవుంది. గీతను తను చిన్నప్పటినుంచి పెంచటం, అన్నంపెట్టి బడికి పంపటం, గీతపెద్దదై పెళ్ళిచేసుకుని అత్తవారింటికి వెళ్ళటం అన్నీ ఒకదానితర్వాత ఒకటి గిర్రున కళ్ళముందుకువచ్చి నిలచేసరికి ప్రమీలకు మనస్సు అదోలా అయిపోయింది. మర్నాడు లేచి మామూలుగా పనులు చేసుకుంటూనేవుంది కాని నిమిషనిమిషానికీ గీత జ్ఞాపకంవస్తూనేవుంది.

సాయంకాలం సుధాకర్ ఇంటికొచ్చే

(44-వ పేజీ చూడండి)

"ప్రేమించావ్రోయ్" అన్నాడు హాశ్చర్యంగా రామారావు.

"అలా కిటికీలో కూచుని ప్రేమించానంటాడు—జరుగుతున్నదేమో చూడండ్రా" అని వెంకటేశ్వర్లు.

"పక్కింటి నారాయణయ్యగారు కూతుర్ని కాదుగదా?" సుబ్బారావు ప్రశ్న.

"అందమైన కోతిపిల్ల ఆ అరవపిల్ల".

"ఎవరా కూసింది?" అని పక్కింటి అయ్యగారి కూతురిమీద మమత పెంచుకుంటున్న గోపాలం కరకుకంఠం ధ్వనించింది.

"'ఇమ్మనుజేశ్వరాధముల' వంటి పాటిన శ్రీనాధుడనుకుంటూ—నేనుమాత్రం కాదు".

"ఇంతకీ రామారావు ప్రేమసంగతేం చేశాడు?"

"చెయ్యడానికేముంది... వాడి ప్రేమగాథ వినే ఓపిక ఎవడికుంది?"

"ప్రస్తుతం సిగరెట్టు, ఆ తర్వాత కాఫీ ఇస్తే నే వింటా" అన్నాడు సుబ్బారావు.

రామారావు కిటికీలోంచి దూకి సుబ్బారావుకో సిగరెట్టు పడేసి, హాల్లో దవడగా అందరికేసి చూసి "సెనోరిటా చాల సిన్సియర్; ఇంతకీ ఎవరో తెలుసా?" అన్నాడు.

మిత్రబృందంలో కలగవల్సినంత కుతూహలం కలగకపోడంతో తనే మళ్ళా మొదలెట్టాడు

"ఎదురింటి మేష్టారు పిల్ల పెళ్ళి చెయ్యలేక ఎంత బాధపడుతున్నాడో మీకేం తెలుసు? ఇంటిదగ్గర్నించి యం. ఏ. లు వస్తుంటే మీకేం పడతాయి ఇవి?"

"ఎదురింటి మేష్టారి కూతురు సీతారత్నమా? పాపం! నిజమే!—విచారించదగ్గ విషయమే. ఇంతకీ నీకు ఆయన కూతురిమీద ప్రేమా, లేక ఆయనమీద జాలా?" అన్నాడు వెంకటేశ్వర్లు.


"రెండూనూ." అన్నాడు కాస్త ఆలోచించి రామారావు.

"అలాటి వ్యవహారాలయితే — తెలిస్తే మీ నాన్న తన్నగలడు," అని లేచాడు సుబ్బారావు.

ఎదురింటి మేష్టారు ఆ వీధిలో వాళ్ళందరికీ మేష్టారే. ఆయనికి స్కూల్లో పని. ఆయన కూతురు సీతారత్నం కొంచెం పొడుగ్గా, కళ్ళంత పులుముకున్న కాటుకతో ముద్దుగా వుంటుంది. మేష్టారి భార్య ఆ పిల్లకి 'ఈడువచ్చేసిం'దని ఆపిల్ల పదకొండేళ్ళనాడే మొదలెట్టి, ఆ కాస్త ఐనతర్వాత ఈమధ్య జాతకంకూడా మేష్టార్ని పిల్లదాని పెళ్ళి కాస్త ఐందనిపించేయమని పోరుతోంది. మేష్టారికీవుంది, చేసెయ్యాలని. కొండల్లా కట్నం పొయ్యడానికి డబ్బు అది దొరికే మార్గమూ, పిల పెళ్ళిచేసే వీలూ లేక ఆయన కూతుర్ని స్కూల్లో చేర్పించాడు—స్కూలుకి

మాంచి లేక సీతారత్నం ఎదురింటి డాబా మీదినుంచి కాలేజీపిల్లలు తన్ని చూసి చేసే చేష్టల్ని చూసి కొదిగా నవ్వుకొనేది.

పరిస్థితు లిలావుండగా రామారావు సీతారత్నానికి, ముద్దులు మూటగట్టే ప్రేమలేఖ రాశాడు. ఆ అమ్మాయి కంగారుపడి తండ్రికిచ్చింది. ఆయన సాయంత్రం రామారావుని దూరంగా తీసికెళ్ళి. జేబులోంచి ఆ ఉత్తరం తీసి "మీలాటి చదువుకునేవాళ్ళు ఇలా చేస్తే మా బతుకేంగాను? అసలే పెళ్ళి చెయ్యలేక వున్నాను, ఇలాటి అపవాదు పడితే పిల్లని చూసేవాడుంటాడా? మీరే చెప్పండి" అన్నాడు.



రామారావు పశ్చాత్తాపం ఇలా అవుతుందని, తెలీక బితరపోయాడు. చివరికి "నిజంగా పెళ్ళి జేసుకుందామనుకున్నానండీ..." అన్నాడు.

"దానికి మాత్రం మారంలేదు నాయనా! మీ నాన్నగారూ, తల్లిదండ్రీ చూసుకోవాలి. పెద్దల కోరికలు తీరాలి. ఉద్దేశం మంచిదైనా ఇలాటి ఆవేశం పనికిరాదు బాబూ," అని మేష్టారు మెత్తగా చివాట్లెట్టి వెళ్ళిపోయారు.

సంస్కర్త కాబోయిన రామారావుకి అరికాలిమంట నెత్తికెక్కింది — ఆయన ప్రవర్తన చూసి. తన వుద్దేశాన్ని అంత నీచంగా తీసేస్తాడా అని ఆవేశపడిపోయాడు. సెలవల్లో ఇంటికెళ్ళి తల్లితో విషయం కదిపి సీతారత్నం సంగతి చెప్పాడు. ఆవిడ భర్తకి చెప్పింది. ఆయన ఏం మాటాడక ఓ పది రోజులోజుల్లో ఓ మాంచి సంబంధం చూసి కొడుక్కి పెళ్ళి కానిచ్చేశాడు.

రామారావు ఏదో అనబోయి, చెయ్యబోయి, పిల్లనీ, మామగార్నీ, వాళ్ళమేడనీ చూసి తగ్గాడు. కలకత్తానుంచి విదుపోగుల్లో వచ్చిన రామారావుకి విదువేలు దక్కాయి మిత్రబృందానికి 'పార్టీ'కూడా ఇచ్చాడు—వివాహసందర్భం పురస్కరించుకొని.

* * *

మేష్టారింటికి సీతారత్నాన్ని చూసేందుకు వచ్చేవాళ్ళు వస్తున్నారు. వెళ్ళేవాళ్ళు వెళుతున్నారు. ఎవరికీ ధరా దిగు వేలకి తగ్గకపోవడంతో మేష్టారికి కొడ్డాము లెక్కనట్టుగా వుంది.

ఆ సాయంత్రం సుబ్బారావు అంటున్నాడు! "సీతారత్నాన్ని రేపు ఓ రెండో పెళ్ళి పెళ్ళికొడుకు చూడ్డానికి వస్తున్నాట—మన 'లాండ్రీలారు' చెప్పాడు."

మిత్రులంతా మేష్టారు తనకూతురి భావి జీవితన్నలా ధ్వంసం చేస్తున్నందుకు గాఢంగా విచారించారు. తల తాకట్టు పెట్టి అయినా మంచిసంబంధం చెయ్యాలన్నారు. కాకిముక్కుకి దొండపండులా రెండో పెళ్ళివాడికా అని కోపగించారు. రాత్రి సినిమాకివెళ్ళి హాయిగా పడుకొన్నారు. సంబంధమూ కుదరలేదు ఆ పిలకి.

"ఇవాళింకో పెళ్ళికొడుకు వస్తున్నాట్రోయ్' అన్నాడు వెంకటేశ్వర్లు ఓ పది రోజులు పోయాక.

"సీతారత్నాన్ని చూసుకుందుకు వచ్చినతనికి ఇరవై ఎనిమిదేళ్ళు వుంటాయి. నల్లగా, పొడుగాటి ముక్కుతో, దృఢంగా వున్నాడు. సీతారత్నానికి ఇలాటి చూపులు అలవాటైపోయి ఓ సారిమాత్రం చూసింది అతనివైపు... ఒబ్బుగా పెరిగిన కనుబొమలూ, ఎర్రటి జీరలున్న కళ్ళుచూసి తల దించేసుకుంది. ఆ పిలని అతనితో వచ్చినవాళ్ళు నడిపించారు, ఆడి చూశారు, పాడమన్నారు—ఒక్క పరీక్ష తప్ప మిగతా అన్నీ చేయించి నచ్చిందన్నారు. ఎలాగైతేనేం ఆ సంబంధం ఖాయపర్చారు మేష్టారు. సెలరోజుల్లో పందిళ్ళు వేసి పెళ్ళి అయిందనిపించారు— వెయ్యి రూపాయల కట్నంతో.

పెళ్ళికొచ్చిన పెళ్ళికొడుకుని చూసి సుబ్బారావు అన్నాడు:" వీడిది మా వూరేరా! మొదటి పెళ్ళాన్ని వదిలేశాడు"

"ఏం? ఏంచేత?"

"నూతిలో దూకిందట ఆవిడ ఓ రాత్రి వీడి బాధ పడలేక. కొంతమంది విషమిచ్చి చేశాడంటారు. బాధలు పడలేక మళ్ళా రాలేదంటారు."

"అలాటివాడికి ఎలా ఇస్తున్నాడురా మేష్టారు?"

"ఇలా చేసే ఆడపిల్లల గొంతుకోస్తున్నారు."

అని కాసేపు సంఘాన్ని ఏకి పారేసి అలిసిపోయున్నారు మిత్ర బృందం.

సీతారత్నం వెలతో జాల్లో కాళ్ళకి పారాణితో, ముఖానికి పసుపుతో, కళ్ళల్లో నీళ్ళతో తలిదండ్రుల్ని విడిచి కాపరానికెళ్ళింది.

"హమ్మయ్య! కన్నె చెర తరిలింది," అనుకున్నారు మేష్టారు బండి ఎక్కుతున్న కూతుర్ని చూస్తూ కళ్లు తుడుచుకుంటూ.

* * *

తొమ్మిది నెల్ల తర్వాత సీతారత్నం పుట్టింటికొచ్చింది. దొడ్లో నీళ్ళు తోడుతూ ఎదురింటి డాబా వేపు చూసింది. కొంతాలు కాదూ,



ఖులాసాగా వున్నారు స్టూడెంట్లు. బరువైన గుండెతో బరువుగా అడుగులేస్తూ ఇంట్లోకెళింది. సీతారత్నంలో మునపటి పొంకం పోయింది. కళ్ళకింద చర్మం నల్లబడి, కళ్లు గుంటలు పడ్డాయి. గొంతుకగి సన్నబడింది. కడుపుమాత్రం ఎత్తుగా వుంది లోపల పెరుగుతూన్న జీవికి నిదర్శనంగా.

అదో నెల్లో మళ్లీ అత్తారింటి దగ్గర్నించి రమ్మంటే మూడోవిడిగా బయల్దేరి వెళ్ళిపోయింది...దీనంగా తలిదండ్రుల్ని చూస్తూ.

"అప్పుడే వెళ్ళిందే పాపాయ్ సీతారత్నం?– పాపాయిని చంక నెత్తుకోకుండానే.."

"ఆవెధవ మొగుడు గాడికి కుదరని రోగాలు ఇంట్లో పనంతా ఈపిల్లే చెయ్యాలి. మరి ఏ మవసర మొచ్చిందో," అన్నాడు సుబ్బారావు.

ఇంకో నెల్లాళ్ళల్లో పరీక్షలవుతాయన్న శ్రద్ధగా చదువుతున్నారు విద్యార్థులు. ఓరోజు సాయంత్రం వెంకటేశ్వర్లు తండ్రి వొచ్చి పుత్రుణ్ణి తీసికెళ్ళి ప్లీడరు సుందర్రామయ్యగారి సంబంధం చూసి వచ్చారు. కట్నంకింద ఎనిమిదివేలు మాట్లాడుకొన్నారు......పెళ్లి పరీక్షలైంతర్వాత అని స్థిరపరుచుకొన్నారు. పరీక్షలు అయిపోయాయి. తర్వాత వెంకటేశ్వర్లుని మిత్రులంతా కాబోయే పెళ్ళికి ఇప్పుడే పార్టీ చేసుకున్నారు.

టాయ్‌లెట్ అయి బయటకెళ్ళబోతూన్న వాళ్ళకి ఎదురింటి మేష్టారింట్లోంచి రాగాలూ, ఏడుపులూ వినపడ్డాయి. డాబామీద కొచ్చారు.

ఒంటిగుబంలోంచి బొట్టు చెరిపేసుకొని. గాజులు తియించేసుకుని, తెల్లచీరతో దిగులోంది సీతారత్నం తల్లి రాగాలనీ, తండ్రి ఏడ్పులనీ, ఆమె జీవంలేని మొహాన్నీ చూసి అంతా బాధపడ్డారు.

"ఆ వెధవకి సే ఇలా అవుతుందని నాకు ముందే తెలుసు," అన్నాడు సుబ్బారావు.

"అమాత్రం ముందే తెలుసుకోవద్దూ. వాడికెం జబ్బులున్నాయో! ఏవీ చూసుకోకుండా పిల్లనిలా గోతిలోకి తోసెయ్యడమే," వెంకటేశ్వర్లు అడిగాడు కోపంగా.

కాసేపు విచారించారు. తరవాత తేరుకొని కాఫీతాగి, సినిమాచూసి దార్లో కేరింతాలుకొడ్తూ, సినిమాలో చూసిన రొమాంటిక్ సీను మననం చేస్తూ అట్టహాసంతో తిరిగొస్తున్నారు.

ఆదేసమయానికి సీతారత్నం–పదిహేడేళ్ళ సీతారత్నం, మూలగదిలో సన్నగా వెలుగుతూన్న దీపం ముందు కూచుని జీవంలేని వదనంతో ఆకాశంలోకి చూస్తూ జీవచ్ఛవంలా పడివుంది.

కొడిగట్టిపోతూన్న వత్తితో కొండెక్కిపోతూన్న దీపం గాలికి రెపరెపలాడింది... "ఈ తిప్పలెవరికి?" అన్నట్టు.

కాసేపట్లో పెద్దగాలికి దీపం కొస్తా ఆఖరిసారిగా దీనంగా చలించి కొండెక్కిపోయింది.

గది చీకటయిపోయింది. బైట ఎంతో వెన్నెల కాసోంది.

మోసం గెలిచింది

ఓగిరాల కృష్ణ

ఆ వేళ పండగలాంటిది. అంటే మరేం లేదు. ఆదివారం అన్నమాట. సెలవు దినం. ఆరురోజులు వరుసగా ఆఫీసులో కష్టించి పనిచేసినమీదట ఒకరోజు విశ్రాంతి అటువిడుపు. ఎడారి ప్రయాణీకుడి పాలిటి ఒయాసిస్‌లాటిది. మరి పండగ గాక ఏమిటి? సంక్రాంతి పండుగ. పోనీ దసరా వేసుకోండి.

దానితాలూకు సుఖము, ఆనందము, అనుభవించడను నేది ఆ వేళ ఉదయం ఎనిమిదింటి దాకా నిద్రమంచంమీద పడుకోవటంతో ప్రారంభం అవుతుంది. కానీ ఆ వేళ నేను లేచేసరికి తొమ్మిదిగంటలు కూడ అయింది (పాడు అలవాటే అనుకోండి.) వారానికి ఆరురోజులు కష్టించి పనిచేసిన ఉద్యోగిని ఆదివారం ఉదయం తొమ్మిదేమిటి, పధ్నాలుగు గంటలదాకా ముసుగు తీయకుండా పడుకున్నా సరే యింట్లోవాళ్ళు నిద్ర లేపకూడదనేది కనీసపు కోరిక. ఈ తొమ్మిది గంటలలోపల ఏ టెలిగ్రాముకో తప్ప— మామూలు పోసుకార్డు, ఎక్స్‌ప్రెస్ డెలివరీ, ఫోనూవంటి చిలర విషయాలకి నిద్రాభంగం కలిగించినట్టయితే, ఆ వేళ ఇంట్లోకి కూరలు, మధ్యాహ్నం ఏదన్నా పత్రిక చూసుకొని వనితాలోకం శాఖలో వున్న వంటకాలు చేసుకోడానికి దినుసులు లేకుండా మానేస్తే, యింట్లోవాళ్ళని ఉసూరు మనిపించే టంత పామరి నయినందుకు కొన్నాళ్ళ పాటయినా కొప్పడకండి బాబు. పెళ్ళాం బిడ్డలూ చెప్పేక మానుకుంటాను.

నేను లేచేసరికి మా తమ్ముడు "అన్నయ్యా నీకోసం ఎవరో వచ్చారు ప్రొద్దున్న ఎనిమిదింటికి—" అన్నాడు. (మా తమ్ముడికి మొన్న మార్చిలో బి. యస్ సి. అయిందగ్గరనుంచి రోజూ తెల్లారకట్టే లేచికూర్చోటం అలవాటయింది. విధవ అల్పనిద్ర, వీడూనూ!)

"ఎవర్రా వచ్చింది?" అన్నాను కొంత ఆత్రుతతో.

"ఏమో? ఎర్రగా పొడుగా ఉన్నాడు సిల్కుపంచె, లాల్చీ వేసుకుని."

"ఏమి తెలివితేటల్రా? వచ్చినవాడి పేరు కనుక్కో లేవూ?"

"అదికాదు, నేను చదువుకుంటున్నాను. 'మా అన్నయ్య నిద్ర పోతున్నా' డని చెప్పేను. పరలేండి మళ్ళావస్తాను, అని వెళ్ళి పోయాడు."

"ఓరి యూస్‌లెస్ ఫెలో, ఆదివారం నా కోసం ఫ్రెండ్స్ వస్తారని ఎరుగుదువు గదా. కూర్చోండి అని చెప్పడం పోయింది, పేరు గూడా కనుక్కోకుండా ఏం చదువురా నువ్వు. అందుకే బి.యస్‌సి...." అని కేకలేశాను.

"పోనీ రామమోహన్‌రావా, ఏకాంబరం గారా, రామచంద్రరావా, శ్రీరామమూర్తి గారా, జగన్‌మోహన్ రావా?" అని ఉండబట్టలేక అడిగేను, పోల్చుకోగలదేమోనని.

"ఇవెవ్వరూ కాదన్నయ్యా," అని నసిగేను అక్కడనుంచి కదులుతూ.

నాకు కోపం ముంచుకొచ్చింది. లేకపోతే ఏమిటి? ఇంటికెవరైనా వస్తే పేరుకనుక్కో వద్దూ. ఆదివారం అంటే పదిమంది మిత్రులమూకలసి మ్యాట్నీకి వెళ్ళడం, లేక పేకాటలాడటం యిత్యాదు లెన్నో ఉంటాయి. అందుకనే ఆదివారం మిత్రులు వస్తారని నాదాపు తొమ్మిది గంటల దాకా యింటినుంచి కదలను. జీతం రాళ్ళు యింకో నాలుగు ఎక్కువొస్తాయని యీ మధ్యనే డిపార్టుమెంట్ ఛేంజ్ చేశానుగాని పూర్వాశ్రమంలో కాలేజీ అధ్యాపకత్వం నాలుగేళ్ళు వెలగబెట్టేను. అప్పుడు ఏర్పడ్డ సజాతీయస్నేహితులే యిప్పటికీ ఆదివారం వచ్చిందంటే సాధారణంగా మా యింటికొస్తుంటారు. అటువంటప్పుడు వచ్చిన వాణ్ణి కూర్చోమనకుండా, పేరైనా కనుక్కోకుండా పంపెయ్యటమేమిటి? మర్యాదేనా అంట! మా తమ్ముడు చేసిన యీ పనికి ఒక్కింత తర్జనభర్జన చేసినందుకు అప్పుడే పావుగంట అయిపోయింది.

గబగబా కాలకృత్యాలు పూర్తిచేసుకుని సుబ్రావ్ హోటల్లో ఇడ్లీ ఎక్కడైపోతుందో నని డ్రస్ చేసుకుని హోటల్‌మీదికి వెళ్ళాను. నేను వెళ్ళేటప్పటికి, ఖర్మగతి ఒక్క స్నేహితుడూ కనిపించలేదా హోటలు ముందు, ఒంటిగా వెళ్ళి కాఫీ గట్టా ముచ్చటించి, పేపరుకొని చంక జేసుకుని, అటునుంచి మార్కెట్ కెళ్ళి కూరలు ఒకవారానికి పట్టించి నెమ్మదిగా యిల్లు చేరుకున్నాను ఆ వేళ్టికి మ్యాట్నీకి వెళ్ళేందుకు తోడు లేకపోయిన కారణంగా.

ఇంటికొచ్చి కూరల సంచీ దించుతోంటే "అన్నయ్యా ఆ ప్రొద్దున్నొచ్చినాయనే మళ్ళా యిందాక వచ్చాడు నువ్వు బజారు కెళ్ళిన ఓ పదినిమిషాలకి - యీ సారి పేరు కనుక్కున్నానులే. వీరయ్యట." అని చెప్పేడు.

"వీరయ్యొచ్చాడా?" అని నేనడిగేను వాడోకమూల ఆ విషయం చెపుతున్నా.

"అవును వీరయ్యే, ఒక అయిదునిముషాలు నీకోసం చూశాడు. చూసి 'ఓ అరగంటలో మళ్ళొవస్తాను, మీ అన్నయ్యొస్తే ఉండమనండి, నాకొక్క పనుంది" అని చెప్పి వెళ్ళేడు" అన్నాడు తమ్ముడు.

వీరయ్యొచ్చాడట్రా? దొచ్చాం! ఇవాళెందుకొచ్చేడు వీడు? వచ్చినా ఏంపనిమీద వచ్చుంటాడు? ఇంకేం, ఆదివారం పిచ్చి పట్టేడన్నమాటే. కనీసం చిక్కులైనా పెడాడు. ఆ తప్పణానికి నన్ను రెండు సార్లు యిరుకున బెట్టేడు వెనకోసారి. ఎందుకొచ్చేడబ్బా? నాకు యిదివరలో యివ్వాల్సిన యాభైరూపాయల బాకీ తీర్చుదామని డబ్బు పట్టుకొచ్చి ఉంటాడా? అబ్బే! ఛీ! అలాంటి సదుద్దేశాలు వాడికి పుట్టనే పుట్టవు. అసలు తట్టవు. ఒకసారి అవై రూపాయలు తీసుకుని వచ్చేచెడి రెండేళ్ళయిన తరువాత "ఒరే రఘూ ఏమనుకోకు నా పరిస్థితి యిప్పుడు నీకుడబ్బు సర్దుబాటుచేసే స్థితిలో లేదు. యీ రిస్టువాచీతీసుకో" అని యిచ్చి పోయాడు. ఎలా తీసుకోనూ? వీరయ్య నాక్లాసుమేటుకొన్నాళ్ళు. తరవాత స్నేహితుడు. అప్పటికేం తట్టిందో ఇప్పటికి నాకు బాగా జ్ఞాపకం లేదు. తీసుకున్నాను. మరునాడు పదిమందిలోకి వెళ్ళి "రఘురాం, వందరూపాయలు చేసే నా రిస్టువాచీని అరవై రూపాయలకు బిగబెట్టుకున్నాడు" అన్నాట్ట.

నా తల ప్రాణం తోకకొచ్చింది అది అబ్బ! మని చెప్పడానికి ఇప్పుడెందుకొచ్చినట్టు? ఏమీ పాలుపోలేదు, అన్నట్లు మర్చిపోయాను మా వీరయ్య సంగతి మీకు చెప్పడం కాసిడే యీ కథంతా. అందుకని వీరయ్య విషయం ఉన్నదున్నట్లు చెప్పి ఊరుకుంటాను.


'వీరయ్య' అనేది బారసాల నాడు బియ్యంలో చెక్కబడ్డ పేరు. ఫాషన్ కోసం వీరేశ్వరరావు అని తను పెద్దయ్యాక మలుచుకున్నాడు. మా మిత్రుల్లో కొందరు 'వ, బ. యొరభేదః' అన్న వ్యాకరణసూత్రం తెలియటంవల్ల నైతేనేమి, లేక యిప్పుడున్న పేరెందు. వీరయ్యకి సరిపోయే సార్థకనామం. ఒకటే పలికి పెడదామనే సదుద్దేశంతో నైతేనేమి వీరేశ్వరరావుని బీరేశ్వరరావు చేశారు. ఉత్త బీరేశ్వరరావు గాదుట. నేతి బీరేశ్వరరావుట. అంటే నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉందో వీరయ్యలో అంత నిజాయితీ ఉంటుంది. నిద్దలో లేపి పలకరించినా నిజం చెప్పలేని వాడు. తివాణీలో మోసం కలుపుకుతిని పెంచిన శరీరం అతనిది చేసేది ఒక ఉద్యోగం కాదు. స్త్రీలకి ఏజన్సీ ఉంది. లాటరీ టిక్కెట్లు అమ్ముతూంటాడు. మనిషి నెత్తిన టోపీ యిట్టే పెట్టేస్తాడు. తన స్వార్థం కోసం ఏపని చెయ్యడానికైనా సరే సిద్ధం. దానివల్ల తనతోటివాడు, బంధువైనా ఆప్త మిత్రుడైనా అన్యాయంగా నలిగిపోయినా సరే వెనుకాడేది లేదు. వీడికి నాకూ మిత్రులైన శంభుదాసు, వైకుంఠాలకి వీడి వ్యయం బాగా తెలిసొచ్చింది. వీరయ్య నడిచివెళ్తుంటేనే యివాళ ఎవడో విడివల కుబరం అవుతాడనే లెఖ్ఖలో ఉంటుంది. సరేయివాళ నిక్షేపంలాంటి ఆదివారంపూట మాయింటికొచ్చేడన్నమాట. ఈ మధ్య మేం కలుసుకుని చాల రోజులయింది. వీరయ్య యీ విధంగా కొత్త క్రింద గోతులు త్రవ్వుతూండబట్టే మా మిత్రబృందమంతా విజ్ఞి విసర్జించి చాల రోజులయింది,

ఇలా అనుకుంటూ వెచిస్తున్నాను, వీరయ్య మా వీధితలుపు తోసుకుని మాయింటికి మళ్లా వచ్చేడు.

"హల్లో వీరయ్యా కమాన్...ఏమిటోయ్ యీ మధ్య కనపడ్డం లేదు...కులాసాయేనా ఏమిటి విశేషాలు...దాఁ...ఈ కుర్చీలో కూర్చో...అఁ..." అన్నాను.

వీరయ్య కుర్చీలో కూర్చుంటూనే "అదేమిటిరా అటా అంటావు? యిరవై రోజులేగా అయింది, కలుసుకుని. పనున్నాదోయ్. అయినా అసలు ఒకళ్లనొకళ్లు చూడకుండా మనమెటా ఉంటామేమిటి?" అన్నాడు 'నే వస్తానే పోయే వాణ్ణి కాదురా నాయినా' అనే లెఖ్ఖలో.

నేనేమీ మాట్లాడలేదు. వీరయ్యే అందుకున్నాడు:



ధనుర్మాసపు మరంకధారి

—ఫొటో: ఎస్. గిరిధర్.]

"ఒరేయ్, రఘూ! నీతో పనొచ్చిందిరా నేనిది మూడోసారి రావటం. నువ్వు లేవలేదనీ ఒకసారి. రోడ్డుమీదకెళ్ళేవనీ మరోసారి చెప్పేరు. చూడు మనస్సులోని ఆదుర్దా మనిషిని నిలవనియ్యదు సుమా. కాలికి బలపం కట్టుకుని తిరగాల్సి వచ్చింది."

మొదలెట్టేడు. 'ఆదుర్దా, అత్యవసరంగా యిప్పుడు...ప్రాణమ్మీదికి,' అనే పదాలు వీడి నోట్లోంచి దిగుబడి అయేటట్లు మరొకడికి రావు. ఇంటికొచ్చి అలా అంటూన్న వాడిని ప్రశ్న వేయకుండా ఎలా ఊరుకునేది.

"ఏమొచ్చిందిప్పుడు ఆదుర్దా?" అని అన్నాను ఏదో తెచ్చి పెడ్తాడు అనుకొని.

"మా ఆవిడ జనరల్ హాస్పిటల్లో నీళ్ళాడింది. మొగపిల్లాడు——".

"వెరిగుడ్, వెరిగుడ్, అదాకథ-తల్లీపిల్లా, సారీ పిల్లాడు క్షేమమేనా?" అన్నాను.

"అదిగోవూ! ఖర్మ! ఆ అదృష్టం అందరికీ ఉండొద్దూ. దానికి చాలా సీరియస్ గా ఉంది. ధనుర్వాతంట. ఈ జబ్బుకు వాడేటందుకు కావాల్సిన మందులు యిప్పుడు హాస్పిటల్లో లేవుట. బజారుకెళ్ళి మందులు కొనుక్కోవాలి. "అవి వాడితే వెంటనే తగ్గిపోతుంది. మరేం ప్రమాదం లేదుగాని, ముందువెళ్లి మందులు పట్రండి ఏం ఫరవాలేదు," అని నన్ను తొందరపెట్టింది లేడీ డాక్టరు ఇప్పుడు చేతిలో కానీ లేదు. నిన్ననే మా బావమరిది ఎంతో అవసరముండి వచ్చి అడిగితే చేతులో ఉన్న పదిరూపాయలు యిచ్చిపంపేను...ఇప్పుడు నీ దగ్గర ఓ ముప్ఫై రూపాయలు ఉంటే యివ్వు—తలతాకట్టు పెట్టి అయినా నీకు ఆ డబ్బు తిరిగి రేపటిలోగా యిచ్చుకుంటాను. నువ్వలాగైనా నా ఆడదాని ప్రాణాలు కాపాడాలి. నన్నీ ఒక్కసారికీ నమ్ము," అని అతిదీనంగా ప్రాధేయపడాడు.

★ మోసం గెలిచింది ★

నేను ఆలోచనలో పడ్డాను. పైకిమాత్రం వెంటనే ఊ...అనిగాని అహా...అనిగాని అనలేదు. ఆలోచిస్తున్నాను. వాడిమీద నుంచి దృష్టిని ప్రక్కకు జరిపి, పెదిమలు తడుపుతున్నానుగానీ ఏ నిర్ణయమూ బయట పడలేదు.

ఈ వీరయ్య ఎప్పుడు అవసరమొచ్చినా యింత ఉద్ధృతంగానే మాట్లాడుతాడు. వీడికి పరిస్థితులు ఎప్పుడొచ్చినా యిలా ముంచుకునే వస్తాయి. అదివాడి ఖర్మం కాదు. ఇతరుల వాడి ఖర్మం. వాడిమాట కాదన్నామా అంటే మనం జాలి, దయ, దాక్షిణ్యంలేని రాతిగుండె వాళ్ళమని నిరూపణ చేసికోవటమే. వాడందుకే డబ్బున్న వాళ్ళనిగాని పట్టడుట. వీడి తరహా నాకు క్రొత్తదిగాదు. నేనింతవరకు వీడిచేత మోస పోకుండా ఉండలేదు. ఏమిటి చెప్పడం వీడికి! కానీ వీడు చెప్పిన విషయం ఆలోచిస్తే—తన పెళ్ళాం నీళ్ళాడింది అని చెప్పేడంటే అసలు వీడికి పెళ్ళియిందా అని ప్రశ్న వేసుకోవడంలో ఆశ్చర్యమేమీ లేదు. కాని వీడికి పెళ్ళి అయిన విషయం నాకు తెలుసును. కనుక పెళ్ళాంనిండు కడుపుతోందా? కానీ కడుపుతోవున్నా తొమ్మిది నెలలూ నిండేయా. నిండినా యివాళే నీళ్ళాడిందా? అందులోను ధనుర్వాతం రావడానికి ఆమేమీ రోగిష్ఠిమారిది కాదే అన్న ప్రశ్నలు విధిగా వేసుకోవలసి వచ్చింది. కాని వీడు చెప్పింది నిజమా, అబద్ధమా అని వీణ్ణి అడగదల్చుకోలేదు. ఇస్తే యిద్దాం, లేకపోతే మానాం అనే అనుకున్నాను. వీడు చెప్పినదంతా బూటకం. పచ్చి అబద్ధం. ఇంతా చేస్తే ఏమీ ఉండదక్కడ. కాకపోతే ఏ జబ్బో చేసి ఆవిడ తీసుకుంటూండవచ్చు. అని అనుమానపడ్డాను. నేనూహించిన దానికి విరుద్ధంగా, వీరయ్య తన జీవితంలో చెప్పిన సత్యం ఇదొక్కటే కావచ్చునని శంక కూడా ఏర్పడకపోలేదు. ముప్ఫై రూపాయలు యివ్వటమనేది పెద్దలెఖలోనిది కాకపోయినా, వీరయ్యకి యివ్వవలసి వచ్చేటప్పటికి మనస్సు వెనుకాడుతోంది. ఇవ్వదలుచుకోలేదు. ఇప్పటికి నాకు యాభై రూపాయలు బాకీ. అవి వీరయ్య తిరిగి యిస్తాడనే ఆశ నాకు ఉండడానికి వీలేదు. ఈ ముప్ఫై కూడా ఖాళీ. చూస్తూ చూస్తూ ముప్పది రూపాయలు (కష్టార్జితం) గంగపాలు చెయ్యాలంటే మనసొప్ప లేదు. వీడికి అప్పియ్యడమంటే లాటరీలో డబ్బుపెట్టినట్లే. తొంభైతొమ్మిది కేసులు ఫేలవుతాయి. అయితే గియితే ఒక్కటి గిట్టుబాటవుతుంది. కొంపదీసి యిప్పుడు తీసికొన్న డబ్బే తిరిగి యిచ్చేస్తాడేమో చెప్పలేం. మరెంతగానో నచ్చచెపుతున్నాడు మానవుడు. వీరయ్యా నువ్వు చెప్పినదంతా నిజమేనా అని అడిగి అతని ముఖంలో నెత్తురు చుక్క కూడా లేకుండా చేసి ఎంతమాటన్నావురా రఘూ! అని తిరిగి అనిపించుకునేకన్నా యీ ఒక్క ముప్ఫైరూపాయలలో మనం మునిగేదేమీ లేదనుకుని డబ్బులిచ్చి పంపించడమే మంచిదనిపించింది. కాని ఒక ప్రాణాన్ని కాపాడేనే అనే సంతోషం నాకు దక్కనీడు వీడు.

ఈ ఆలోచనలో కొట్టుకుంటూ నేను చాలా జాగు చేశానేమో—వీరయ్యే అడ్డొచ్చి "ఏమిటి ఆలోచిస్తున్నావు? త్వరగా నన్ను పంపెయ్యవా" అన్నాడు. దాంతో వీరయ్యమీద నాకే మాత్రం సుహృద్భావం కలుగకపోయినా ఒకవేళ వీడు చెప్పింది నిజమేనేమోనన్న విషయం మళ్ళీ తట్టడంవల్ల ఆ యిల్లాలిబాధ కొంత ఊహించడం జరిగింది. "వస్తానుండు" అని చెప్పి లోపలికొచ్చేను. మా అమ్మగారిని పిలిచి యీ విషయం పూర్తిగా చెప్పేను, ముప్ఫైరూపాయలు యివ్వమనేది వద్దనేది నిర్ణయించేసి చెప్పమని, ఆమెకి హృదయమంతా ఒక్కసారి కరిగిపోయి ఎక్కడలేని జాలి పొంగుకొచ్చి "అయ్యొ, అయ్యొ, అదేమిటిరా యింకా సంకోచిస్తున్నావా? ముందు ముప్పది రూపాయలు యిచ్చి పంపించు వెధవడబ్బు కట్టుకు పోతామా ఏమిటి! మన ప్రాణం ఒకటి యింకోళ్ళ ప్రాణం ఒకటీనా" అని కసిరికొట్టింది. వెంటనే నేను వీరయ్య యొక్క నిజాయితీ, యోగ్యతలు చెప్పేశాను, మరి యిప్పుడేం చెపుతావని ఆమెని ప్రశ్నిస్తూన్నట్లు. మా అమ్మగారు నిదానంగా యీ విషయం యొక్క ఉత్తరార్ధాన్ని గురించి కొంతవరకు ఆలోచించడానికి ప్రయత్నించినా ఆమెకు వీరయ్య యొక్క సాహసం అర్థంకాకుండా ఉంది. అతను యింత అబద్ధం ఆడుతాడనే విషయం ఆమె నమ్మలేదు.

"అలా అయితే ఆపాపం అతన్నే కొడుతుంది, యిచ్చెసెయ్ పైకం" అన్నది. కానీ పెద్దది ఆమెకెందుకు తోచిందో తోచింది, అనుకుని నేను యిచ్చేందుకే మ్రొగ్గేను.

మనీపర్సులో ఉన్న మూడు పదులూ తీసి వేరే ఏవిధంగాను అనుమాన, సంకోచాలు లేకుండా అతని చేతిలోపెట్టి ముందు మీ ఆవిడ సంగతి చూడు" అని అతని అవసరానికి ఆదుకున్నాను. వేరే నేనేమీ మాట్లాడలేదు. వీరయ్య కొంతవరకు చిరునవ్వు తెచ్చిపెట్టుకుని, "వస్తాన్రా" అని గబగబా వెళ్ళిపోయాడు.

వీరయ్య వెళ్ళాక నేను తిరిగి ఆలోచనలో పడ్డాను. ఇంతవరకు ఇవాళ జరిగినంత తీవ్రమైన సంఘటన ఇదివరకెన్నడూ జరగకపోవడంవల్ల నాకు కొంత ఆశ్చర్యం వేసింది. ఈ ఆదివారంపూట, ప్రొద్దున్నే ఎవరిమొహం చూశానో ముప్ఫై రూపాయలు దండుగయ్యాయని బహుశ్రద్ధగా బాధపడ్డాను. వీరయ్యకొచ్చిన కష్టం నేను కళ్ళారా చూసి ఉంటే ఏవిధమైన బాధపడడానికి అవకాశం ఉండేదికాదు. పైగా తీసుకున్న డబ్బు రేపటిలోగా యిస్తానంటాడు. ఉంది. అలాంటి మాట ఇంతవరకు నిలబెట్టలేదు. కనక, దాన్నిబట్టి అయినా వీడు చెప్పిందంతా ఉత్త బాష్ అవడానికి సందేహంలేదు. ఈ ఆదివారం రోజు ఏమిటి నాకీ పితలాటకం అని విసుక్కున్నాను. ఇలా ఆలోచిస్తూ కూర్చుంటే ఈ నిజానిజాల తర్జన భర్జనకి అంతుండదు. వీరయ్య పెళ్ళాం నీళ్ళాడే ఉంటుంది. అంతగా ఇది అబద్ధమైతే ఇక జన్మజన్మలకీ వీరయ్యకి కానీకూడా ఇవ్వకుండా వుంటాను. లేకపోతే ఎంత అవసరమైతేనేమి ఇలాంటి

అమృతానికి పాల్పడతాడా విడు? దాస్తే దాగుతుందా ఏమిటి? నాది కాస్త జాలిగుండె. అందులో నేనూ వీరయ్యా కలిసి నాలుగు సంవత్సరాలు హైస్కూల్లో చదువుకున్నాం. మా స్నేహం ఏరా అంటే ఏరా వరకు వచ్చింది. అలాంటివాడు 'నా ప్రాణంమీదికొచ్చిందిరా మహాప్రభో!' అంటుంటే కాదనలేకపోయాను. సరే అయిపోయిందేదో అయిపోయింది. నిజంగా వీరయ్య భార్య గనక జబ్బుపడి వుండి నా డబ్బు ఆమె వైద్యానికి సద్వినియోగపడితే నాకంతకంటే కావలసిందిలేదు. లేదా సరేసరి, తిరువాతి ఏం జరుగుతుందో నే నెరుగుదును. దానికి సిద్ధపడతాను.

మధ్యాహ్నందాకా గడిచింది చాల చప్పగా. మామూలుగా ఆదివారం మధ్యాహ్నం, కాలక్షేపానికి పేకాటకొచ్చే శంభుదాసు, వసంతం కూడా రాలేదు. వేరే ప్రోగ్రాములు లేకపోవటంవల్ల ఏదైనా నవలతీసి చదువుదామని బుద్ధిపుట్టింది. శరత్ శేష ప్రశ్న తీసి చదవటం మొదలుపెట్టేను. మొదట్లో కొంచెం విసుగు కలిగించినా పోనుపోను చాలా బాగుంది. కమల పాత్ర ఎంతో ఆకర్షించింది. ఒక్క బిగువున మధ్యాహ్నం రెండు గంటలకి కూర్చున్నవాడిని సాయంత్రం ఆరుగంటలదాకా చదువుతూ వచ్చేను. తరువాతి కథ వచ్చే ఆదివారం చదువుదామని పుస్తకం మూసి లేవబోయాను. ఇంతిలో వీధితలుపు ఎవరో తట్టేరు.

"ఎవరూ?" అంటూనే తలుపు తీసి చూద్దునుగదా-వీరయ్య.

"ఏరా వీరయ్యా ఎలాఉంది మీ ఆవిడకి? తల్లీ, పిల్లాడు క్షేమమేనా? మందుకొని సరిగ్గా టైముకందుకున్నావా?" అని ప్రశ్నలు వేస్తూండగానే ఇద్దరం కలసి హాలోకి నడిచి అక్కడున్న కుర్చీల్లో కూర్చున్నాము. ఇహ వీరయ్య-

"ఆఁ అంతా కులాసా, దానికే జబ్బాలేదిప్పుడు. అంతా తగిపోయింది. అంతా క్షేమం. మొత్తంమీద నువ్వు నా మాట నిలబెట్టి నా పరువు దక్కించేవు నీ మేలు మర్చిపోలేను," అంటూ జేబులో చేతులు పెట్టుకున్నాడు.

"ఆఁ దాందేముంది. కష్టాలొచ్చినప్పుడు ఆదుకోకపోతే యిక బంధువులనీ, స్నేహితులనీ బ్రతికుండి ఏం ప్రయోజనం?" అన్నాను.

వీరయ్య తన జేబులోంచి మూడు పది రూపాయల నోట్లు తీసి నా చేతికిస్తూ- "ఇదిగో నీ పైకం, నేను రేపటిలోగా నే తెచ్చి యిస్తానంటే నీవు నా మాట నమ్మి ఉండవుగదూ! ఏం చెయ్యను చెప్పు. అసలు బాగా ఉన్నవాడిని కొకపోతిని, అన్న ప్రకారం సమయానికి అందించడానికి... నాకో ఆయన యివాళో రేపో యిస్తానని ప్రామిస్ చేశాడు. కాని సమయానికందదేమోనని నిన్ను ముందు అడిగేను. నువ్వు సమయానికి యిచ్చేవు. ఉపయోగించుకున్నాను. ఆ పెద్దమనిషి యిందాకనే మా యింటికొచ్చి నాకు ప్రామిస్ చేసిన ముప్ఫై రూపాయలు యిచ్చివెళ్లేడు. పని అయిపోయిందిగా. వెంటనే నీ డబ్బు నీకిచ్చి అన్న మాట నిలబెట్టుకుందామని పట్టుకొచ్చేను ఊఁ...తీసుకో..." అన్నాడు.



రైనా శిరస్సు
—ఫొటో: ఎస్. రామస్వామి.]

"అరె నీ వెర్రి బంగారంగానూ! ఇంత తొందరేమొచ్చిందిరా? రేపంటే రేపే యివ్వాలా? పరిస్థితి నెమ్మదిగా కుదుటబడిన తిరువాతి యిస్తే పోదూ! మళ్ళీ ఏమవసరమొస్తుందో ఏమో ఉంచుకోలేకపోయావా!" అన్నాను కాని—

"అబ్బే, యింకేం రాదులేరా...తీసుకో చెప్తా......" అని వీరయ్య బలవంతంమీద యిచ్చినమీదట తీసుకోక తప్పిందికాదు. మూడుపదులూ తీసుకున్నాను, నెమ్మదిగా.

"మరి నే వెళ్ళొస్తా, నాకు పనుంది..." అని వీరయ్య వెళ్లిపోతోంటే "ఆగవోయ్" అని బలవంతంచేసి ఉండమనలేకపోయాను. వాడిప్పుడేదో హడావిడిలో ఉన్నాడు, పెళ్ళాం ఆరోగ్యం విషయంలో అని. అటు గడపదాటి వీరయ్య వెళ్ళిపోయాడో లేదో నేను పుట్టెడు ఆశ్చర్యంలో దిగబడిపోయి, పడకకుర్చీలో కూలబడ్డాను. వీరయ్య నా డబ్బు పట్టుకొచ్చియిచ్చిపోయింది అన్నంత అనుమానంలో పడి కొట్టుకున్నాను...... వీరయ్య యిలా చేస్తాడని నేననుకోలేదు. వీరయ్య చెయ్యాల్సిన పనిగాదిది. కాని చేశాడు. అంతమాత్రానవీరయ్యమీద ఇప్పటిదాకా ఉన్న అభిప్రాయాన్ని మార్చుకోలేకపోయాను. వీరయ్య పూర్తిగా మారిపోయాడు. పక్కా నిజాయితీపరుడు, అబద్ధమాడడు. అన్న మాట చెల్లిస్తాడని చెప్పుకోవటం మహా పెద రిస్కే. బోలెడన్ని వెధవ పనులు చేసినవాడు ఎప్పుడో ఒక్క మంచి పని చేశాడంటే లెక్కేమిటి. రేపు మళ్లా వినే పదిమందిలో అనొచ్చు "ప్రొద్దున్నే డబ్బప్పిచ్చి సాయంత్రానికి తిరిగి తెచ్చిమ్మన్నాడా రఘురాం," అని.

నోట్లు మూడు బాగా పరికించి చూశాను. బాగానే ఉన్నాయి; అచ్చం పది రూపాయల నోట్లలాగా. కొంపదీసి మనవాడు కరెన్సీ నోట్లు ముద్ర వేయించడం లేదుగదా అనుకుని నోట్లు బాగా పరిశీలించి అన్నిలక్షణాలు చూసినా నాకేమీ లోటు కనపడటంలేదు. వీరయ్య అంతమాత్రపువాడే కూడా. నిక్షేపం లాంటి

(45-వ పేజీ చూడండి)

ఆంతర్యం - అభిమానం

కొద్దిగా డబ్బు అవసరం వచ్చింది. పోస్టాఫీసు సేవింగ్సులో వందో వంద యాభైయో డబ్బువుంది. ఆ డబ్బు తీసుకుని వచ్చి మందులు నేనే కొనుక్కుని వచ్చి ట్రీట్ మెంటు ఆరంభిస్తే యీ కేసు తప్పక విజయవంతంగా నెరవేరుతుందని మనసుకి చెప్పుకున్నాను. ఊళ్ళో నాకట్టే మంచి పేరుపడలేదు. నెలరోజులయినా ఒక్క కేసు కూడా రాలేదు. ఓ రకమైన విష ప్రచారం కూడా నామీద సాగుతున్నట్టు కర్ణాకర్ణిగా నాకు చేరింది. నేనేం చెయ్యగలను! చిన్న ఊరాయె. ఏరికోరి యీ పల్లెలాంటి పటణములో ప్రాక్టీసు చేదామని వచ్చాను. పట్నాల్లో కిక్కిరిసి పోయి గవర్నమెంటు వారి ఆస్పత్రులకు తోడుగా యెందరో ప్రైవేటు డాక్టర్లున్నారాయె. అదీకాక పల్లెటూళ్ళో ప్రశాంతంగా జీవించవచ్చునుగదా అని ఆలోచన చేసుకున్నాను.

ఇప్పుడు నేను డబ్బు తెచ్చుకోవాలంటే జిల్లా కేంద్రానికి పోవాలన్న మాట. ఆ ముసలాడు డబ్బు కలవాడేనట. బ్రతుకుదామని వుద్దేశం లేనివాడట. ఎందుకంటే బాధతో బ్రతకలేక అయివుండవచ్చు. గుండెల్లో విపరీతమైన నొప్పి వస్తుంటుందని చెప్పాడు. "నేను యెందరిదగ్గరో వైద్యం చేయించుకున్నాను. ఏ మాత్రమూ లాభం లేకపోగా బ్రతక్కుండానూ చావకుండానూ చేశారు. బాగా బ్రతక గలిగితే కొంతడబ్బు ఇస్తాను. దానికే రావాలిగాని చచ్చిపోతే యేమీ యిచ్చేదే వుండదుగదా" అన్నాడు ముసలాడు. నేను జాగ్రత్తగా పరీక్షించి స్వంత ఖర్చుతో అతడికి ట్రీట్ మెంటు యిచ్చేందుకు నిశ్చయించుకున్నాను.

ప్రొద్దున్నే బస్సుయెక్కి పదిన్నరకల్లా జిల్లా కేంద్రాన్ని చేరుకున్నాను. హోటలులో భోజనంచేసి పోస్టాఫీసు చేరుకునేసరికి పదకొండున్నర అయింది.

అప్పటికే పెద్ద క్యూ వుంది కౌంటరు దగ్గర. నేను విసుక్కుంటూ అక్కడే ఒక బల్లమీద కూలబడ్డాను. నేను తీసుకుంటున్న కేసు గురించే నా ఆలోచనలన్నీ నిండి వున్నాయి. ఈ కేసు సఫలమైతే నా మనస్సుకెంత శాంతిదొరికి నాకు ధృతి యేర్పడు

ఎ. రమాపతిరావు

తుంది. ఆ పల్లె ప్రజల వింత మనస్తత్వం గురించి నాకు విచిత్రమైన ఆలోచనలు వచ్చినై. వాళ్ళను గురించ జాలి పడటంకన్న నేనేం చేయగలను. ఇంతకూ నాకు పెళ్ళి పెటాకులు కాలేదన్న సంగతి వాళ్ళకెలాగో తెలిసింది. అప్పటినుంచీ వొక ప్రచారం సాగింది. ముప్ఫయ్యేళ్ళు పైబడ్డ ఇతనికి ఇంత వరకూ పెండ్లెందుకు కాలేదు. ఇలాటి పల్లెకు యెందుకు వచ్చాడు? ఏదో కథ వుండి వుంటుంది. దీనికితోడు ఆ వూళ్ళో నేటివ్ డాక్టర్ శరభాచారి "అతడి సంగతి నాకు బాగా తెలుసు. కాలేజీలో గోల చేసితే ఒక సంవత్సరంపాటు ఇంటికి పొమ్మన్నారు. ఇంతకూ అతని ప్రవర్తన మంచిదిగాదనే కాలేజీ అధికారులు అలా చేశారట. బుజావంతలేని వాడు" అని అక్కడక్కడా చెపుతూ వచ్చాడట. పాపం, అతనిభయం అతనిది. కేవలం భగవంతుడిమీద భారంవేసి, ఆయుష్షు లేకపోవటం, ఋణం తీరిపోవటంలాటి మాటలు తరచు ఉపయోగిస్తూ వైద్యంచేసే అతడు నన్ను చూసి ఈర్ష్యా, అసూయా, క్రోధం లాంటివి పెంచుకోవటంలో ఆశ్చర్యం ఏమీ లేదు. కాని ప్రచారంవలన ఒక్కొక్కసారి యెంత విషపరిణామాలు ఉత్పన్నమవుతాయో, ఆట్టే సంస్కారంలేని అతడు వూహించలేకపోయాడు. నిజంగా అతడెవరో నాకు తెలియదు. అటువంటిది నాగురించి, నా నైతిక విలువలగురించీ అతడుచేసే ప్రచారం నన్ను పూర్తిగా క్రుంగతీసిందనే చెప్పాలి. జీవితంలో యెన్నోరకాల అపజయంపొంది, ఆత్మవిశ్వాసం కోల్పోయి, వంచితుడనై, ప్రపంచంమీద కసి కొద్ది సర్వనాశనమై, కొత్తను తోడుక్కుంటున్న నాటివలతను చేరుపురుషులా శరభాచారి తారసపడ్డాడు. నిజమే నైతికవిలువలను కోల్పోయాను. విచ్చలవిడిగా సంచరించాను. అందుకే అనుభవాల అగ్నిగుండంలో అగ్నిపరీక్షకు నిలబడి పరిశుద్ధుడనై క్రొత్తచోట బ్రతుకు చిగురించుకోవాలని వచ్చాను. కాని చిత్రమైన ప్రపంచం నన్ను విచిత్రమైన పరిస్థితులలోకి యీడ్చుకొచ్చింది.

కౌంటర్ దగ్గర 'క్యూ' ఇంకా పెరిగిపోతున్నది. ఇలాఅయితే లాభం లేదని నేను వెళ్ళి క్యూలో నిలుచున్నాను. ఈ ఆఫీసుల్లో ఉద్యోగస్తులు యీ ప్రభుత్వం నాదనీ, యీ ప్రజలు నా వాళ్ళనీ, అంతరాంతరాలలో అభిమానపడి పని చెయ్యరు. అందువలనే నిత్య జీవితంలో సామాన్యుల కింత అసంతృప్తి; రోజురోజు సాంఘిక వ్యవస్థ దిగజారి పోవటం. పాపం వాళ్ళుమాత్రం యేం చేస్తారు! వాళ్ళకూ అసంతృప్తే నాయె. ఒకరోజుది కాదు, ఒక పూటది కాదు. అందువలన వాళ్ళు యేదో నిర్లిప్తతతో పనిచేసుకుంటూ పోతారు.

నా కళ్ళను నేను నమ్మలేక పోయాను. కలలాగావుంది. సిద్ధహస్తుడైన రచయిత వ్రాసిన కథ అనుకోనివిధంగా మలుపులు తిరుగుతుంటే పాఠకుడు యెలా ఆశ్చర్యపోతాడో అదేవిధంగా నేనూ ఆశ్చర్యం పొందాను. అయితే ఇంకా కొద్ది అనుమానంగానే వుంది. దూరాన వొక ఆడ గుమాస్తా కన్పించటమే యీ నా ఆశ్చర్యానికి కారణం. అయితే ఆమె స్త్రీ అయినందువల్ల కాదు నాకు ఆశ్చర్యం. అక్కడ ఆ

కుర్చీలో కూర్చుని తలవంచి పనిచేసుకుంటున్నది శ్యామల అని మనసు గట్టిగా నమ్ముతున్నది.

నా అనుమాన నివృత్తికోసం ఆమె తలయెత్తి చూస్తుందేమో నన్న ఆశతో ఆమె వేపే చూడసాగాను. ఆమె శ్యామలే అని నిర్ధారించుకోవాలని నా మనసులోని కోర్కె క్షణక్షణ ప్రవర్ధమాన మవుతున్నది. నేను ఒక్కొక్క అడుగే ముందుకు పోతున్నాను. కాని శ్యామల మాత్రం తలయెత్తి చూడలేదు. ఆమెను పిలుద్దామన్న వూహ నాలో జనించక పోలేదు, కాని ఆమె శ్యామల కాకపోతే—'క్షమించండి, మా శ్యామల అనుకున్నాను,' అనవచ్చును. కాని ఆమె ఏమనుకుంటుందో! వీళ్ళంతా యేమనుకుంటారో! అయినా ఆమెను పిలుద్దామన్న వూహ నాకే లజ్జాకరంగా తోచి వదిలేశాను.

నా మనస్సు ఆమె శ్యామలేఅని దృఢంగా నమ్ముతున్నది అసలు నేనింత వితర్కంలో పడి కొట్టుకునేవాణ్ణి కాను. కాని శ్యామలను చూసి నాలుగేళ్ళు కావస్తున్నది. ఆమె పెళ్లికి పోలేదు. కాని తరువాత రైల్లో ప్రయాణం చేస్తూ కలుసుకున్నాము. అప్పుడే శ్యామల తన భర్తనుకూడా నాకు పరిచయం చేసింది. ఆ నాడు నా గురదృష్టానికి నేను యెంతగానో చింతించాను. తరువాత కొన్ని విషాద సంఘటనలలో, నే నెరిగిన వాటన్నిటిలో అతి విచారకరమైంది శ్యామల భర్తను కోల్పోయి నిరాధార కావటం. చిన్నతనంనుంచీ కర్మ సిద్ధాంతంమీద నమ్మక మున్న నాకు శ్యామలను ఆనాడు చేసుకోలేక పోవటానికిగల కారణం తెలిసింది ఆ రోజున. శ్యామలని యెంతో చిన్నతనం నుంచి నేను యెరుగుదును. శ్యామలని నేను పెళ్ళిచేసుకుంటానని అనుకునే కొంతమందితోపాటు నేనూ అనుకునేవాణ్ణి. కాని చిత్రంగా నేను శ్యామలను పెళ్ళి చేసుకోలేక పోయాను. ఆ రోజుల్లో యీరహస్యం గురించి ఆలోచించలేక యెంతో యిదయ్యే పోయేవాణ్ణి. కాని కొద్దిరోజుల తర్వాత తెలిసింది శ్యామలకే యిష్టంలేకపోయిందట. ఈ విషయం తెలిసిన రోజున శ్యామలని పెళ్ళిచేసుకోలేక పోయినందుకు పడిన బాధకంటే యెక్కువ బాధపడాను. అవాళ నా మనసుని నా ఆలోచనలతో దారుణంగా హింసించుకున్నాను. అవాళ నాకు గతం అవమానకరంగా, వర్తమానం అశాంతితో కూడుకున్నదిగా, భవిష్యత్తు ఆశాలేశము లేనిదిగా కన్పించింది.

నేను అలా చూస్తూనే ముందుకు జరుగుతున్నాను. గడియారంకేసి చూసుకున్నాను. మూడు నిమిషాలు, నాలుగు నిమిషాలకు ఒక మనిషి కౌంటరు దగ్గరనుంచి వెళ్ళిపోతున్నారు. ఇంకా నాముందు తొమ్మిదిమంది




కళాస్వాదన
—చిత్రం : రావాడ కృష్ణ.]

వున్నారు. అంటే దగిరదగిర ఇంకొ నలభై నిమిషాలు నేను క్యూలో వుండవలసివుంటుందన్నమాట. ఈ లోపునైనా ఆమె నాకేసి చూడవచ్చు. ఆమె శ్యామలేనని నేను నిర్ధారించుకోవచ్చు. కాని ఆమె నలభై నిమిషాలు గడచి నేను కౌంటర్ దగ్గరకు వచ్చేసరికి ఒక్కసారి కూడా తలయెత్తి చూడలేదు. పధ్నాలుగుసార్లు ఆవలించింది. మూడుసార్లు వొళ్ళు విరుచుకుంది రెండుసార్లు కళ్ళజోడు తుడుచుకొని కళ్ళు కూడా తుడుచుకుంది. పాపం—అంత కష్టపడుతూ యీ వుద్యోగం చేయకపోతే ఏమౌననుకున్నాను. నేను కౌంటర్ దగ్గరకు వచ్చి రెండుసార్లుదగ్గి సహజంకాని స్వరంతో ఆ కర్కని యేదో అడిగాను రూల్సు గురించి కావాలని. అప్పుడామె తలయెత్తి చూసింది. నా అనుమానం తీరిపోయింది. కాని ఆమె చాలా మామూలుగా తల దించుకొని తనపని తాను చూసుకోసాగింది. నాకు మరీ ఆశ్చర్యమయింది. ఆమె నన్ను గుర్తించలేదా—గుర్తించికూడ యిలా ప్రవర్తిస్తున్నదా—నేను వొకరకమయిన అసంతృప్తితో అలానే నిలుచుండిపోయాను. డబ్బు తీసుకున్నాను. బయటకు వచ్చాను. ఒంటిగంట పైనే అయింది. ఓ కర్క సిగరెట్ కాల్చుకుందామని కాబోలు బయటకు వచ్చాడు. అతణ్ని అడిగాను 'ఆ అమ్మాయి పేరేమి'టని. అతడు చెప్పాడు. "ఆమె యిప్పుడు బయటికి వస్తుందా?" అతడు నా వేపు అసహ్యంగా చూసి 'రాదు' అన్నాడు.

నేను మళ్ళీ లోపలికి వెళ్ళాను. ఆమె పాస్కులోని కాఫీ వంచుకుని తాగుతున్నది. ఈసారి నన్ను బాగానే చూసింది. కానీ నన్ను గుర్తించానన్న విషయం ఆమె బయట పడనియ్యలేదు. నాకు ఏం చెయ్యటానికీ తోచలేదు. ఇప్పుడు వెళ్ళి మందులు కొనుక్కుని మూడుగంటల బస్సులో వెళ్ళిపోవచ్చును. కాని నాకు శ్యామలతో యెలానైనా మాటాడాలని వుంది. ఒక బోసుజవానుని పిలిచి నా పేరూ ఊరూ వ్రాసి వోక చిన్నచీటిని ఆమెవద్దకు పంపించాను. దానికి వెనక ఆమె తను ఇంటిఅడ్రసు వ్రాసి ఐదు గంటలతరువాత ఇంటికిరమ్మని కోరింది. నేను తృప్తిపడి బజారువేపు వెళ్ళిపోయాను. ఆమె శ్యామలే!

మందులన్నీ కొనుక్కుని కాఫీ తాగేసరికి నాలుగు గంటలైంది. ఒకగంట అటూ ఇటూ తిరిగి రిక్షా మాటాడుకుని శ్యామల గారింటికి చేరుకున్నాను. శ్యామల అప్పుడే ఆఫీసునుంచి వచ్చింది కాబోలు నీరసంగా, వొళ్ళో పాపను కూచోబెట్టుకుని కుర్చీలో కూర్చునివుంది. నన్ను చూడగానే చిరునవ్వుతో ఆహ్వానించింది. నేను వెళ్ళి వేరే కుర్చీలో కూర్చున్నాను. ఇంట్లోంచి శ్యామల వాళ్ళఅమ్మ వచ్చి నన్ను చూసి

(47 వ పేజీ చూడుడు)



[ఆదిపర్వము — పంచమాశ్వాసము]

కృపాచార్యుల జన్మవృత్తాంతము

సీ. విను మయ్య గౌతముం డనఁ బ్రసిద్ధుం డైన, మునికి శరద్వంతుఁ డను మహాత్ముఁ
డురుతర తేజుఁ డై శరసమూహంబుతోఁ; నుదయించి వేదముల్ సదువ నొల్ల
కతిఘోర తపమున నతభూసురోత్తముల్, వేదముల్ సదువున ట్లాదరమున
సర్వాస్త్రవిదుఁడు ధనుర్వేద మొప్పంగఁ, బడసి మహానిష్ఠఁ గడఁగి తపము
ఆ. సేయుచున్న దివిజ నాయకుఁ డతిభీతి, నెఱిఁగి వానితపముఁ జెఱుపఁ బని చె
జాలజనయనఁ దరుణి జలపది యనియెడు, దానినదియు వచ్చె వానికడకు.
క. అమ్మదితఁ జూచి శామశ,రమ్ములచే విద్ధుఁ డై శరద్వంతుఁడు చి
త్తమ్మలరి మదనరాగర,సమ్మునఁ దన్నెఱుఁగకుండెఁ జంచలతనుఁ డై.
క. ఆతరుణీకటాక్షే,క్షణ, పాతము గౌతమున కపుడు పటుబాణధనుః
పాతముతోడన రేతః,పాతము గావించె రాగ పరవశుఁ డగుటన్.

వ. దాని నెఱింగి శరద్వంతుం డయ్యాశ్రమంబు విడిచి చని యొండుచోటం దపంబు సేయుచుండె నవ్వీర్యం బొక్క శరస్తంబంబున ద్వివిధం బయి పడిన నం దొక కొడుకునుం గూఁతురుం బుట్టి రంత శంతనుండు మృగయావినోదార్థం బరిగిన వాని సేనాచరుం డాశరస్తంబంబున నున్న కొడుకుం గూఁతుఁ దత్సమీపంబున నున్న శరచాపకృష్ణాజినంబులుం జూచి యివి యెవ్వేనియు నొక్క ధనుర్వేదవిదుం డయిన బ్రాహ్మణు నపత్యం బగునని శంతనునకుం జూపిన శంతనుండును వారలఁ జేకొని కృపాయత్తచిత్తుం డయి పెనుచుటం జేసి యయ్యిరువురుఁ గృపుఁడును గృపియు ననం బెరుఁగుచున్నంత.

క. చనుదెంచి శరద్వంతుం, డనవద్యుఁడు దనయపత్య మని వారిని శం
తనున కెఱిఁగించి కృపున,కత్యనుపము నుపనీతుఁ జేసె నధిక ప్రీతిన్.
శా. వేదంబుల్ సదివించె భూసురులతో విఖ్యాతి గా నాత్మసం
వేదిం జేసెఁ జతుర్విధం బగు ధనుర్వేదంబు నానాస్త్రవి
ద్యాదాక్షిణ్యముతోడఁ దాన కఱపెం దద్విత్తముల్ సూచి నం
వాదుల్ గాఁ దననందనుం గృపు శరద్వంతుం డుదాత్తాత్ముఁ డై.
వ. అట్టి కృపాచార్యు రావించి భీష్ముం డతిభక్తిం బూజించి వానితోడఁ దనమనుమల నందఱ విలువిద్యఁ గఱవం బంచిన.
క. సవిశేషముగ ధనుర్వే,దవిశారదు లైరి కడుఁ జితశ్రము లై పాం
డవధృతరాష్ట్రాత్మజయా,దవు లాదిగ రాజసుతులు తత్కృపశిక్షన్.

ద్రోణాచార్యుల జన్మవృత్తాంతము

వ. మఱియు వారల కాచార్యుం డైన ద్రోణు జన్మంబును వానిచరిత్రంబును జెప్పెద వినుమని జనమేజయునకు వైశంపాయనుం డిట్లనియె:

క. సద్వినుత చరిత్రుండు భ,రద్వాజుం డనుమునీశ్వ రప్రవరుఁడు గం
గాద్వారమునఁ దపంబు జ,గద్వంద్యుఁడు సేయుచుండె గతకల్మషుఁ డై.

సీ. అమ్ముని యొక్కనాఁ డభిషేచనార్థంబు, గంగకుఁ జని మున్న కరము వేడ్క
నందు జలక్రీడ లాడుచు నున్నయప్సరస ఘృతాచి యన్సదమలాంగి
పటుపవనాపేత పరిధాన యైన య య్యవసరంబునఁ జూచి యమ్మృగాక్షిఁ
గామించి యున్నఁ ద త్కామరాగంబున, యతిరేకమునఁ జేసి యాతుణంబు
తే. తనకు శుక్లపాతం బైన దానిఁ దెచ్చి, ద్రోణమున సంగ్రహించిన ద్రోణుఁ డనఁగఁ
బుట్టె శుక్రునంశంబునఁ, బుణ్యమూర్తి, ధర్మతత్త్వజ్ఞుఁ డా భరద్వాజమునికి.

వ. మఱియు ననంతరంబ భరద్వాజసఖుం డైన పృషతుం డను పాంచాలపతి మహాఘోరతపంబు సేయుచు నొక్కనాఁడు దనసమీపంబున వాసంతికాకుసుమాపచయవినోదంబున నున్న యప్సరస మేనక యనుదానిం జూచి మదనరాగంబున రేతస్స్కందం బయిన దానిం దనపాదంబునఁ బ్రచ్ఛాదించిన నందు ద్రుపదుం డను కొడుకు పురుదంశంబునఁ బుట్టిన వాని భరద్వాజాశ్రమంబునం బెట్టిచని పృషతుండు పాంచాలదేశంబున రాజ్యంబు చేయుచుండె ద్రుపదుండును ద్రోణుని తోడ నొక్కట వేదాధ్యయనంబు సేసి విలువిద్యయుం గఱచి యాపృషతు పరోక్షంబునం బాంచాలదేశంబున కభిషిక్తుం డయ్యె ద్రోణుం డగ్నివేశుం డను మహామునివలన ధనుర్విద్యాపారగుండై తత్ప్రసాదంబున నాగ్నేయాస్త్రంబాదిగా ననేకదివ్యబాణంబులు వడసి భరద్వాజునియోగంబునఁ బుత్త్రలాభార్థంబు గృపునిచెలియలిఁ గృపి యనుదాని వివాహం బయి దానియందశ్వత్థామ యనుకొడుకుం బడసి యొక్కనాఁడు.

క. అనవరతము బ్రాహ్మణులకుఁ, దనియఁగ ధన మిచ్చు జామదగ్న్యుఁడు రాముం
డనుజనవాదపరంపర, విని యరిగెను వానికడకు విత్తాపేక్షన్.

క. అరిగి మహేంద్రాచలమునఁ, బరమతపోవృత్తి నున్న భార్గవు లోకో
త్తరభూరికర్మ నిర్మల,చరితుని ద్రోణుండు గాంచి సద్వినయమునన్.

వ. ఏను భారద్వాజుండ ద్రోణుం డనువాఁడ నర్థార్థినై నీకడకు వచ్చితి ననినఁ బరశురాముం డిట్లనియె.

చ. కలధన మెల్ల ముందఱ జగన్నుత విప్రుల కిచ్చి వార్ధిమే
ఖలనిఖిలోర్వి యంతయును గశ్యపుఁ డన్ముని కిచ్చితిన్ శరం
బులును శరీరశస్త్రములుఁ బొల్పుగ నున్నవి వీనిలోన నీ
వలసినవస్తువుల్ గొను ధ్రువంబుగ నిచ్చెద నీకు నావుడున్.

క. ధనములలో నత్యుత్తమ ధనములు శస్త్రాస్త్రములు ముదంబున వీనిం
గొని కృతకృత్యుఁడ నగుదును, జననుత నా కొనఁగు మస్త్రశస్త్రచయంబుల్.

వ. అని పరశురాముచేత దివ్యాస్త్రంబులు ప్రయోగరహస్యమంత్రంబులతోడం బడసి ధనుర్విద్యయు నభ్యసించి ధనార్థి యయి తనబాలసఖుం డైన ద్రుపదుపాలికిం జని యేను ద్రోణుండ నీబాలసఖుండ సహాధ్యాయుండ నన్నెఱుఁగుదే యని ప్రణయపూర్వకంబుగాఁ బలికిన విని యప్పలుకులు విననహింపక ద్రుపదుం డిట్లనియె.

చ. కొలఁది యెఱుంగ కిట్టిపలుకుల్ పలుకం దగుఁ గాదు నాక సఖా
బలుగుఁదనంబునం బలుకఁ బాడియె నీసఖ నంచుఁ బేదవి
ప్రులకును ధారుణీశులకుఁ బోలఁగ సఖ్యము సంభవించునే
పలుకక వేగ పొమ్మకట పాఱుఁడ సంగడికాఁడ యెందునున్.

చ. ధనపతితో దరిద్రునకుఁ దత్త్వవిదుండగువానితోడ మూ
ర్ఖునకుఁ బ్రశాంతుతోడఁ గడుఁ గ్రూరునకున్ రణశూరుతోడ భీ
రునకు వరూథితోడ నవరూథికి సజ్జనుతోడఁ గష్టదు
ర్జనునకు నెవ్విధంబునను సఖ్యము దా నొడఁగూడ నేర్చునే.

క. సమశీలవ్రతయుతులకు, సమధనవంతులకు సమసుచారిత్రులకుం
దమలో సఖ్యమును వివాహము నగుఁ గా కగున రెండు నసమానులకున్.

వ. మఱి యట్లుం గాక రాజులకుఁ గార్యవశంబునం జేసి మిత్త్రామిత్త్ర సంబంధంబులు సంభవించుం గావున మాయట్టి రాజులకు మీయట్టి పేదపాఱువారలతోఁ గార్యకారణం బైన సఖ్యం బెన్నండును గానేరదని ద్రుపదుం డైశ్వర్య గర్వంబున మెచ్చక పలికిన విని ద్రోణుం డవమానజనితమన్యుఘూర్ణమానమానసుండయి యెద్దియుం జేయునది నేరక పుత్త్ర కళత్రాగ్నిహోత్ర శిష్యగణంబులతో హస్తిపురంబునకు వచ్చె నప్పు డప్పురబహిరంగణంబున ధృతరాష్ట్ర పాండు నందను లందఱుఁ గందుకక్రీడాపరులయి వేడుకతో నాడుచున్నంత నక్కాంచనకందుకం బొక్క నూతం బడి.

నక్షత్ర ఫలితాలు

[7-1-59 మొదలు 13-1-59 వరకు]

బి. నరసింగరావు

గ్రహస్థితి.

కే	శు		
	వృశ్చిక, ధనుర్మకర సంధిములలో చంద్రుడు.		
కు			
ర బు శ	గు		రా

* అశ్విని [చూ, చే, చో, లా] *

ఈ వారము ఎన్ని అవాంతరాలు వచ్చినా పట్టుదలతో ప్రయత్నించి కార్యలాభమును పొందుతారు. ఆశించిన ధనం సమయానికి అందక అప్పు చేస్తారు. సోదరసహాయము కలుగుతుంది. ఆత్మీయుల వల్ల నిందలపాలవుతారు. దెబ్బలుతగిలే ప్రమాదము జాగ్రత్త వల్ల తప్పవచ్చు. గనుల యజమానులకు - భూస్వాములకు, ఇంజనీరింగుశాఖ ఉద్యోగులకు, రంగులూ, లోహపు సామాన్ల వ్యాపారస్థులకు కష్టముతో కూడిన లాభము. 8, 9 ప్రమాదభయం.

* భరణి [లీ, లూ, లే, లో] *

ఈ వారము మీకు యోగప్రదము. బంధువుల సహాయంతోనూ, అధికారుల సహాయముతోనూ ఆటంకములను గడచి ఫలం పొందుతారు. ఆదాయము వృద్ధి అవుతుంది. వైద్య జ్యోతిషశాస్త్ర ప్రసంగాలు చేస్తారు. ఈశాన్యదిక్కు నుండి క్షేమం తెలుస్తుంది. విద్యార్థులకు మంచికాలము. కవులకు-శిల్పులకు నటీనటులకు-యోగకాలము. 10, 11, 12, 13 ధనలాభము. కార్యసిద్ధి.

* కృత్తిక [అ, ఈ, ఉ, ఏ] *

ఈ వారము మీకు యోగదాయకముగా వుంటుంది. ఆశించినసొమ్ము చేతికివస్తుంది. నూతన కార్యములు ప్రారంభిస్తారు. కోర్టు దావాలలో కొంత అనుకూలముగా వుంటుంది. పండితగోష్ఠి జరిపి నూతన విషయాలు తెలుసుకుంటారు. వారమంతా శుభయోగములున్నా కొంత ఆందోళనతో కూడి వుంటుంది. 10, 11, 12, 13 ధనలాభము, కార్యలాభము. పుత్రవృద్ధి. 11, 12 అధికఖర్చులు. విద్యార్థులకు చదువు బాగా సాగుతుంది. న్యాయవాదులకు, న్యాయస్థానఉద్యోగులకు, పండితులకు, ఉపాధ్యాయులకు మేలుగా వుంటుంది.

* రోహిణి [ఓ, వా, వీ, వూ] *

ఈ వారము వినోదములలో పాల్గొనుట, దధి-క్షీర-మధుర పదార్థ యుక్తసుభోజనము రజత పాత్రలలో భుజించుట. తలచిన కార్యములలో జయము. నీటిమీద ప్రయాణం తెల్లని వస్త్రములు కొనుట. మొదలగు యోగములు కలుగును. ప్రత్తి, దూది, నూలు, బట్టలు, వెండి, బియ్యము, ద్రవ పదార్థముల క్రయవిక్రయములలో వర్తకులకు లాభము. కవులకు, గాయకులకు - కళాకారులకు - నటీనటులకు మేలు కాలము, విద్యార్థులకు మంచికాలము. వారాంతమున అధిక ఖర్చులు-ఆందోళన.

* మృగశిర [వే, వో, కా, కీ] *

ఈ వారము ధన ధాన్య వృద్ధి, కృషి మూలకముగా లాభము, వివాహాది శుభకార్యములలో పాల్గొనుట, ఇష్టవస్తు లాభము, పరోపకారమువల్ల కీర్తి వంటి రాజయోగములు కలుగును. విద్యార్థులు వినోదములలో పాల్గొన్నా చదువు బాగా సాగుతుంది. విలువగల వస్తువుల క్రయవిక్రయములలో వర్తకులకు రెట్టింపు లాభము కలుగును. కవులకు, గాయకులకు, కళాకారులకు, నటీనటులకు యోగకాలము. ఆప్తులతో, విందూ, వినోదము

* ఆరుద్ర [కూ, ఖ, ఙ, ఛ] *

ఈ వారము మీకు కార్యభారము ఎక్కువ, రాబడి తక్కువ. గృహావసరములు తీరనందున కలతలు. ఆరోగ్యము సరిగా లేని సూచనలు కనబడగానే ఔషధ చికిత్స పొందవలెనే, కాకుండా గ్రహరాజైన రవికి శాంతి చేయించుట మేలు. ఉద్యోగస్థులకు గ్రాత్రి సమస్యలు. వర్తకులకు ఆందోళన. విద్యార్థులకు చదువు సరిగా సాగదు. రాజకీయవాదులకు ఆందోళన 8.9. ఆరోగ్య భంగము. 10-11-12 పితృవర్గ సహాయము, ధనలాభము, ప్రయాణము, అధిక ఖర్చులు.

* పునర్వసు [కే. కో. హా-హి] *

ఈ వారము మీకు మిశ్రమయోగము. మొదట్లో నిరాశగా ఉన్నా మిత్రసహాయము వల్ల కార్యలాభము పొందుతారు. ధనలోపము వల్ల ఆందోళన. ఉద్యోగస్థులకు ఏమంత బాగుండదు. విద్యార్థులకు బద్ధకము వల్ల చదువుసాగదు. ఆప్తుల ఆరోగ్యము ఆందోళన కలిగిస్తుంది. వారములో అవయోగము లున్నా, మిత్రసహాయము, కార్యసిద్ధి, విదేశీయుల పరిచయము, విచిత్రవస్తు సంపాదన వంటి శుభయోగములు కూడా వుంటవి.

* పుష్యమి [హూ. హే. హో. డా.] *

ఈ వారము మీరు సహాయము పొందదలచుకొన్న వ్యక్తిమూలముగా కార్యహాని అవుతుంది. ధనాభావంకూడ ఎక్కువ. ఇంట్లోవారి ఆరోగ్యము ఆందోళన కలిగిస్తుంది. అయినా ఆధ్యాత్మిక చింతవలన దైవముపై భారము వేసి కార్యలాభము పొందుతారు. ఉద్యోగస్థులకు ఒత్తిడి; వ్యాపారస్థులకు నిరాశ. విద్యార్థులకు మంచికాలము కాదు. పుణ్యక్షేత్రసంచారం, దేవతాదర్శనము, విచిత్రములు చూచుట వంటివి జరుగును. వారమంతా అవయోగ శుభయోగ మిశ్రమంగా వుంటుంది.

* ఆశ్లేష [డీ. డూ. డే. డో] *

ఈ వారము మీకు అనుకూలతకన్న ప్రతికూలత ఎక్కువ. యత్నకార్యములు ఎక్కువ శ్రమతో ఫలిస్తాయి కోర్టుదావాలు అనుకూలిస్తవి. యితరులకు సహాయం చేయబోయిన ఫలించక నిందలు పొందుతారు. ఇచ్చిపుచ్చుకొనడములో వివాదాలు ఏర్పడతాయి. ఉద్యోగస్థులకు అధికారుల అనాదరణ, తోటివారి సహకారము ఉంటాయి. వర్తకులకు వారమంతా నిరాశ. వారాంతమున మేలు. 8, 9 భార్య అనారోగ్యముచే ఆందోళన. విద్యార్థులకు చదువు బాగా సాగదు.

* మఖ [మా మీ మూ మే] *

ఈ వారము ఎన్ని అవాంతరాలు వచ్చినా పట్టుదలతో ప్రయత్నించడమువల్ల కార్యసిద్ధి అవుతుంది. ఆశించినసొమ్ము సమయానికి అందక అప్పుచేస్తారు. దెబ్బలు తగిలే ప్రమాదము జాగ్రత్తవల్ల తప్పవచ్చు. రసాయనికశాస్త్రజ్ఞులకు. లోహం, రంగుల వ్యాపారస్థులకు కష్టముతోకూడిన లాభము. గనుల యజమానులకు, యంత్రములు నడుపు నిపుణులకు ఇంజనీరింగుశాఖ ఉద్యోగులకు మేలు కాలము.

ధరలు:

నూలు వస్త్రములు : మార్పు లేదు.
నూనెగింజలు : చురుకుగా వుండును.
ఆహారధాన్యములు : మార్పు లేదు.
బెల్లము, పంచదార, చింతపండు : స్వల్పముగా హెచ్చును.
పప్పుదినుసులు: చురుకుగా వుండును.
వెండి, బంగారము : హెచ్చు తగ్గులలో వుండును.
అప్పుడప్పుడు దక్షిణ ప్రాంతములో మేఘాడంబరము కలుగును.

* * *

జన్మనక్షత్రమును బట్టిగాని, జన్మనక్షత్రము తెలియనివారు నామ నక్షత్రము (వారివారి పేర్ల ననుసరించి పేరు మొదటి అక్షరము)ను బట్టిగాని ఫలితాలు తెలుసుకోవలెను. కృష్ణుడను పేరునకు మృగశిరా నక్షత్రము, కృష్ణుడను పేరునకు స్వాతియు, శ్రీరాముడను పేరునకు చిత్తయును, క్షేత్రపాలుడను పేరునకు హస్తయును, భీముడు, భీముడు అనే పేరుకు పూర్వాషాఢయున్నూ చూచుకోవలెను.

* పూర్వఫల్గుణి (పుబ్బ) *
(మో, టా, టీ, టూ)

ఈవారము మీకు యోగకాలము. బంధు సహాయము, అధికారుల సహాయము కలుగుట చేత ఆటంకములుగడచి కార్యసిద్ధి పొందుతారు. ఆదాయము వృద్ధి అవుతుంది. వైద్య జ్యోతిషశాస్త్ర ప్రసంగాలలో పాల్గొంటారు. కవులు నూతన రచనలు చేస్తారు. బంధువుల క్షేమవార్త తెలిసి సంతోషిస్తారు. విద్యార్థులకు ఉత్సాహముగా వుంటుంది. గణిత శాస్త్రజ్ఞులకు, కవులకు, శిల్పులకు, నటీనటులకు మేలు కాలము.

* ఉత్తరఫల్గుణి (ఉత్తర) *
(టే, టో, పా, పీ)

ఈవారము మీకు మంచి భాగ్యయోగము. అనుకన్నడబ్బు చేతికి వస్తుంది. ఇబ్బందులు తీరుతవి. దావాలలో గెలుపొందుతారు. బిడ్డల సంతోషానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తవి. విజ్ఞానాభివృద్ధి కలుగుతుంది. విద్యార్థులకు చదువు బాగా సాగుతుంది. న్యాయవాద ఉద్యోగులకు, న్యాయవాదులకు, పండితులకు, ఉపాధ్యాయులకు మేలు కాలము.

* హస్త [పూ, ష, ణ, ఠ] *

ఈవారము మీకు యోగదాయకము ధనయోగము వుంటుంది. సంగీత సభలు కవితా గోష్ఠివంటి వినోదాలలో పాల్గొని తృప్తిని భోజనము వెండిపాత్రలలో చేస్తారు. శుభకార్యాలలో పాల్గొంటారు. నూలు బట్టలు బియ్యము వెండి వర్తకులకు లాభము విద్యార్థులు ఉత్సాహముగా చదువుకుంటారు. కవులకు, గాయకులకు, కళాకారులకు, నటీనటులకు మేలుగా వుంటుంది.

చిత్త [పే, పో, రా, రీ]

ఈవారము కూడ గతవారమువలెనే యోగదాయకంగా వుంటుంది. అసంపూర్తిగా వుండిపోయిన పనులు లాభకరంగా ముగుస్తవి. శుభ పుణ్యకార్యాలలో పాల్గొంటారు. నూతన గృహనిర్మాణమునకు ప్రయత్నిస్తారు. ఉద్యోగస్తులకు హోదా పెరుగుతుంది. వర్తకులకు విలువగల వస్తువుల క్రయ విక్రయములలో ఎక్కువ లాభము. వారమంతా శుభయోగములతో కూడియున్నా కుటుంబకలహముచే ఆందోళన కలుగుతుంది. వారాంతమున స్త్రీలతో నూ, మిత్రులతో నూ వినోదము.

* స్వాతి [రూ, రే, రో, తా]*

ఈవారము రాబడి తక్కువ; ఖర్చు ఎక్కువ. గృహావసరములు తీరక స్పర్థలు వస్తవి. అనారోగ్యసూచనలు కనబడగానే ఔషధచికిత్స పొందవలెను, రవికి శాంతిచేయించుటయే మంచిది. ఉద్యోగస్తులకు క్రొత్త సమస్యలు, వర్తకులకు ఆందోళన. విద్యార్థులకు చదువు సరిగా సాగదు. వారమంతా భయాందోళనతో కూడివున్నా పితృవర్గమునుండి సహాయం, కార్యలాభము కలుగుతవి.

* విశాఖ [తీ, తూ, తే, తో *]

ఈవారము మొదటలో నిరాశగా వున్నా మిత్ర సహాయమువల్ల కార్యలాభము అవుతుంది ధనాగమమువల్ల ఆందోళన, ఇంట్లో వున్నవారి అనారోగ్యమువల్ల అశాంతి కలుగవచ్చు. ఉద్యోగస్తులకు స్వల్ప అనుకూలత. వర్తకులకు వారాంతమున లాభము. వారమంతా వుద్రేకముతో వుంటుంది. విదేశీయుల పరిచయము. అపురూపవస్తుసంపాదన. 12, 18 ఎక్కువ ఖర్చులు. మనోవ్యధ.

అనూరాధ [నా, నీ, నూ, నే]

ఈవారము మీకు మిశ్రమయోగము. ఆశించిన సహాయము లభించక, అవసరములు తీరక ఆందోళన కలుగుతుంది. అయినప్పటికి దైవానుగ్రహంమువల్ల కష్టములు గడచి కార్యసిద్ధి పొందుతారు. ఉద్యోగస్తులకు అధికారుల ఆదరణ. వర్తకులకు చాంచల్యము. పుణ్యపురుషుల సాంగత్యమువల్ల మనోవికాసము కలుగుతుంది. వారమంతా అశాంతిగావున్నా వస్త్రద్రవ్యలాభము పొందుతారు. 12, 18 అధిక ఖర్చులు.

* జ్యేష్ఠ [నో, యా, యీ, యూ] *

ఈవారము అనుకూలతకన్న ప్రతికూలత ఎక్కువ. ఇచ్చి పుచ్చుకు నేపట వివాదములు వచ్చి మనోవ్యథ కలుగుతుంది. కోర్టు వ్యవహారాలు అనుకూలించినా, అమిత ఖర్చులవల్ల సంతోషముండదు. భార్యకు అనారోగ్యము కలిగే సూచనలున్నవి. మినుములు, కొర్రలు, రాగులు, ఉప్పు, నువ్వులు, నూనెవ్యాపారస్తులకు లాభయోగము. ఇతర జాతులవల్ల గౌరవము కలుగుతుంది. 12.13 బంధువుల రాక, అధిక ఖర్చులు.

* మూల [యే, యో, బా, బీ] *

ఈ వారము ఎంత ప్రయత్నించినా యత్నకార్యాలకు ఆటంకాలు కలుగుతునే వుంటవి. అయినప్పటికీ పట్టుదలవల కార్య

★ నక్షత్రఫలితాలు ★

లాభము పొందుతారు. సోదర సహాయమువల్ల ఒడిదుడుకులు సర్దుకుంటాయి. దెబ్బలు తగిలే ప్రమాదము జాగ్రత్తవల్ల తప్పవచ్చును. గనుల యజమానులకు, లోహ, ఖనిజ, వ్యాపారస్తులకు, భూస్వాములకు కష్టముతో కూడిన లాభము. పోలీసుశాఖ ఉద్యోగస్తులకు మేలు కాలము. 8-9 ప్రమాద భయం. 13 ఖర్చులు ఎక్కువ.

పూర్వాషాఢ [బూ, ధ, ఫా, డా]

ఈ వారము మీకు యోగదాయకము. ప్రయత్నించిన పనులు నెరవేరుతవి. ధన లాభము కలుగుతుంది. ఈశాన్యదిక్కు నుండి క్షేమసమాచారము తెలుస్తుంది. శుభ కార్యములలో పాల్గొంటారు. బంధు దర్శనము. గణిత, జ్యోతిష శాస్త్ర చర్చలు ఫలించని జరుగుతాయి. ప్రత్తి, దూది, నూలు బటలు, ఇత్తడి, కంచు, వర్తకులకు లాభదాయకము. కవులకు, శిల్పులకు, నటీనటులకు మేలు కాలము. 13 అధిక ఖర్చులు.

ఉత్తరాషాఢ [బే, బో, జా, జీ]

ఈ వారము మీకు శుభయోగము. ఆశించిన డబ్బు చేతికి వస్తుంది. ఇంట్లో శుభ కార్యాలు జరుగుతవి. పుణ్యకార్యాచరణ, ప్రభుత్వ సన్మానము వైద్యజ్యోతిషశాస్త్ర ప్రసంగములు వంటివి జరుగును. విద్యార్థులు నూతనాంశాలు నేర్చుకుంటారు. న్యాయవాదులకు, న్యాయస్థాన ఉద్యోగులకు, పండితులకు, ఉపాధ్యాయులకు మేలుగా వున్నా కొంత ఆందోళన కూడ వుంటుంది. పిలల క్షేమమునకు కొన్ని ఏర్పాట్లు చేస్తారు.

* శ్రవణము [జూ, జే, జో, ఖా]*

ఈ వారము మీరు తలపెట్టిన కార్యములలో జయము పొందుతారు. బంధుమిత్రులతో మృష్టాన్న భోజనం చేస్తారు. వినోదములలో పాల్గొంటారు. విద్యార్థులకు చదువు ఉత్సాహంగా సాగుతుంది. ప్రత్తి-దూది-నూలు-బట్టలు-వెండి-బియ్యము-ద్రవపదార్థ జనితవస్తువుల క్రయవిక్రయములలో వర్తకులకు లాభదాయకము. కవులకు, గాయకులకు, నటీనటులకు మేలుకాలం.

* ధనిష్ఠ [గా, గీ, గూ, గే] *

ఈ వారము మీకు యోగప్రదము. ధన ధాన్యవృద్ధి వుంటుంది. వివాహాది కార్యాలలో పాల్గొంటారు. యువకు లాభము, పరోపకారమువల కీర్తి కలుగుతవి. విద్యార్థులకు చదువు చురుకుగా సాగుతుంది. ఖరీదైన వస్తువుల క్రయవిక్రయములలో వర్తకులు అమితలాభము వాహనయోగము కలుగుతుంది. కవులకు గాయకులకు కళాకారులకు నటీనటులకు యోగకాలము.

శతభిషం [గో, సా, సీ, సూ]

ఈ వారము కార్యభారము ఎక్కువ. పెద్దమాటలు వినుట, పరాక్రమమువల్ల ఘనత, ప్రయాణము, ధనలాభము ఉండును. అకాల భోజనమువల అనారోగ్యము కనబడగానే జాగ్రత్తపడుట మంచిది. ఉద్యోగస్తుల స్వల్ప అనుకూలత. విద్యార్థులకు చదువు సరిగా సాగదు. రాజకీయవాదులకు వారమంతా అలజడితోపాటు అనుకూలత. 11, 12, 13 పితృవర్గ సహాయం కార్యలాభము. 8, 9 అనారోగ్యము.

పూర్వాభాద్ర [సే, సో, దా, దీ]

ఈ వారము తలపెట్టిన పనులకు ఆలస్యము. వర్తకులకు లాభము తక్కువ. ఆత్మీయుల ఆరోగ్యము చికాకు కలిగిస్తుంది. ఉద్యోగస్తులకు వనపర్వత ప్రాంతములకు బదిలీ అయే సూచనలున్నవి. రహస్యములను కనిపెట్టుటకు నియోగించబడతారు. వారమంతా చికాకుగా ఉన్నా, వారాంతంలో విదేశీయుల సహాయమువల కార్యసిద్ధి జరుగును.

ఉత్తరాభాద్ర [దూ, శం, ఝా, థా]

ఈ వారము ధనాభావము ఎక్కువ. ఎవరి సహాయంవల కార్యసాధన చేదామనుకుంటారో వారివల్లనే ఆటంకములు కలుగుతవి. అయినా దైవబలమువల్ల క్రమేణా కార్యానుకూలత అవుతుంది. ఇంటివారి ఆరోగ్యము బాగుండదు. ఉద్యోగస్తులకు వత్తిడి; వర్తకులకు నిరాశ. విద్యార్థులకు మంచి రోజులు కావు. వారమంతా ఎంత ఆందోళనవున్నా సాధుసజ్జన సాంగత్యము, పుణ్యక్షేత్ర సందర్శనము, దైవతా దర్శనము.నవద్రవ్యలాభము కలుగును.

* రేవతి [దే, దో, చా, చీ] *

ఈ వారం అనుకూలతకన్నా ప్రతికూలత ఎక్కువ. యత్న కార్యములు శ్రమాధిక్యతతో ఫలించును. కోరుదావాలు అనుకూలిస్తవి. పరోపకారానికి యత్నపడి సాగక నిందలు పొందుతారు. భార్య ఆరోగ్యము సరిగావుండదు. ఇచ్చిపుచ్చుకునేపట్ల వివాదములు. ఉద్యోగస్తులకు అధికారుల ఒత్తిడి వున్నా తోటివారి సహకారము లభిస్తుంది. వర్తకులకు వారమంతా నిరాశ. వారాంతమున విద్యార్థులకు చదువు బాగా సాగదు.

★

బాలసాహితి

సంక్రాంతికి స్వాగతము

క్రాంతి వలె మావాడ-సం
క్రాంతి వచ్చెనదె!
కాంతి పుంజము మకర-సం
క్రాంతి తెచ్చెనదె!!

గణగణా రావాలు
గగన సీమల నిలువ!
జంగమయ్యల గొప్ప
శంఖనాదము పిలువ!
బుడబుడక్కల చేతి
ఢమరుకంబులు మ్రోగ-
॥క్రాంతి వలె॥

తెలుగు వాకిలి మంచి
వెలుగుతో నిండార!
వచ్చి నిలచును మరల
వయ్యారి సంక్రాంతి!!

సంక్రాంతి సంతోష
సంభ్రమములుప్పొంగ
చిరునగవు లొలికించు
ఓణీల సింగారి!
ఇగురించు కోర్కెలకు
ఈ కొమ్మ బంగారి
॥క్రాంతివలె॥

ధాన్యంపు గుత్తులను
తలపూలుగ ధరించి!
సరిగంచు చీరతో
మురిపించు సిరులతో
॥క్రాంతివలె॥

అందములు-చందములు
ఆంధ్రావనికి నేడు!
ఆనందమయమయ్యె
ఆంధ్ర హృదయము నేడు!
సంక్రాంతి లక్ష్మిగని
స్వాగత మీయండి!

తెలుగు వాడల వెలుగు
జిలుగు ప్రసరించంగ
బంతిపూవులను-చా
మంతిపూవుల ధరించి-
॥క్రాంతివలె॥

రంగవల్లులు పరిచు
రమణీయతలు మెరియ,
రావమ్మ సంక్రాంతి
రావమ్మ స్వాగతము!

మధుర సుధా స్రవంతి
మా నేల ప్రవహించు!
ఈ తెల్గు సంక్రాంతి
కివె దివ్యహారతులు
॥క్రాంతివలె॥

"ఎల్లోర"



చుక్కల్లో చిట్టిబాబు

రంధి సోమరాజు

చిట్టిబాబు తలలో వింత వింత ఊహాలు పుట్టేవి. వాడికి చదువు మీద అంత దృష్టి ఉండేదికాదు. వాళ్ళనాన్న 'చదువుకో బాబూ.....' అని చెప్పేవాడు. వాళ్ళమ్మ 'చదువుకుంటే సుఖపడతావురా...' అనేది.

కాని వాడికి చదువుమీదికి మనసుపోయేదికాదు. 'చదువుకోకపోతే ఏం?' అనుకొనేవాడు. 'అమ్మానాన్న ఏం చదువుకుందేమిటి? సుఖంగా తింటూ హాయిగా నిద్రపోవడం లేదూ...' అని సరిపెట్టుకొనేవాడు. ఊరిమీద బలాదూరుగా తిరిగేవాడు. ఎండనక వాననక ఒకటే తిరగడం!

అలా అంతగా తిరిగేప్పుడు ఎవరికి కాళ్ళు నొప్పెట్టవు? ఎండలో తిరుగుతూవుంటే వాడికి కాళ్ళు చురచురమనేవి. నెత్తి కణకణ మాడిపోయేది. ఆ నిముషంలో వాడు, 'నాకీ క్షణంలో కాళ్ళు కాలకుండా, నెత్తి మాడకుండా ఏ దేవుడైనా చేయగలిగితే ఎంత బాగుండును...' అనుకునేవాడు. కాని అదెలా జరుగుతుంది?

నదిలో తెగ ఈతలుకొడుతూ, 'అబ్బ! ఆయాసంలేకుండా ఉంటే ఎంత హాయిగా ఉండును! ప్రొద్దస్తమానం ఇక్కడే ఈతలుకొడుతూ ఎంచక్కా కాలక్షేపం చేసెయ్యొచ్చు;' అని ఏమిటేమిటో ఆలోచించేవాడు.

వరదల్లో కొట్టుకొనిపోయే పెద్ద పెద్ద చెట్లను తనొక్కడే ఒడ్డుకు లాక్కొచ్చేసి ఇంటికి ఉషారుగా మోసుకుపోగలిగితే...? ఈ ఊరు ఊరంతా ఎలా విరగబడి చూస్తుందో.....అప్పుడు ఇక చూసుకో...అని తనలో తనే పొంగిపోయేవాడు. కొండంత అయిపోయేవాడు.

ఒక్కొక్కరోజున వాడి ఊహాలు మరీ విడ్డూరంగా ఉండేవి. శీతకాలంలో చలివేయకుండా ఉంటే— ఆకసాన్ని ఎంచక్కా చూడొచ్చు! చుక్కలలోకానికి నేనప్పుడు చుర్రున ఎగిరిపోతే నన్నెవ్వరూ పట్టుకోనేలేరు. అప్పుడు నిద్ర రాకూడదు...ఆకలిఉండకూడదు... ఇలా జరిగితే ఎంత బాగుండును! అప్పుడు చదవకుండానే చదువొచ్చేస్తే—బలే.....బలే.....ఇక చెప్పనే అక్కర్లేదు. నాన్నగారు, పంతులుగారు ఒక్క దెబ్బని మాడిపోతారు,' అనుకొనేవాడు.

ఒకరోజున వాళ్ళ నాన్నగారికి పంతులుగారు కనిపించి, 'ఏమండోయ్... మీవాడు బొత్తిగా బండబారిపోతున్నాడు. మీరిప్పటినుంచీ వాడ్ని కాస్త కనిపెడుతూ వుండాలి, లేకపోతే వాడెందుకూ పనికిరాడు. మొక్కప్పుడు వంగనిది మ్రానప్పుడు వంగడం కష్టం...' అని చెప్పారు.

మామూలుగానే ఆరోజున—కూడా చిట్టిబాబు ఎక్కడెక్కడికో తిరిగి ఇంటికి ఆలస్యంగా వచ్చాడు. దీనితో వాళ్ళ నాన్నగారికి ఎంత కోపం వచ్చిందో చెప్పలేం. ఆ కోపంలో ఆయనకు ఏమిచేస్తున్నదీ తెలిసిందికాదు. అసలే వాడు చచ్చేది బ్రతికేది కానకుండా, "వెధవా... నిన్ను పోతులా మేపుతూంటే; ఊరంట తిరగటానికటరా... ఈసారి వీధిలో తిరిగినట్లు తెలియనీ...నీపని చెప్తాను,' అంటూ వాడిని బెత్తంతో గట్టిగా చితగ్గొట్టి, "ఊ...చదవ్వేం ఇంకా అలా చూస్తావేరా... పుస్తకం తియ్యవేం...' అని వాడి నెత్తిమీద మొట్టికాయల వర్షం కురిపించేశాడు.

చిట్టిబాబు వెక్కి వెక్కి ఏడ్చాడు. ఆ ఏడ్పుతోనే వాడు అలాగే

లాస్సేపు ఏడుపు చదువు చదివాడు. చదువుతూ, చదువుతూ, 'నాన్నగా రెంతకొట్టినా బాధకలగకుండ ఉంటే ఎంత బాగుండును!' అనుకున్నాడు. ఆతరువాత వాడికి చదువుతూన్న పుస్తకంలోని అక్షరాలు కనిపించడం మానేశాయి. ఏడ్చి ఏడ్చి అలసిపోయి ఉన్నాడేమో... వాడు అక్కడే నిద్రపోయాడు. వాడి చేతుల్లోంచి గుండెలమీదికి జారి పుస్తకం టప్‌మని క్రింద పడిపోయింది. అర్ధ్యానికి వాడు లేవలేదు. వాళ్ళమ్మవచ్చి వాడిని మంచంమీద పడుకోబెట్టింది. అప్పుడూ వాడు లేవలేదు.

ఆ నిద్దట్లో వాడికి చాల విచిత్రమైన కలవచ్చింది. ఆ కల ఆలాచా గమ్మత్తుగా ఉంది. ఒక్కసారిగా రివ్వున చిట్టిబాబు తారాజువ్వలా ఆకాశంలోకి ఎగిరిపోయాడు. అప్పుడే బుల్లి బుల్లి చుక్కలెన్నో క్రొత్త సినిమా చూసేందుకు విరగబడే జనంలా బిరబిర పరుగెత్తుకొచ్చి వాడిని చుట్టేశాయి.

చిట్టిబాబు నిద్దట్లో 'ఇది కలా, నిజమా' అనుకున్నాడు

అక్కడ ఒక్కపక్క విపరీతమైన ఎండ మండుకపోతోంది. మరొకపక్క హోరున వర్షం ఒకటే కుండపోతగా కురుస్తోంది. ఆ పక్కనుంచి చలి గజగజ వణికించేస్తోంది.

చిట్టిబాబు ఆ ఎండలో మాడి పోతున్నాడు. ఆ వానలో నాని పోతున్నాడు. ఆ చలిలో వణికి పోతున్నాడు.

కాని విచిత్రంగా ఆ చుక్కల పిల్లలకు మాత్రం ఎండ తగులుతున్నట్లే లేదు. వాళ్ళమీద వాన చినుకులు పడినా ... పడనట్లే జారి



గిరగిర తిరిగే రంగులరాట్నం

చిత్రకారుడు: కల్యాణప్రసాద్ శర్మ

పోతున్నాయి. వాళ్ళు చలిబనియన్లు కాని, రగ్గులు కాని కప్పుకోనే లేదు.

వాళ్ళంతా నవ్వుతూ చిట్టిబాబును చుట్టేశారు.

అప్పుడే కంటినిండా నవ్వు నవ్వులు చుక్కలున్న ఓ చుక్కల బాలుడు తళ తళ మెరిసిపోతూ చిట్టిబాబు దగ్గరకొచ్చి, వాడి చేతిని మృదువుగా తన చేతిలోకి తీసుకొని, 'ఎక్కడనుంచి వచ్చావు తమ్ముడూ' అన్నాడు.

చిట్టిబాబు పాపం ఏమీ మాట్లాడలేక పోయాడు. వాడు గజగజ వణికిపోతున్నాడు. వేడిని సహించలేక పోతున్నాడు. వర్షంలో నిలిచి ఉండలేకపోతున్నాడు.

వీటికితోడు వాడి నాలుక ఎండిపోవడం మొదలుపెట్టింది. వాడికి విపరీతమైన దాహం వేసింది. దాహంతో బాటు కరకర ఆకలి వేసింది. చిట్టిబాబుకు ఏడుపొచ్చింది. ఈ బాధలన్నీ మరచిపోయి, ఈ ఆకలి, దాహం తీర్చుకొని ఎప్పుడు సుఖంగా నిద్రపోదామా అనుకున్నాడు పాపం!

చిట్టిబాబు అవస్థ చూసి ఆ చుక్కల బాలుడు ఎంతో జాలి పడ్డాడు. తన జేబులోంచి ఒక

★ చుక్కల్లో చిట్టిబాబు ★

గమ్మత్తైన సూదితీసి చిట్టిబాబు చేతిమీద చిటుక్కున పొడిచాడు.

అలా చుక్కలబాలుడు ఏదో మందు చిట్టిబాబు శరీరంలోకి ఎక్కించగానే చిట్టిబాబుకు చలి వేయడం మానేసింది. వాడికి ఎండ వెన్నెలలా తగుల్తోంది. వాడు వర్షంలో ఉంటే తడిసిపోవడం లేదు.

చిట్టిబాబు 'అరే...ఇదంతా ఎలా జరిగింది? బలే మాయగా ఉంది!' అని ఆశ్చర్యపోయాడు. ఇదేమిటి నాకిప్పుడు ఆకలి వెయ్యడం లేదు... దాహం అంతకన్నా లేదు...చిత్రం! నిద్రపోవాలనే అనిపించడం లేదు. బలే సుఖంగా ఉంది,' అనుకున్నాడు.

ఆ చుక్కల బాలుడివైపు 'ఈ వింతలకు అర్థం చెప్పవూ...' అన్నట్లు చూశాడు.

అప్పుడు చిట్టిబాబు మరింత ఆశ్చర్యపోయేట్లుగా ఆ చుక్కల బాలుడు తెలుగులో మాట్లాడడు. 'మీది కాకినాడ కదూ...' అన్నాడు.

చిట్టిబాబు నోరు తెరుచుకొని ఆ చుక్కల బాలుడివైపు కాసేపలాగే చూస్తూ నిలబడిపోయాడు. మెల్లిగా, 'నీకు మా భాష ఎలా వొచ్చు?' అన్నాడు.

వెంటనే ఆ అబ్బాయి, 'మాకు రాని భాషే లేదు. మాకు తెలియని విషయమే లేదు' అన్నాడు.

ఈమాట వినగానే చిట్టిబాబు మరింత ఆశ్చర్యపోయాడు.

'మీ కివన్నీ ఎలా వచ్చాయి' అన్నాడు.

ఇంత పిచ్చిప్రశ్న వేస్తాడేమిటి ఈ పిచ్చిపిల్లవాడు అనుకున్నాడు గాబోలు ఆ చుక్కల బాలుడు. ఓ చిరునవ్వు నవ్వుకొని 'ఎలాగేమిటి? చదువుకోవడంవల్లనే మా కివన్నీ కలిగాయి' అన్నాడు.

చిట్టిబాబు ఈమాట వినగానే పకపక నవ్వేశాడు! 'కాయ్..... కోతలు' అనేశాడు గభాలున, బడిలో పిల్లలదగ్గర మాట్లాడేసినట్లు.

పాపం చిట్టిబాబు తెలివితక్కువతనానికి ఆ చుక్కలబాలుడు బాధపడలేదు. 'అలా చూడు మావాళ్ళంతా ఎలా చదువుతున్నారో' అన్నాడు.

చిట్టిబాబు ఒక్కసారి చుట్టూ తేరిపారచూశాడు. అక్కడ అందరూ ఏదో ఒకటి చదువుతూనే ఉన్నారు. ఏదో ఒకటి సాధన చేస్తూనే ఉన్నారు. కొందరు శాస్త్ర విషయాలు చర్చిస్తున్నారు. కొందరు కవిత్వం గానం చేస్తున్నారు. కొందరు నృత్య సంగీతాలు సాధన చేస్తున్నారు.

ఎదురు పరీక్ష

స్కూళ్ళ ఇన్‌స్పెక్టరుగారు ఆ క్లాసు విద్యార్థుల తెలివితేటలకు చాలా ముచ్చటపడ్డాడు. తాను వేసిన ప్రశ్నలన్నిటికి వారు చక్కని సమాధానా లిచ్చారు.

పరీక్ష పూర్తిచేసి వెళ్ళిపోతూ ఇన్‌స్పెక్టరుగారు, "చూడండి, అబ్బాయిలూ! నేనుకూడా మళ్ళీ చిన్నవాణ్ణయి మీలాగే బళ్లో చదువుదామని పిస్తున్నది. ఎందుకో తెలుసా?" అన్నారు.

వెంటనే సమాధానం వచ్చింది:

"మీరు చిన్నతనంలో చదివినవన్నీ మరిచిపోయివుంటారు."

ఇవన్నీ చూసేప్పటికి చిట్టిబాబు పిల్లకు మతిపోయిందా ఏం అనుకున్నాడు. వెంటనే 'మీకిన్ని సదుపాయాలున్నవి గదా......ఆకలి వెయ్యదు. నిద్ర రాదు. కష్టంలేదు. ఏది కావాలంటే అది చెయ్యగలరు. ఎక్కడికి కావలిస్తే అక్కడకు వెళ్ళగలరు. ఇంత గొప్పవాళ్ళయి ఉండి కూడ ఇంకా మీరు చదువుకోవడం ఎందుకు?' అన్నాడు.

ఈ మాటలతో ఆ చుక్కల బాలుడు చిట్టిబాబు అమాయకత్వాన్ని పూర్తిగా అద్దంలోని ప్రతిబింబాన్ని చూడగలిగినట్లు చూశాడు.

మెల్లిగా, 'ఓయి పిచ్చి చిట్టిబాబూ... చదువే మాకు ఇన్ని సదుపాయాల నిచ్చింది. ఆ చదువు మరచిపోతే మాకీ సౌకర్యాలు ఎట్లా నిలుస్తాయి?...' అన్నాడు.

చిట్టిబాబుకీ జవాబు అర్థం కాలేదు. 'అంటే?' అన్నాడు.

అప్పుడా వన్నె వన్నెల వెలుగులతో మెరిసిపోయే ఆ చుక్కల బాలుడు, 'ఇలా చూడు చిట్టిబాబూ ఆ కనిపించే బ్రహ్మాండమైన యంత్రాలు, ఆ పనిముట్లు, అన్నీ మేం చదువుకోవడంవల్ల నిర్మించగలిగాం. చదువుకోవడంవల్ల నడపగలుగుతున్నాం. వాటిని ఎలా నడపాలో, ఎలా నిర్మించాలో ఎప్పుడూ చదువుతూ వుంటేనే మరి గుర్తు ఉంటుంది. గుర్తు లేకపోతే ఒక వేళ ఎప్పుడైనా అవి ఆగిపోతే వాటివల్ల లభించిన ఈ సౌకర్యాలు కూడా ఆగిపోతాయిగా... అయినా మాకు తెలిసిందే పూర్తియైన విజ్ఞానం కాదు. క్రొత్త విషయాలు ఎన్ని తెలుసుకున్నా ఇంకా ఎన్నో ఎన్నో మిగిలిపోతూనే ఉంటాయి. వాటికి అంతం అనేది ఉండదు. అంచాత మా చదువుకూ అంతం అనేది ఉండకూడదు...... ఏమంటావ్?......' అన్నాడు.

చిట్టిబాబు చుక్కల బాలుడు చెప్పింది పూర్తిగా అర్థం చేసుకున్నాడు. 'ఔను...నువ్వు చెప్పింది నిజం...' అన్నాడు. మొదట తప్పుగా మాట్లాడినందుకు నన్ను క్షమించవూ అన్నట్లు చూశాడు.

చిట్టిబాబువైపు చుక్కలబాలుడు ప్రేమతో చూస్తూ, 'చదువుకోవడం వల్ల సుఖాలనుభవిస్తాం. సుఖాలను నిలబెట్టుకోడానికి చదువులు చదువుతాం. చదువు లేకపోతే మాకు జీవితం లేదు. చదువే మా జీవితం...' అన్నాడు.

ఇంతలో ఆకసంలో రంగులు మెరిశాయి. నల్లనల్లని చుక్కలు తుమ్మెదల గుంపుల్లా ఎగిరిపోయాయి. తెల్లతెల్లని చుక్కలు కొంగలబారుల్లా ఎగిరిపోయాయి. పచ్చపచ్చని చుక్కలు చిటి చిట్టి రామచిలుకల్లా ఎగిరిపోయాయి. అప్పుడే చుక్కలబాలుడు రంగు రంగుల సీతాకోకచిలుకలా ఉఫ్‌న ఎగిరిపోయాడు.

చిట్టిబాబు అతని వెనుక గబగబా పరుగెత్తాడు. కాని చుక్కల బాలుడు దొరకలేదు.

చిట్టిబాబు గట్టిగా, 'ఇదిగో చుక్కల బాలుడూ! నీతో నేనూ వస్తా... నేనూ వస్తా నీతో... నీతో నేను చదువుకుంటా... నేను నీతో చదువుకుంటా...' అంటూ గట్టిగా అరిచాడు. అప్పుడే వాళ్ళమ్మ 'ఏమిటి నాయనా...కలగన్నావా... అలా పలవరిస్తున్నావు...... చదువుకుందువుగాని లేరా... పడుకో...' అంది.

ఈ మాటలు వినగానే చిట్టిబాబుకు పూర్తిగా మెలకువ వచ్చేసింది. చుక్కల బాలుడు చెప్పిన మాటలు వాడి చెవిలో గింగురుమన్నాయి.

'చదువుకోవడంవల్ల సుఖాలనుభవిస్తాం. సుఖాలను నిలబెట్టుకోడానికి చదువులు చదువుతాం. చదువు లేకపోతే మాకు జీవితం లేదు. చదువే మా జీవితం.' ఈ మాటలు తిరిగి వినబడటంతో చిట్టిబాబు రయ్‌మని మంచంమీంచి లేచిపోయాడు. గబగబా దీపం దగ్గరకు పోయి కూర్చున్నాడు. పుస్తకం విప్పి చదువుకోవడం మొదలుపెట్టాడు.

వాడి తల్లి 'ఇంత రాత్రివేళ చదువేమిటిరా...' అంది.

కాని వాడా మాట వినలేదు. ప్రక్కగదిలో నిద్రపోతూన్న చిట్టిబాబు తండ్రి వాడి చదువుకు నిద్ర మేలుకొని, 'మా చిట్టిబాబు ఎంత మంచివాడు... వాడిని అనవసరంగా కొట్టాను. ఇంకెప్పుడూ వాణ్ణి కొట్టగూడదు. అనలిక వాణ్ణి నేను కొట్టనే కొట్టను,' అనుకున్నాడు.

అంతే......

అప్పటినుంచీ చిట్టిబాబుకు క్లాసులో అన్నీ ఫస్టుమార్కులే!★

రాగమయి

(23-వ పేజీ తరువాయి)

సరికి ప్రమీల పెట్టెలో బట్టలు సర్దుకున్నది. కళ్ళు ఎర్రబడి బాగా వాచివున్నాయి.

సుధాకర్ ప్రమీలను చూసి "ఏమిటి ప్రమీలా, ఇదంతా?" అనడిగాడు.

ప్రమీల ముఖం పక్కకుతిప్పి "ఏం లేదూ! గీత దగ్గరకు వెళ్దాం. త్వరగా రిక్షా తీసుకురండి" అంది.

సుధాకర్ ఆశ్చర్యపోయాడు "డబ్బెక్కడిది ప్రమీలా?"

"గాజులు ఏభై రూపాయలకు తాకట్టు పెట్టాను. ఆ సంగతి తర్వాత చెప్తాగాని ముందు త్వరగావెళ్ళి రిక్షా తీసుకురండి" అంది ప్రమీల సుధాకర్ మాట్లాడే అవకాశం యివ్వకుండా.

మంచంమీద నీరసంగా బల్లిలా అంటుకుపోయిన గీతనుచూసి ప్రమీల వెక్కి వెక్కి ఏడ్చేసింది. గీత గుర్తు పట్టలేనంతగా చిక్కిపోయింది. మగతగా మంచంలో పడివుంది.

"ఏమిటిగీతా! ఇలా అయిపోయావు! ఇంత జబ్బుగావుందని నాకు తెలియనే తెలీదే" అంది ఏడుస్తూ ప్రమీల.

గీత మగతలోంచి కొదిగా తేరుకున్నాక వదినను చూసి నవ్వింది "ఎందుకలా ఏడుస్తావు వదినా? అదే తగ్గిపోతుంది" అంది.

గీత భర్త సుధాకర్‌తో యిలా చెప్తున్నాడు: "మీకు పరిస్థితి ఇలావుంది అని వ్రాదామంటే గీత వ్రాయనిచ్చింది కాదు. తనగురించి మీరు శ్రమపడటం దానికి చాలా కష్టంగా వుంటుంది సుమండీ! మిమ్మల్ని అనవసరంగా కంగారు పెట్టటం కాని మీరు వచ్చిమాత్రం చేసేదేముంటుందని గీత నన్ను వుత్తరమే వ్రాయనిచ్చింది కాదు. మనసులో ఏం బెంగో చెప్పదు. ఎప్పుడూ దిగాలుగా వుండేది. మెల్లగా మంచంకూడా పట్టింది. రోజూ నూటకుపైగా జ్వరం వస్తున్నది. మొన్న మరీ కంగారుచేస్తే నేనే గీతకు తెలీకుండా మీకు వుత్తరం వ్రాశాను. డాక్టరు వచ్చి మందులు యిస్తూనే వున్నాడు కాని గుణం కనిపించటం లేదు"

ప్రమీల రాత్రింబవళ్ళు గీత మంచాన్నే అంటిపెట్టుకుని డాక్టరు చెప్పినట్లల్లా ఆదరిస్తున్నది. సరోజ, సుధాకర్ రెండుమూడు రోజులుండి ఆఫీసుకు సెలవులేక పోవటంమూలాన వెళ్ళిపోయారు. గీతకు ఇంక ఫర్వాలేదు అని నిబ్బరంగా అనుకోవటానికి రెండురోజులపైనే పట్టింది. ఈ రెండు రోజులు ప్రమీలకి కంటిమీద కునుకు లేదు. గీతచేత సకాలంలో మందులు త్రాగించటం, పోరం యివ్వటం—ఇదే ప్రమీల పని.

గీత భర్త డాక్టరుకు ఫీజు చేతిలో పెడు తున్నప్పుడు డాక్టరు "ఇందులో నేను చేసింది కొద్దిగా నేవుంది. మీరు నాకిచ్చే ఫీజులో సగం ప్రమీలగారికికూడా ఇచ్చుకో వాలిందే. సమయానికి ఆవిడగనుక రాక పోతే పరిస్థితులిలా వుండేవికావు," అన్నాడు.

ప్రమీల గీత బ్రతికి బట్టకట్టినందుకు భగ వంతుడికి మనస్సులో శతధన్యవాదాలర్పించు కున్నది. ప్రమీల తను తెచ్చినదాంట్లో కానీ మిగల్చకుండా అంతా గీతకోసమే ఖర్చుపెట్టేసింది.

కొన్నిరోజులు గడిచాక ప్రమీల గీతభర్త దగ్గరకు వెళ్ళి "అన్నయ్యా! గీతను నాతో పంపించండి! కొద్దిరోజులు విశ్రాంతి తీసు కుని వచ్చేస్తుంది," అంది నెమ్మదిగా.

గీత భర్త మొదట్లో అంగీకరించ లేదు.

"ఈ పరిస్థితిలో గీతను కదపటందేనికి? మీక మరో నాలుగురోజులుండి దాని ఆరోగ్యం చక్కబరిచి వెళ్లాలని మరీ మరీ ప్రార్థిస్తున్నాను."

ప్రమీల కళ్ళనీళ్ళు తుడుచుకుంటూ "నేను తప్పలేవైనా చేసివుంటే దానికి ఇంకేదైనా శిక్ష విధించు అన్నయ్యా! అంతేగాని గీతను తీసుకువెళ్ళటంలో మాత్రం నాకు అడ్డుచెప్పకు," అంది.

గీత, పాపాయి, ప్రమీల అంతా బయ ల్దేరి వెళ్ళిపోయారు. ప్రమీల గీతను ప్రత్యే కంగా ఒక గది ఏర్పాటు చేసింది. అందులో అన్ని సదుపాయాలు అమర్చింది. వంటపని నిమిషంలో ముగించుకుని గీత దగరకు వచ్చే సేది. తీరిక వున్నప్పుడు సుధాకర్ గీతదగ్గర కూర్చుని కబురు చెప్పేవాడు.

గీత బాగా కోలుకుంటున్నది......

ప్రమీల పనంతా పూర్తి చేసుకుని గీత దగరకు వచ్చింది. బత్తాయి పళ్ళరసం తీసి గీత కందించింది.

గీత గ్లాసు అంది పుచ్చుకుంటూ "నువ్వు మనిషివి కావు వదినా, దేవతవు" అంది ప్రమీలకేసి నిదానంగా చూసి.

"అవును. మనిషిని కాను. కేవలం పశు వును. నాలో మానవత్వం సమయానికి మేల్కొనకపోతే నిన్ను పోగొట్టుకునే దాన్నే" అనుకుని ప్రమీల గాఢంగా నిట్టూర్చింది. "అవును వదినా! నువ్వు నిజంగా దేవతవే. సందేహంలేదు!" అంది గీత మరొక్కసారి బిగరగా. ★

మోసం గెలిచింది

(29-వ పేజీ తరువాయి)

నా నోట్లు తీసికెళ్లి ఎక్కడివో దొంగ కరెన్సీనోటు తెచ్చి నాకంటగట్టి ఉండ వచ్చును. పేచీవస్తే రామ రామ నేనేపాపం ఎరగనంటాడు. ఆ క్షణంనించి నాకీనోటు మార్చెయ్యాలని దీక్ష బయల్దేరింది. ఎక్కడి కేళి మారుద్దాం. పోనీ యీరోజంతా ఎటు దిరిగీ చెపనేచెడింది. ఇప్పటికైనా శుభ్రంగా సినిమాకిపోతేసరి. తీరిపోతుంది. నోటు మారటం జరుగుతుంది. లక్షణంగా కాల క్షేపమూ అవుతుంది అని నిర్ణయించు కున్నాను. చూశారా అనుమానమనేది ఎంత దుష్టపు ఆలోచన పైకితెస్తుందో.

టయిమయింది. వినువెంటనే డ్రస్ చేసు కుని సినిమాకి వెళ్ళేను దగ్గరగాఉన్న హాలుకి. అక్కడేదో హిందీపిక్చరు. నాకు పిక్చరు అర్థంకాదు హిందీరాదుగనుక. రాకపోతే రాకపోయిరి పోనిద్దూ. మెల్లిగా ఒక పది రూపాయలనోటు బయటికితీసి బుక్కింగ్ లోకి చెయ్యిలోని "ఒక థౌజండ్" అన్నాను. టిక్కెటు చేతులోకొచ్చింది. నోటుమారింది. వెనక్కి తిరిగి చూదునుగదా, శంభుదాసు, వైకుంఠం కనిపించారు.

"ఏరోయ్ మీరుకూడా సినిమాకొస్తు న్నారా ఏమిటి?...అన్నట్లు మధ్యాహ్నం రాలేదేం?" అన్నాను.

"అదిసరేగాని......వీరయ్యకి, నువ్వు, యివాళ, ఉదయం, పదిగంటలకి ముప్ఫై రూపాయలు యిచ్చావా?" అన్నాడు వైకుంఠం.

"నిజంగా చెప్పు......నువ్వే నా యిచ్చింది......వీరయ్యకి, యీ నువ్వే నా డబ్బిచ్చింది?" అన్నాడు శంభు.

నాగుండె గుభేలుమంది, ఏదో మోసం జరిగేఉంటుందని తోచడంవల్ల.

"అల్లాచూస్తావేం? వీరయ్యకి డబ్బిచ్చా వుట్రా అంటుంటే" అని తగులుకున్నాడు వైకుంఠం.

"అవును యిచ్చాను."

"నిన్నేంచెయ్యాలిరా యిప్పుడు?"

"ఏం?"

"వీరయ్యకి నాజన్మలో డబ్బు అప్పివ్వ నని నువ్వేగదట్రా మొన్నన్నది, శపథాలతో కూడాను.

"ఆరె...వాడిపెళ్ళానికి ధనుర్వాత మొచ్చి ప్రాణం మీదకొచ్చిందని వాడేడుస్తుంటే ఏంచెయ్యమంటావు యివ్వక. అన్నానను కో నువ్వు చెప్పినట్టుగూడా యిదివరలో."

"ఎవరికిరా ధనుర్వాతం? ధనుర్వాతం వచ్చింది వీరయ్య పెళ్ళానికికాదు. వీరయ్యకే. మన్నమమ్మల్ని ముంచావుగదరా!"

"మీకేమొచ్చిందిప్పుడు——"

"ఏమేమిటి......ఏబ్రాసిపనిచేసి. వాడి మాటలు తెలియవుట్రా నీకు. ఏమన్నాడు అసలు నీదగరకొచ్చి?"

అంతా చెప్పేను. వీరయ్యా సంగతి వాళ్ళకూడా తెలుసు గనుక వాళ్ళేమీ నవ్వ లేదు.

"అసలు సంగతేమిటో చెప్పుదురూ యిందు" అని వేడుకున్నాను.

"చెప్తాంలే ముందు హాల్లోకిపద. సీట్లు దొరకవు," అని నన్ను నెట్టుకుంటూ లోప లికి గుంజుకెళ్లేరు.

సినిమా మొదలెట్టడానికి యింకో అయిదు నిముషాలుంది గనుక. వైకుంఠమే మొదలెట్టి చెప్పేడు —— ప్రొద్దున్నే వీళ్లిద్దరున్నూ, వీరయ్య కలసి రోడ్డుమీద తారసపడ్డారుట. "డబ్బులు కావాల్సవచ్చాయిరా. రఘురాం దగ్గరికి వెళ్లాలనుకుంటున్నాను," అన్నాట్ట వీరయ్య. "వాడు (నేనన్నమాట) నీకు చచ్చినా డబ్బివ్వడు" అన్నారుట వీళ్లిద్దరూ. "మరి ఎట్లా...అవసరమాయె ఏదో పాడివేసి కొట్టకొస్తా" అని వీరయ్య ఎగిరే డుట. "నువ్వు నాలికపీక్కున్నా వాడదమ్మిడీ వ్వట్రాలేవ్. నువ్వు తీసుకురా మేము నెత్తి తెగ్గోయించుకోపోతే అప్పుడను" అని వీళ్లన్నారుట. "ఏమిరోయ్ వీరయ్యంటే మీకుఅని నటులేదే. సాధించుకొస్తేనే ఒప్పుకోండి" అని వీరయ్య. ఇలాగే పందెంఅంటే పందెం అని పంతాలు తెచ్చిపోయేదాకా వచ్చి "నేను తీసుకురాలేకపోతే వీరయ్య నే గా" దని వీరయ్య పట్టుబట్టేడుట.

"అయితే ఒక్క షరతు. మనమిలా అను కున్నామని రఘురాందగ్గర చెప్పకు. మామూ లుగా నీఆచారంప్రకారం బొంకి పట్టుకురా చూద్దాం' అని ఏవో పందేలుగూడా వేసు కుని అక్కడనుంచి ఎవరిదోవన వాళ్ళు విడి పోయేరుట. సాయంత్రం నాలుగయేసరికి నాదగ్గరనుంచి పట్టుకెళ్ళిన ముప్ఫై వీళ్ళకి చూపించి వెళ్ళిమొహం మాడగొట్టేడుట. "కావలిసే రఘుని కనుక్కోండిపోయి—— ఏరోయ్ వీరయ్యమాటంటే మీకేమి తెలిసి నట్టులేను. మనకు డబ్బే పుటమ్మట్రా" అని గడమాయించి వీరయ్య చెక్కేడుట.

వైకుంఠం యిలా చెప్పేసరికి నాకు వీరయ్యమీద అసహ్యం వేసింది. వాడి అఘా యిత్యానికి ఆశ్చర్యంకలిగింది. ఇంతలో చటుక్కున ఒక్క విషయం స్ఫురించింది.

జేబులోని మిగతా రెండుపదిరూపాయల నోటు తీసి చూశాను. అవి నేనిచ్చినవే. ఊసుపోక నిన్న పెన్‌తో వాటిమీద వేసిన మాతమ్ముడి పరీక్షనెంబరు వాటిమీద ఉండనే ఉంది! ★

ఆంతర్యం - అభిమానం

(31-వ పేజీ తరువాయి)

ంట తడిపెటుకుని పాపను తీసుకుని ఇంట్లోకి వెళ్ళిపోయింది.

శ్యామలతో యెలా మాటాడాలో, యేం మాటాడాలో నాకు తోచలేదు. ఆమే నన్ను అడిగింది యెక్కడ వుంటున్నదీ, యేం చేస్తున్నదీ. నేను చెప్పాను. "అంత పల్లెటూళ్ళో పడివుండటానికి మీ ఆవిడ యెలా వొప్పుకున్నది" అని ఆమె ఆశ్చర్యం ప్రకటించింది.

నేను చెప్పాను, నాకు ఆవిడంటూ ఎవరు లేరన్న సంగతి. ఆమె మరీ ఆశ్చర్యపడింది.

"ఎందుచేత పెళ్ళి చేసుకోలేదు?" అని అడిగింది.

ఇలాంటి అసందర్భపు ప్రశ్నకి యేమని సమాధానం చెప్తాను. నవ్వి వూరుకున్నాను.

"త్వరగా పెళ్ళిచేసుకో," అని సలహా యిచ్చింది.

"చూస్తాను," అన్నాను.

ఇలా కొంత సంభాషణ వో క్రమంలో నడచిన తర్వాత నేను అడగదలచుకున్నది అడిగాను. ఆమె అతిసహజంగా, "వెంకట్రావు యూనివర్సిటీలో యం. ఏ. చదువుకుంటున్నాడు," అని చెప్పింది.

"ఎన్నాళ్ళైంది యీ ఉద్యోగంలో చేరి?" అని అడిగాను.

"సంవత్సరం దాటుతున్నది. వెంకట్రావుకి యీ యేడుతో చదువైపోతుంది. నేనూ ఉద్యోగం మానేస్తాను," అని చెప్పింది.

వెంట్రావు శ్యామలకు మరది. వెంకట్రావుతో నాకు బాగా పరిచయంకూడా వుంది. అయితే శ్యామల వెంట్రావుకోసం బ్రతుకు సుఖం ఏదైనా మిగిలివుంటే దాన్ని కాస్తా అమ్ముకుంటోందన్నమాట. వెంకట్రావు వట్టిబుద్ధిహీనుడు. పనికిరానివెధవ. అతడు చదువుకోకపోతే యెవరేడ్చారు. తనసుఖం నుండి వంచితురాలైన ఆమె తన పాపను విడిచిపెట్టి పగలంతా ఆఫీసులో చాకిరీ చేయటానికి కారణం వెంకట్రావు. వెంకట్రావు మీద నాకు చెప్పలేని అసహ్యం కలిగింది.

ఇంకా శ్యామల చెప్పింది. తను ఎనభై రూపాయల దాకా పంపిస్తుందట. ఏదో బుద్ధిమంతుడు కనుక కష్టపడి చదువుకుంటున్నాడు. నాకు ఆ వెంకట్రావు మీద బాగా కోపమొచ్చింది.

శ్యామల ఇంకా ఇంటి విషయాలేవో చెప్పింది. నన్ను ఆరాత్రికి భోజనానికి వుండమన్నది. కాని నేను సెలవుతీసుకుని వచ్చేశాను. ఆ రాత్రే వూరికి చేరుకున్నాను.

మర్రోజు ప్రొద్దున నేను మొట్టమొదట చేసినపని వెంకట్రావుకి ఉత్తరం వ్రాయటం. ప్రపంచ పరిస్థితులూ, నీతి, దయా, సానుభూతి, జాలి అంటే యేమిటో, అవి వ్యక్తుల పట్ల యెప్పుడెప్పుడు చూపాలో, యెందుకు బ్రతకాలో, నిజమైన మానవుడు యెలా బ్రతకాలో, యెన్నెన్నో వ్రాశాను. అప్పటికి నా మనసుకి వూరట కలిగింది. దారుణమైన విషయమేమిటంటే మనిషి తాను ఆచరించలేని సిద్ధాంతాలను ఇతరులకు వుపదేశించటం. నేను యేదో నాకు తోచింది వెంకట్రావుకి వ్రాశాను. నేను సక్రమంగా బ్రతుకుతున్నానా అంటే అది వేరేవిషయం. తరువాత చాలా రోజుల దాకా నాకు శ్యామలవాళ్ళ సంగతులు తెలీలేదు. భగవంతుడి దయవల్ల నేను పట్టుకున్న మొదటి కేసు విజయవంతమైంది. ఆ రోజు నుంచీ క్రమక్రమంగా ఆ పల్లెలో నా యెడల వైముఖ్యం తగ్గిపోయి నా ప్రాక్టీసు కూడా పెరిగింది. ఒక్క సంవత్సరం గడిచేసరికి నేను దిగులుపడవలసిన అవసరం లేకపోయింది. నాకు తృప్తి యేర్పడింది. తరువాత యెప్పుడో నాకు వెంకట్రావు పెళ్ళి శుభలేఖ పంపించింది శ్యామల.

శ్యామల యెప్పుడైనా నన్ను గురించికూడా అనుకుంటుంటోందికదా అని నేను సంతోషించాను.

తరువాత కొద్దిరోజులకు నా ప్రాక్టీస్ బాగా పెరిగిపోయి వూపిరిపీల్చుకునేందుకు కూడా తీరిక లేకుండా పోయింది. తరువాత కొద్దిరోజులకు వోక ఆపరేషన్ సందర్భంలో రోగినితీసుకుని నేను జిల్లా కేంద్రానికి వెళ్ళాను. ఆపరేషన్ విజయవంతమైంది. నాకు పూర్తిగా తీరికలభించింది. శ్యామలను చూసివద్దామని సాయంకాలంపూట వెళ్ళాను. శ్యామల తన కుఱ్ఱాడితో ఆడుకుంటున్నది. కుఱ్ఱవాడు పెద్దవాడైనాడు. ముద్దుగా తప్పటడుగులు వేస్తున్నాడు. శ్యామల వాణ్ణి నవ్విస్తూ తాను నవ్వుతున్నది. నన్ను సాదరంగా ఆహ్వానించింది. నేనువెళ్ళి కూచున్నాను. శ్యామల ఉద్యోగం మానేసిందట. అందుకు నా కెంతైనా సంతోషంకలిగింది. పావుగంట గడిచినతరువాత నాకు కాఫీ తీసుకొచ్చి యిచ్చింది. కాఫీ చప్పరిస్తూ నా మనసు యెంతో ప్రశాంతిని అనుభవిస్తుండగా "వెంకట్రావు ఏమంటున్నాడిప్పుడు?" అని అడిగాను. శ్యామల దిగులుగా, తమాషాగా నవ్వింది.

"కొత్తగా పెళ్ళైంవచ్చిన వాళ్ళంతా యేమంటారు. అతడూ అదే అంటున్నాడు. అప్పుడు నీకేం తెలుస్తుంది," అని నవ్వింది. నేనూ యెందుకో నవ్వాను.

"నీవు ఉద్యోగం మానేశావుకదా, నీకు యెంతపంపిస్తున్నాడిప్పుడు?" అని అడిగాను.


"ఏమీ పంపించటంలేదు. నేనే వద్దన్నాను" అన్నది.

నా మనసు మూలిగింది. వెంకట్రావుమీదా కోపమో, అసహ్యమో, యేదో నిర్వచింపరాని జుగుప్సా కలిగాయి.

నేను ఏదో ఆలోచించటం కనిపెట్టి శ్యామల అన్నది. "వెంకట్రావు ప్రతినెలా ఒకటో తారీకునే జీతం తీసుకోగానే బాబు పేర ఎనభై రూపాయలు బ్యాంకులో వేస్తున్నాడట. నేను వద్దనికూడా ఉత్తరాలు వ్రాశాను. కాని ప్రతినెలా నాకు తెలుస్తూనే వుంది. బాబు పెద్దవాడై పెద్ద చదువులు చదువుకోవాలని అతడి వుద్దేశ్యమట."

శ్యామల దిగులుగా చెప్పింది. నేను అప్రతిభుణ్ణయిపోయాను. మనసుకి నిర్వచింపరాని బాధపడుతుంది వెంకట్రావుని కూర్చి అలా తలచినందుకు. శ్యామల చెప్తున్నది: "డబ్బుదేముంది! భగవంతుడు యెలా రాసిపెట్టివుంటే అలా జరుగుతుంది. అభిమానాలు ఎక్కడనుంచి కొనుక్కొని వస్తాము. అభిమానం డబ్బుతో వస్తుందా—ఈ వరకు నేనంటే వెంకట్రావుకి యెంత అభిమానమో—ఇప్పుడు కొద్దిగాకూడా అభిమానంలేదు. పరాయివాడయిపోయినాడు." ఆమె కళ్ళలో యెంత దిగులో చెప్పలేను. ఎంతో బాధగా చెప్పింది.

నాకు చాలా ఆశ్చర్యమైంది. ఆమె అజ్ఞానం చూసి నాకు జాలికూడా కలిగింది. ఇలా ఆలోచిస్తుందేం! శ్యామల కన్నీళ్ళు తుడుచుకుంది. నేను శెలవు తీసుకుని వచ్చేశాను. దారిలో ఆలోచించాను. వెంకట్రావు ఇలా మారిపోవటానికి కారణం నేనే నేమోనని, నేను వ్రాసిన ఉత్తరమేమోనని, అంతే వో దిన నాతో తనను గురించి యేం చెప్పిందో అనే భావనే నేమోనని నాకు తట్టింది. నన్ను నేను తిట్టుకున్నాను కూడా ఆ ఉత్తరం యెందుకు వ్రాశానా అని. అలాంటి ఉత్తరాలవల్ల అటువంటి మనుషులు మారిపోవటం మానవ ప్రకృతికి విరుద్ధమైన విషయమేమీ కాదు. కాని నాకిప్పుడు వెంకట్రావుమీద యేమీ కోపంలేదు. ★



వనితాలోకం

విద్యార్థుల అల్లరికి కారణం ఏమిటి?

విద్యార్థినుల అవస్థలు తెలియచేస్తూ ఒక విద్యార్థిని వ్రాసిన వ్యాసం పురస్కరించుకొని పలువురు దానిని నిరసిస్తూ, ఆక్షేపణ తెలుపుతూ, సానుభూతి వెలిబుచ్చుతూ, క్షమాపణలు చెబుతూ లేఖలు వ్రాశారు. వాటిలో విద్యార్థి యువకులు వ్రాసిన లేఖలు కొన్ని సంగ్రహంగా ఈ క్రింద పొందుపరుస్తున్నాము.

"రెండు చేతులు కలిస్తేగాని చప్పట్లు కావు" అన్నట్లు లోపాలు ఆడవారిలోను మగవారిలోను వుండబట్టే పాఠశాలల్లో వారి యొక్క అన్యోన్య సహకారాలు కొరవడాయి.

ఆడపిల్లలను మొగ విద్యార్థులు ఏడిపిస్తున్నారంటే కారణం ఏమిటి? దానికి ఒక్క మొగపిల్లలే కారణమా? ఆడపిల్లలకు అందులో పాత్ర లేదా? అని ఆలోచించి చూస్తే ఆడపిల్లలదే ప్రముఖ పాత్ర అని తేటతెల్లమవుతుంది.

"సహనమూ, లజ్జ, బిడియం, పొందిక అణకువ," కల వారిగా చిత్రించబడినారుకదా! అట్లా ఈ కాలంలో చదువుకొనే అమ్మాయిల్లో ఎంతమంది వుంటున్నారో ఆలోచించండి. పూర్తిగా లేదనీ చెప్పడం లేదు. కొందరమ్మాయిలను చూస్తే "అక్క" అనో లేక "చెల్లాయి" యనో పిలవబుద్ధవుతుంది. ఆడపిల్లలను ఏడిపించడమనే బుద్ధి మగవిద్యార్థులలో నాటుకుపోయింది అంటే కారణం ఆ అమ్మాయిల [illegible]నే. కాబట్టి విద్యార్థినులంతా తామెందుకు పాఠశాలలకు పోతున్నారో మరచిపోకుండా, పురుషుల ముందు స్త్రీ ఎట్లా ప్రవర్తించాలో గుర్తుంచుకొని, తామొచ్చిన పని చూచుకొని తమదారిన తాము పోతుంటే ఎవరేమంటారు? ఏమనగలరు?

అణకువగా తలవంచుకు పోయేవారు కూడా గేలి చేయబడవచ్చు. అట్లా జరిగినపుడు అతిప్పుడు మా సోదరులదేనని ఒప్పుకుంటాం. అటువంటి సోదరులకు మేం కూడా సలహా ఇస్తునే యుంటాం, "అటువంటి అమ్మాయిల జోలికిపోతే పాపం భాయి" అని.

కాబట్టి చదువుకునే అమ్మాయిలు మగపిల్లల్లో పోటీపడాలని వుద్దేశ్యంలో కాక, భవిష్యత్తులో సంసారాన్ని మరింత శోభాయమానంగా దిద్దుకొనేందుకు కావలసిన జ్ఞానాన్ని సంపాదించుకోవాలనే దృక్పథంతోనూ, అవసరమయితే స్వపోషణ చేసుకోగల సమర్థత సంపాదించుకోవాలనే వుద్దేశ్యంలోను చదువుతారనీ, తల్లిదండ్రులు [illegible] పాఠశాలలకు పంపుతున్నట్లుగా అనుపించి తమ్ముళ్ళంగా మగపిల్లల చేత నవ్వులపాలు కారని, కోరుతున్నాను.

సీతాపతిరాజు. విశాఖపట్టణం.

ఎవరు బాధ్యులు?

స్త్రీలకు ప్రత్యేకంగా, పాఠశాలలు, కళాశాలలు, వున్నప్పటికీ, (కొన్నిచోట్ల లేవులెండి) మగవారి కాలేజీలకు వచ్చి చేరడమంటే కోరి బురదలో దిగడమే అవుతుంది. సాధారణంగా మెడికల్ కళాశాలలలో ఇరువర్గాలవారికి పరిచయం వుండితీరుతుంది. ప్రతియొక్కరు తమ గౌరవము కొరకు ఒకరినొకరు గౌరవించుకొంటారు. ప్రేమ అనేది ఇరువురికీ సంబంధించినది గాబట్టి ఒక వేళ అటువంటివి జరిగితే అవి ఇరువురి చిత్తవృత్తిపై ఆధారపడి వుంటుంది. అంతేకాని ఈ సోదరీమణి విద్యార్థులపై నిందమోపడం చాలా అన్యాయం.

పైగా ఈనాటి విద్యార్థినుల "డ్రెస్" లు చూస్తుంటే హాలీవుడ్ చిత్రాలలో నటించే 'మేరిలిన్ మన్రో', 'రీటా హేవర్త్' మొదలయిన తారలు జ్ఞాపకమొస్తారు. ఇటీవల నెల్లూరు కళాశాలలో జరిగిన ఒక ఉదంతం వివరిస్తాను. ఒక సోదరి సినిమాతారలాగ అలంకరించుకొని కాలేజీ ఆవరణలో అడుగు పెట్టేటప్పటికి ప్రిన్సిపాలుగారు ఆమెను పిలిచి పెట్టుకోవలసిన నాలుగు చివాట్లు పెట్టేటప్పటికి ఆమె ఏడుస్తూ తిరిగి వెళ్ళిపోయింది. 'అతి ఆకర్షణీయంగా అలంకరించుకొని రాకూడదు' అని అంతట ప్రిన్సిపాలుగారు ఒక నిబంధన కూడా పెట్టారు.

విద్యార్థుల మనస్తత్వం తెలిసిన సోదరి అతిగా అలంకరించుకొని రావడమంటే ఆమె ఉద్దేశమేమిటో ఆ విద్యార్థినే చెప్పాలి. ఇటీవల కొత్తగా దీనిలో కూడా సోదరీమణుల ప్రత్యేకంగా విద్యార్థినుల, పంతులమ్మల 'డ్రెస్' అలంకరణలను గూర్చి ఒక బిల్లు ప్రవేశపెట్టినట్లు జ్ఞాపకం. యిటువంటి వాటికంతా విద్యార్థులు బాధ్యులా? లేక విద్యార్థినులా? చదువరులే నిర్ణయించాల్సి వుంటుంది.

అభినవ్యరావు (నెల్లూరు)

పొరపాటు

మీరు వ్రాసిన వ్యాసం చదివి బాగా అర్థం చేసుకున్నాను. కాని మీరు పూర్తిగా ఆగ్రహావేశముతో వ్యాసాన్ని నింపినారు. బహుశ మీకీపద్యము జ్ఞాపకమున్నదని తలంచుతాను "విద్య యొసగును వినయంబు".

మీరు ఆవేశపూరితులై విద్యార్థుల తల్లిదండ్రులను కూడా విమర్శిస్తూ వ్రాసారు. ఇది చాల విచారించవలసిన విషయము. ప్రతివారు (తల్లి, తండ్రులు) తమ బిడ్డలు బాగుపడి, మంచి పేరుతో వృద్ధికిరాగలరని, ఫలానావారి పిల్లవాడు బుద్ధిమంతుడనే పేరు ప్రతిష్ఠలతో వర్ధిల్లాలనే తలంపుతో, ఇంటికి దూరమైనా ఎన్ని ఆర్థిక సమస్యలకు లోనవుతున్నా, కాలేజీకి కూడా అవసరమని తలంచి పంపుతారు. కాని మీ పొరపాటు వేశములతో కూడిన వ్యాసములో వారి (తల్లి దండ్రుల) ఆశయములన్నియూ బూటకము లనునట్లుగా, మొదలు తెగిన తరువులలె పడవేయ ప్రయత్నించారు. ఈ విష

యంలో ఆ తల్లి, తండ్రులెంతగా నొచ్చుకుంటారో గ్రహించలేక పోయారా? ఏవిషయములోనైనను తొందరపాటుతో మనము కార్యమును సఫలీకృతం చెయ్యలేమనిగట్టిగా చెప్పగలను.

ఈవిధముగా వ్రాస్తుంటే నీ వ్యాసమును వెంగ్యపరుస్తూ మగవారిని సమర్థించుచున్నానని పొరపడకండి. మీరు బుద్ధిమంతులని సమర్థింప చూచినచో నేను చాల అవివేకినౌతాను. మగ వ్రాసేవాటి బోర్డులపై, కాగితములపై పేర్లువ్రాసి, అసహ్యముగా ప్రవర్తించుట చాల బాధాకరముగానే ఉంటుంది. క్రొత్తల్లో నేనుకూడావీటిని చాల అవమానముగా తలంచి బాధపడేదాన్ని, కాని ఇప్పుడు చిన్నపిల్లలుగా ప్రవర్తించే వాళ్ళ కొంటెచేష్టలు నాకు నవ్వుతెప్పిస్తుంటవి అసలు లెక్కలోనికి తీసుకోకుండా ఊరుకుంటే వాళ్ళేతోకలు ముడుస్తారు.

నేనొక ప్రశ్న అడుగవచ్చు ననుకుంటా! ఏమంటే మీరు వ్రాసిన చివరిమాటలను మీ రెందుకు అమలుపర్చకూడదు. మీతోటి సోదర విద్యార్థులను పిల్చి, సమావేశపర్చి "మేముకూడా మీఅక్క చెల్లెళ్ళవంటివారము. మమ్మల్నెందుకు ఈవిధముగా బాధించి, ఏడ్పించుతారు!" అని వాళ్ళకు నెమ్మదిగా నచ్చచెప్పండి. అప్పుడు తప్పకుండా సోదర విద్యార్థుల ప్రవర్తనలో మార్పు వస్తుందని తలంచుతాను.

వి. సుచరితాదేవి.

సోదరవిద్యార్థుల తరపున...

ఇలాటివి చాలా సాధారణముగా జరుగుతునే ఉంటాయి. కాని వాటిలో అన్నీ జరిగేవి కావు. జరిగినవీ కావు. ఏవిద్యార్థి అయినా, ఏమనుష్యుడు అయినా తనకేవిధమయిన అవమానం జరుగనిదే తత్సంబంధమయిన పతీకారాంతం ఏదియూ తలపెట్టడు "స్త్రీలను వెడగొట్టాలనే ఉద్దేశం పురుషులలో బాగా నాటుకు పోయింది"అని వారు అన్నారు. కాని అది సమంజసము కాదు.



కొత్తధాన్యం

—చిత్రం : ఎమ్. ధనం]

"తాము చదువుతో టివారిని చదువనీయరు" అనే విషయంపై నేను వారితో పూర్తిగా విభేదించను. అంటే విద్యార్థినులు సామాన్యంగా చాలాశ్రద్ధగా వినేవారయి ఉండాలి. కాని విద్యార్థుల, కంటె విద్యార్థినులే ఎక్కువ గొడవచేస్తుంటారు.

తల్లిదండ్రులు శిక్షణయిస్తున్నారో లేదో అనేది కూడా చాలాతప్పు. ఏతల్లిదండ్రులయి తమకుమారుడు చెడిపోవాలని కోరుకుంటారా? వారూ, తమకుమారులు బాగుపడుటకే బడికి పంపిస్తున్నారు.

విద్యార్థినులు సైకిలు ఎక్కితే విద్యార్థులు అపహాస్యం చేయుమాట వాస్తవమేకాని దానిని సీరియస్‌గా తీసుకొని ఇలా వ్రాయటం చాలాపొరబాటు. విద్యార్థులు చిన్నపిల్లల చేష్టలవలన మొదట 4, 5 రోజులు గేలిచేస్తారు. దానిని ఖాతరుచేయకుండా తమదారిన పోవటం విద్యార్థినులకు చాలాఉత్తమం.

కాబట్టి ఏదైనా, స్కూలులో రగడజరిగితే అప్పటి హెడ్మాస్టరు, టీచర్లు విచారణచేసుకొంటారు. వారు అక్కడున్నది దేనికి? ఇట్లాంటివి జరుగకుండా చదువు నేర్పేందుకు. విద్యార్థినులు చాలాబుద్ధిమంతులు కోమలహృదయులు కాబట్టి విద్యార్థి సోదరులవలన ఏదైనా తప్పుజరిగితుంటే వాటన్నిటికి నేను క్షమాపణ కోరుతూ, ఇకముందు ఇటువంటి ఫిర్యాదులు రాకుండా విద్యార్థినులుసహాయపడతారని ఆశిస్తున్నాను—

"ఒకవిద్యార్థి" (ఖమ్మం మెట్టు).

ఊహ మంచిదే

"పాపం! ఒక విద్యార్థిని కొత్త పాట అనుకుని పాతపాటనే "విద్యార్థినుల బాధలు" శీర్షికలో పాడింది. పాట బాగా నేర్చుకున్నా,

★ “విద్యార్థినుల బాధలకు కారణం” ★

“హిట్” మాత్రం కాలేకపోయినందులకు విచారంగా వుంది. విద్యార్థినుల బాధలు ఆమె వ్రాసినవిధంగా జరిగినా, జరుగుతున్నా, జరుగకపోయినా, దానిని నిరోధించబోవటం, సముద్రానికి వారధి కట్టటం లాంటిది. విద్యార్థి దశలో, అనగా యౌవనం సంప్రాప్తించే తొలి రోజుల్లో ఆడపిల్లలను చూసి మగపిల్లలకు, మగపిల్లలను చూసి ఆడపిల్లలకు, ఏడిపించాలని కొంచెంగానైనా బుద్ధిపుట్టటం, కేవలం యువకరకంతో కూడిన వుద్రేకం; చిలిపిచేష్టలే గాని, వారు చెడిపోవాలనీ, యితరులను చెడగొట్టాలనీ మాత్రం కాదని, సహృదయ సహోదరి గుర్తుంచుకోవాలి.

ఏది ఎటావున్నా, యిందులో తప్పంతా మగవాళ్లదే అంటే మాత్రం సమంజసంగా కనిపించదు. వారి వారి స్థానబలాన్నిబట్టి వారు విజృంభించి యితరులను లోకువచేసి ఆట పట్టిస్తూనే వుంటారు. కామన్‌స్కూల్సులో గరల్సు ఎక్కువగా వుంటారు గాబట్టి; మొగపిల్లలు వాళ్లని ఏడిపించినా, అవకాశము వస్తే ఆడపిల్లలూ అందుకు ఏమాత్రం తీసిపోవటం లేదు.

కాబట్టి ఒకళ్లమీద ఒకళ్లు కారాలూ, మిరియాలూ నూరి ప్రయోజనం లేదు. ఇందులో ఏ ఒక్కరూ తీసిపోయిన వాళ్లు లేరు; కేవలం తాత్కాలికంగా చేసే చిలిపిచేష్టలు తప్ప. అయీడు దాటిపోతే మళ్లా చెయ్యమన్నా చెయ్యలేరు. దీనికి ఒకటే వుపాయం వుంది: “మొండివాడు రాజుకన్నా బలవంతుడు” అని తెలుసుగా, స్థానబలం తక్కువగా వున్నప్పుడు, యిరిటేట్ కాకుండా వినీ విననట్లు వాలుగుపార్లు వూరుకుంటే అవతలి వాళ్లకి విసుగుపుట్టి వాళ్లే వూరుకుంటారు చచ్చినట్టు. మనం యిరిటేట్ అయినకొద్దీ, అవతలివాళ్లను ఎంకరేజ్ చెయ్యటమే గానీ ఏమీ వుండదు.

వేదాన్తం రాధాకృష్ణమాచార్యులు

రన్నింగ్ కామెంటరి

నేటి విద్యార్థులలో చాలమంది స్కూలుకి చదువుకోవడానికి రారు. ఏదో షోకిళ్ళాలా వేషాలు వేసుకుని ఆడపిల్లల్ని ఏడిపించడానికే వస్తున్నట్టుంది. దచ్చినాడే తలిదండ్రులు జీతంకట్టి మా బాబుమ్మల్ని వుద్ధరిస్తాడని బడికి పంపుతే, స్కూల్లో వీళ్ళు చేసే ఘనకార్యం ఆడపిల్లల్ని అల్లరిచేయడం.

ఒక అమ్మాయి పేరు మరియమ్మ. మరియమ్మ అంతా మరిడమ్మగామార్చి మరిడమ్మ, మరిడమ్మ అని వుడికించేవారు. స్కూలుకి వస్తుంటే విద్యార్థినుల వెంటబడి నానాకూతలు కుయ్యడం, అట్లాగే ఒకసారి మా స్నేహితురాలు స్కూలుకి వచ్చేస్తుంటే ఒక అబ్బాయి వెంటబడి “నీజడలో మరువం ఎంత వాసనవేస్తుంది. ఒక రెమ్మ ఇటుపడేదూ వాసనచూస్తాను. దేవదాసు సినీమా వచ్చినట్టుంది. నాకు తీసుకెళ్ళవూ? (ఈ అమ్మాయి సినీమాకే వెళ్లలేదండి) అసలే ఈ అమ్మాయి భయస్థురాలు. భయంతో నోరు మూసుకుంది. ఇంతకంటె చెయ్యగలిగిందే ముంది) ఓహ్! మాట్లాడవూ? మాట్లాడితే నోట్లో ముత్యాలు రాలిపోతాయా” అని ఆ అమ్మాయిని స్కూలు వరకూ వెంటాడేవాడు. ఇదంతా హెడ్‌మాష్టరు గారికి రిపోర్టు ఇస్తే మరీ రెచ్చిపోతారు. ఇట్లాగే ఒక అమ్మాయి హెడ్‌మాష్టరు గారికి రిపోర్టు ఇస్తే అప్పటికి చివాట్లుతిని స్కూలువిడిచేసరికి పెదముద్దల్లా వెంటబడ్డారీ అమ్మాయివెంట.

ఈవారం పత్రికలో విద్యార్థినుల బాధలు అన్న వ్యాసం చదువుతూంటె ఇప్పటికి విద్యార్థులలో ఈగుణం పోలేదా? మరెప్పటికి వాళ్ళలో మార్పురాదా? అనిపించింది.

పట్నాయక్ —

* * *

‘ఆపండి అభాండాలు’

నూతినిపాలించే మండూకమహారాజు “ప్రపంచమంతా నూతిలాగే ఉంటుంది” అనుకున్నవిధంగా ఉంది.

మీరు తమకు సంభవించిన రెండుమూడు అనుభవాలను ఆధారంగా తీసుకొని దేశంలోని విద్యార్థులందరిమీద అభాండాలు వేయడం పొరపాటవడంలో సాహస మేమీ లేదనుకుంటాను. మామూలుగా జరిగే విషయాలను పత్రికాముఖంగా ప్రజలకు తెలపడం సబబే! అయినా వ్రాసింది శ్రద్ధగా చదివి వేసి అభాండాలు నిజమని నమ్మేవారు నేటి పాఠకులలో నాస్తియని సోదరిమణులు తెలిసికోలేక పోయినందుకు విచారిస్తున్నాను.

నేడు పరీక్షలలో తప్పే విద్యార్థులలో ఎక్కువమంది ఏ కారణంతో తప్పుతున్నారో ఆలోచించండి.

ఆడవారు బొంకితే గోడకట్టినట్లు, మగవారు బొంకితే తడిక అన్నసామెత కాలేజి-హైస్కూళ్ళలో మాత్రము అక్షరాలా వర్తిస్తుంది. తమకు గిట్టనివారైతే ఏది ఏపాపమెరుగని వారిని కూడ మాష్టర్లచేత చివాట్లు పెట్టించే హక్కు వీరికుంది. కారణమేమంటే వీరిబొంకు బంకలాగా అతికిపోతుంది. తప్పుచేసిన వాండ్లకు చెయ్యని వాండ్లకూ మాష్టర్లచేత దండనకాక, లేనిపోని అభాండాలకు ఈ విధంగా పత్రికాముఖంగా గురియగుట కేవలం వీరి గురవృషం

వీరి కష్టమైనవారు ఎంత గోలచేసినా వీరికి చిన్నికృష్ణుని చిరుగజ్జల మ్రోతలా వినిపిస్తుంది.

విద్యార్థులు—విద్యార్థినులు కలసి ఒకచోట చదువుకొనుచున్నప్పుడు తప్పొప్పులు సంభవమని చెప్పకతప్పదు అట్టి పరిస్థితుల్లో వీలైనంతవరకు సరకు ప్రయత్నించాలి. ప్రతి చిన్నవిషయానికి బయటపడి ఒకరిమీద ఒకరు అభాండాలు వేసుకోవడం భావ్యం కాదని సోదరికి నాహితవు. తమకున్న స్వల్పానుభవముతో పేదీర్ఘాలోచన లేకుండా ఇలా వ్రాయడం సమంజసము కాదని కూడా నాహితవు. తీగకదిపితే డొంకంతా కదులునను విషయం గుర్తించుకొని యికనైన అభాండాలు ఆపుతారని ఆశిస్తున్నాను.

బి. కోటేశ్వరరావు చౌదరి, గుంటూరు.

* * *

“విద్యార్థినుల బాధలు”అను దానిక్రింద ఒకానొక విద్యార్థిని వ్యాసం నన్నెంతో ఉత్తేజపరచింది. ఆసోదరికి నా ధన్యవాదాలర్పిస్తున్నాను.

యీనాడు విద్యార్థులు కాలేజీలకు వెళ్ళటం ముఖ్యంగా చదువుకోసము కాదు. అమ్మాయిలకోరకు. నీటుగా “టక్ ఇన్” చేసుకుని, బూటు వేసుకుని బయలుదేరుతారు పోజులుకొడుతూ.

త్రిపురనేని నరసింహారావు చౌదరి, (సోమవారప్పాడు).

వనితా వాణి




రేపువేపు చూపు సారిస్తే

"ముందుచూపు ఎందుకు? తల్లికి బిడ్డ బరువా? చెట్టుకి కాయ బరువా? అని నుడి విన పెద్దలు మందబుద్ధులా" అంటూ, గంగరాజు వెంకట కృష్ణయ్య గారు గుంటూరు నుండి వ్రాశారు. సామెతలు సందర్భాన్ని అనుసరించునవి. అతివృష్టి అనావృష్టి, మంచి ఎక్కువ అయితే మజ్జిగ పల్చన, గాలిలో దీపము పెట్టి దేవుడా నిల్పు అంటారా? ఇలాగే మనకు కావలసిన దానికి కావలసిన సామెతలు. గాంధిగారి స్వీయచరిత్ర చదివి ఆచరించగలగాంధీలు ఎందరున్నారు? గాంధిగారి కుడిభుజము అయిన నెహ్రూగారు ఒకనాడు "డిస్కవరీ అఫ్ ఇండియా"లో 'మన దేశమునకు సంతాన నిరోధము అవసరము లేదు. ఎంత జనాభా అయినా భరించగల భూమి, ప్రకృతి సంపద వుంది' అన్నారు. కాని అయినే ఈనాడు శాస్త్రజ్ఞులను సలహాలు అడిగి కుటుంబ నియంత్రణ అవసరము అని ఎంతగానో చెపుతున్నారు. కుటుంబ నియంత్రణము కొరకు ద్వితీయ ప్రణాళికలో 5 కోట్లు రూపాయలు కేటాయించబడింది. ప్రపంచ శాంతిదూత నెహ్రూ మందబుద్ధులా?

మన పురాణాలలో కూడా ఈ సంతాన నిరోధము కోసం కొన్ని నియమాలువున్నవి. శాస్త్రవిజ్ఞానము నమ్మినట్లు ఈనాటి ప్రజలు పురాణాలు నమ్మరని మన నెహ్రూగారు అమెరికానుండి ఈ విషయమై పరిశోధన సల్పిన డాక్టరు స్టోన్సును రప్పించారు. వారు కూడ మన పురాణాలలో చెప్పిన లెక్కలకు సరిపోల్చు లెక్కలు చెప్పినారు.

ఈనాడు ఈ దేశంలో కుటుంబ నియంత్రణ పదరులకంటె శిశుహత్యా పాతకానికి వడిగట్టే తల్లులు వున్నారు. ప్రపంచజనాభా ఎంత పెరుగుతుందో ఆలోచించిన ఈ సమస్య అవసరము గుర్తించవచ్చు. ఈలాగే ప్రపంచజనాభా పెరుగుదల సాగిన 200 సంవత్సరాలకి భూమిమీద మనుషులు నిల్చోటానికి కూడ స్థలము చాలదని శాస్త్రజ్ఞుల అంచనా. ఒక్క మన భారతదేశంలోనే గంటకి పదివేలు చొ. అనగా రోజుకి రెండు లక్షల నలుబది వేలు పుడుతున్నారు. ఇతర దేశాలలోనే కాదు, సంతానము లేనివారికి మన దేశములో ఆపరేషనులు చేస్తున్నారు. పశుసంపద తగ్గకుండ కృత్రిమ ఉత్పత్తి చేస్తున్నారు. పంటల పోటీలు, ఎరువుల సప్లయి ఋణాలు ఇచ్చి ప్రభుత్వము ప్రకృతి సంపద పెంపొందింప చేస్తున్నది. కాని వైద్యవిజ్ఞానము పెరిగి మరణసంఖ్య తగ్గింది. జనసంఖ్య ఎక్కువ అయింది ప్రజలకు సుకుమారితనము, సుఖములు, జీవనవ్యయము పెరిగాయి నిన్న పోయి నేడు. నేడుజరిగి రేపురాక తప్పదు. ఇది మారని సత్యం. నిన్నటి, నేటి అనుభవాలు రేపటికి. నిన్నటిది నేడు అక్కరలేక పోవచ్చు, రేపు అవసరము కావచ్చు. పాపము, పుణ్యము, నీతి, నియమము, దయా ధర్మము భారత సాంప్రదాయము. కాదనగల వాక్కు ఎవరికీ లేదు. కాని చంద్రమండలం యాత్రలకాలములో మనము వున్న చోటనే వుంటే విలువలేదు. పరిస్థితులకనుకూలముగా ముందడుగు వేయాలి. అనాదే దరిద్ర భారతదేశములో ప్రతి పౌరునకు తిండి, గుడ్డ, ఇలు, విద్య, అమరి మనము కలుగనే సోషలిజం లభించుతుంది. లేకుంటే ఈనాటికి ఎంతో వెనకబడిన భారతదేశము ఇంకా ఎన్నో సంవత్సరములు వెనుకకు వెళ్ళాల్సి వస్తుంది. తల్లికి బిడ్డలు బరువా అనే ప్రశ్న ఆర్థికముగా బాగా లేక శరీర ఆరోగ్యము వున్నవారికి అధిక సంతానవర బాగా లేకపోయిన వారికీను. మనము తరగతి కుటుంబాల గతి ఏమిటికి? కొన్నిసార్లు దరిద్రబాధ వలన బిడ్డలను చంపితాన్ని చచ్చిన తల్లుల వార్తలు వింటూ వుంటాము. తిండిలేక, గుడ్డలేక, ఇలులేక, వైద్య సౌకర్యము లేక అల్లాడే ప్రజలను చూచి తగు సలహా ఇవ్వమని [illegible].

సూర్యదేవర శకుంతలాదేవి.



కోల్ గేట్ - పామాలివ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ (బొంబాయి)కు జనరల్ మేనేజర్ గా నియమితులైన శ్రీ వేణుగోపాల్ లక్ష్మణ్ కొడికల్. కోల్ గేట్ సరుకులన్నీ ప్రస్తుతం భారతదేశంలోనే తయారవుతున్నాయి. కంపెనీలో ఉన్న 260 మంది సిబ్బందిలో ఇద్దరుమాత్రమే విదేశీయులు.

ముందు చూపు

సి. ఉతిరగారు వ్రాసిన ముందుచూపు చదివినాము. ఆమె ముందుచూపు వ్రాసి ముందుచూపు చూపించినారు కాని దానివల్ల వచ్చేబాధలను కనుగొనలేక పోయినారు. మేము ఎరుగున్నవారిలో ఒకరు ఇలాగే ఆపరేషన్ చేయించుకొన్నారు. కాని వారికి ఒక్కటే ఆడపిల్ల. ఆమె ఆ పిల్ల తరువాత ఐదు ఆరు నెలలకు చనిపోయినది. ఇంకొకరు నలుగురుపిల్లలు ఉన్నారు కదా అని ముందుచూపు చూపినారు. ఒక పిల్లడు చనిపోయినాడు. కాని ఇంకొక పిల్లవాని వంటోకూడా బాగుండక పోవటముతో వారు ఇప్పుడు ముందుచూపు ఎందుకా అని బాధ పడుచున్నారు. ఈ ఆపరేషన్ మొగవారు చేయించుకొనటితో వంట్లో బాగుండక సంపాదన తగ్గిపోవుచున్నదట. ముందుచూపు చూచువారు కొంత వెనక చూపుకూడా చూస్తారని తలంచుచున్నాను.

సి. పాప.

డోర్ మాట్స్

ఆర్. సుబ్బరామయ్యగారు కొబ్బరుతుముకునే డోర్ మాట్స్ తెలిసినవారు వ్రాయమని వనితావాణిలో వ్రాసినారు. నాకు తెలిసినవిధముగా నేను చెప్పుచున్నాను.



వనితావాణి

కొబ్బరికాయల ఎండుపీచును బాగు చేసుకొనవలయును. బాగుగా ఉండ వలయును. ఆ పీచును బాగుగా ఎండపెట్ట వలయును. ఎండపెట్టినచో విడదీయుట సులభము. ఒక పెద్ద బుట్టెడుపీచు కావల యును.

తయారుచేయువిధము : విడదీసిన పీచును మూడుగుప్పెడలు తీసుకొని ఒక్కొక్క పాయ ఒక్కొక్క గుప్పెడు పెటవలయును. మూడు పాయలకు ముందు దారముకటిన తరువాత జడలాగ అలుకొనుచు ప్రతి మధ్యపాయకు గుప్పెడుపీచు కలుపుచూ వచ్చినజడ తయా రగును. ఆ జడను గుండ్రముగా చుట్టుకొని చూచుకొని తనకు కావలసినంత అలుకొన వలయును. వస్తసంచులు కుట్టె దబ్బనము సన్నపాటితాడుతో (పీచు కలరు తాడుతో) మధ్యబెజ్జము లేకుండా గట్టిగా చుట్టచుట్టు కుంటూ ప్రతిచుట్టుకు నాలుగు వేసు కుంటూ రావలయును. చివరికొన మలిపి కుట్టుకొనవచ్చును. లేకపోయినచో జంఖానా పట్టాగాని, గోనె పట్టాగాని వేసి కుట్టుకుంటె చివరికొన కనపడకుండా ఉంటే బాగుంటుంది. జడ లావుగా అలినచో బాగుగా వుండును. చాలా కాలము ఉండును.

పి. వి. రంగనాయకమ్మ.

విజయపురి. నార్త్.

* * *

సి. ఉత్తరగారు వ్రాసిన, ముందు చూపు గురించి 17-12-58 వ తేది పత్రికలో గంగరాజు వెంకటప్పన్నయ్యగారు వ్రాసినది చదివాను పూర్తిగా ఏకీభవించలేకపోతున్నాను.

పి. యం. దేవి, (జంషెడ్ పూర్.)

రౌర్కెలా ఆంధ్రుల కార్తీక వినోదాలు

రౌర్కెలా ఉక్కు కర్మాగారంలో పని చేస్తూ యాంత్రికంగా జీవితాన్ని గడుపుతున్న ఆంధ్రులకు, నవంబరు 23 వ తేది ఒక పర్వదినం. ఆనాడు రౌర్కెలా ఆంధ్ర సమితి ఆధ్వర్యాన పటణానికి మూడు మైళ్ళ దూరములో ఉన్న "జీర్ పానీ" గ్రామ పరిసరాన్నున్న కొండమీది చిటడవిలో కార్తీక వన సంతర్పణ జరిగింది.

పురుషులు, స్త్రీలు, పిల్లలు మొత్తం 200 లకు పైగా ఉదయం 8 గంటలకల్లా చేరుకున్నారు. ఉదయం ఫలహారం, అదయ్యాక, బాడ్మింటన్, చెడుగుడు, చదరంగం, రింగ్ టెనిస్, పేక మొదలైన వినోదాల్లో అందరూ పాల్గొన్నారు. అన్నిటికన్నా ముఖ్యమైనది ప్రకృతి సౌందర్య పరిశీలన. ఇది చాలా అందమైన జాగా నదియొక్క రెండు పాయలు ఇక్కడ కలుస్తాయి. తీవిగా పారుతూ నది, దాని కిరుప్రక్కలా కొండలు, చిట్టడవులు—ఎటు చూసినా కన్నుల పండువుగా పచ్చదనమే.

ఫాన్సీ డ్రెస్ లో శ్రీ చలంగారి "బామ్మ" వేషం అందరి మన్ననలనీ అందుకుంది. స్త్రీలందరికీ విశ్రాంతి. వంటపనంతా ఆ రోజు, రోజూ ఏవో లోటు పాట్లెంచే పురుషులదే. వలభీమ పాకాన్ని జ్ఞప్తికి లేకపోయినా, అంతపనీ అయింది.

ఈ రోజుల్లో జీవనవిధానం ఎవరికివారే అన్న రీతిని నడుస్తోంది. అందులో ఈ పారిశ్రామిక పట్టణాల్లో సంగతి వేరే చెప్పనవసరము లేదు. ఉదయం లేచింది లగాయతూ ఆఫీసుకి వెళ్లే ప్రయత్నం. 9 గంటలనుండి సాయంత్రం 6 గంటలవరకు ఆఫీసు. అనక ఎవర్నెవరు కలియడం జరగదు. ఇంటి పనులు, బాధ్యతలు, అదిగాక, తెలుసువారున్నారూ అంటే ఈ వీధిలో ఓ ఇద్దరూ, ఇంకెక్కడో మరికొందరూ అలా-అందుకు కలేందుకు వీలుండదు. మనిషి సాంఘిక జీవి అనేందుకు ఆస్కారం లేకుండాపోతోంది.

* * *

కాబట్టి, ఇటువంటివి జరగడంవల్ల బూజు పట్టిన మనసులకి కొత్తదనం, ఉత్సాహం కలగడం అటుండగా, బ్రతుకు కేవలం బ్రతకడంకోసమే కాదని, ఆనందించడంకోసం కూడావని అనిపింపజేసాయి.

మో. ఈశ్వరరావు,
(కార్యదర్శి, ఆంధ్రసమితి రౌర్కెలా).



న్యూఢిల్లీ లేఖ

(7-వ పేజీ తరువాయి)

ఎత్తుకుపోయాయి.

కాని ఇళ్లలోకంటె రోడ్డమీదనే జంతువుల జన్మహక్కులు నిరాఘాటంగా చెలిపోతాయి. రోడ్డుకడ్డంగా గేదెగాని గొర్రెగాని పడుకున్నా, నడుస్తున్నా డ్రైవరు కారాపి వాటిని పోనిచ్చి ముందుకు పోవటంలో తప్పేమీ లేదు. కాని కుక్కలు, కోతులు, కాకులు ఏవి అడ్డంవచ్చినా ప్రతిసారీ డ్రైవరు కారాపుతుంటే వళ్ళు మండుతుంది. మేము దౌలతాబాదు వెళ్ళినప్పుడు పట్టణంలోని ఎల్లోరా గేటు నీడలో దారి కడ్డంగా ఒక గేదె పడుకునివుంది. కారు పోనివ్వటానికి దోవలేదు. డ్రైవరు కొంచెం బిడియపడుతూనే ఆ 'పట్ట'మహిషి దగ్గరున్న మనిషిని బతిమాలుకున్నాడు. దాన్ని పక్కకు తోలమని. ఆమనిషి మా ప్రార్థన మన్నించాడు గాని చాలా కోపంగా మన్నించాడు.

భారత ఉపఖండంలోని కుక్కలు (అంటే సింహళం కుక్కలు కూడా) రోడ్డుమీద ఎండలో పడుకోవటం అలవాటు చేసుకున్నాయి. నాలుగురోడు కలిసేచోట హాయిగా కాళ్ళుచాచుకుని పడుకుంటాయి. డ్రైవరు ఆగి అదలిస్తాడు. కుక్క చాలా విసుగ్గా లేస్తుంది. హూ అని బుజాలెగరేసి నెమ్మదిగా పక్కకి తప్పుకుంటుంది. "ఈ రోడ్డు భగవంతుడు ఏర్పాటుచేసిన రోడ్డు; మీకోసం కాదు, మా కోసం. పోనీ నువ్వేదైనా ఆస్పత్రికి కెడుతుంటేనో, ఫైరింజనుకోసం పోతుంటేనో, పాపంగదా అని నేను లేస్తే లేవవచ్చు. కాని నీముఖం చూస్తే కేవలం వినోదానికో, వ్యాపారపు పనిమీదనో పోతున్నట్లు కనిపిస్తుంది. అందుకే నువ్వు వెళ్లకపోతే మునిగిందేమిటి అనిపిస్తుంది నాకు" అని భావిస్తున్నట్లుంటుంది దాని ముఖవైఖరి చూస్తే.

భారతదేశంలో మనుషులకుకూడా జంతువులకున్న హక్కులున్నాయి. కాని ఈ జంతురాజ్యంలో మానవులు రెండవతరగతి పౌరులుగా చెలామణీ అవుతున్నారు. అమెరికన్ పరిభాషలో చెప్పాలంటే భారతీయ మానవులు వెనుకబడిన జాతివారు. జంతువుల క్రమంలో వీరు బ్రాహ్మణేతరులవంటివారు. అలాగని షెడ్యూల్డు కులాలవారికున్న ప్రత్యేకసౌకర్యాలున్నాయా అంటే అదీ లేదు." ★



సినిమా

★ సింహావలోకనం ★

సింహావలోకనం చేసేటపుడు ఎవరైనా సాధారణంగా పూర్తిగా నిర్వికారమైన దృష్టితో ఆ పని చేయలేరు. ఆక్షణం వరకు తాము ఈదిన కాలం. చాలా బాగుండి, మంచి ఫలితాలు సాధించారనుకుంటే ఉండవలసిన దానికన్న కొంచెం ఎక్కువ గర్వం కలుగుతుంది. కష్టాలు పడితే తనమీద తను పడవలసిన దానికన్న ఒకింత ఎక్కువ జాలిపడతాడు. అందువల్ల సింహావలోకనం సమగ్రావలోకనం కాజాలదని కొందరి తాత్పర్యం. 'ఎప్పటి కప్పుడు, ఇది చాలా ముఖ్యమైన సంవత్సరం అనుకోవడం మామూలు' అనుకోవడం కూడా మామూలే.

* * *

అయినా 1959 జనవరి 1వ తారీఖు మీద నిలబడ్డ తెలుగు చలనచిత్రకారుడు వెనక్కి తిరిగిచూసి, 'ఇప్పుడు ఈదిన గోదావరి చాలా వెడల్పు' అని అనుకుంటే అది వట్టి అబద్ధమూ కాదు. మహాసత్యమూ అవదు.

1958 చలనచిత్ర పరిశ్రమ చరిత్రలో ఒకవిధంగా మరపురాని సంవత్సరం. పరిశ్రమను చాలా క్షోభపెట్టిన సంవత్సరం. పరస్పర స్పర్థలు బయల్దేరగల ప్రమాదాన్ని అనైక్యత పెరిగగల ప్రమాదాన్ని సూచించి అదృష్టవశాత్తూ విరమించిన సంవత్సరం. చిత్రనిర్మాణ, ప్రదర్శనాది కార్యక్రమాలను అలకలోలం చేసి చిన్న ఎత్తున ఆర్థిక, హార్దిక సంక్షోభాలను కలిగించిన సంవత్సరం.

వీటన్నిటికీ మూలకారణం ముడిఫిలిం దిగుమతి అని వేరే చెప్పనక్కరలేదు. 'విజయా' అధిపతి బి. నాగిరెడ్డిగారి నాయకత్వాన దక్షిణ భారత పరిశ్రమ అంతా ఈ సమస్యతో పోరాటం సాగించింది; సంవత్సరాంతానికి 'విజయం' అని అభివర్ణించుకోదగ్గ ఫలితాన్ని సాధించింది. కాని ఈ లోపలనుటుకు, కొందరు కంగారులో అసలు సమస్యను విస్మరించి, అది ప్రసవించిన చిల్లర సమస్య

భాస్కర్ ప్రొడక్షన్స్‌వారి 'పార్వతి కల్యాణం'లో కృష్ణకుమారి.





అన్నపూర్ణావారి సంక్రాంతి కానుక 'మాంగల్యబలం'లో సావిత్రి.

లతో అల్లరిపడి, పెట్టడం జరిగింది.

మొత్తంమీద ఉద్యమం సఫలంఅయింది. నాగిరెడ్డిగారు వ్యక్తిగతంగాకూడా చాలా డబ్బు, కాలం ఖర్చుపెట్టి నిర్విరామంగా ఆందోళన జరిపి పరిశ్రమకు అన్యాయం జరక్కుండా పాటుపడి సాటివారి అభినందనలందుకుని, 'ఈనాటి ఫిలిం పరిశ్రమహీరో' అనిపించుకున్నారు...

* * *

1958లో 21 తెలుగు చిత్రాలు (తెలుగులో నిర్మించినవి) వచ్చాయి. వీటిలో కొన్ని 57 లోనే రావలసినవి. కొన్ని 58 లోనే వస్తాయనుకున్నవి. అయితే ఈయేడు వస్తాయనుకున్నవి 59 కి వాయిదాపడినందువల్ల మొత్తంమీద 21 ఈ యేటికి అనుకోవచ్చు. క్రితం సంవత్సరం (57)కన్న ఇది 6 తక్కువ.

జాతిభేదాలు క్రమంగా అంతరిస్తున్నప్పటికీ జానపదాల దేశంలోని సాంఘికాలను సమకాలిక దేశభావాలు గల కొత్త వ్యక్తి మూర్ఖ చిత్రాలలోను మాలంగాలతోనే పనిగట్టి విడదీసే ఈ సంవత్సరం సమకాలిక సాంఘిక చిత్రాలు అరవై పది తేలతాయి. ఇవి క్రితంసారికన్న ఐదు తక్కువే.

ఈ ఐదు ఈసారి తిరగా చిత్రాలలోకి చేరిపోయి ఉండాలి. ఒక విధంగా ఇది డబ్బింగ్ సంవత్సరం కూడా. పదకొండు చిత్రాలు "డబ్బింగ్" తెలుగులో వచ్చాయి అయితే వీటిలో కొన్నిటికి (విప్రపతి, రామభక్త హనుమాన్) డబ్బింగ్ అని చెప్పేందుకు వీల్లేనంత చక్కగా కుదిరాయి. వీటిలో మంచి తెలుగుకూడా కుదిరింది. అనువాద చిత్రాలలో నాలుగైదు చిత్రాలు బాగా డబ్బు చేసుకున్నాయి. ఇవి అసలు తెలుగు చిత్రంమీద దెబ్బకూడా తీయగలిగాయి.

* * *

చెప్పుకోతగ్గ అనేక విజయం సాధించిన వాటిలో ఆరు సాంఘికాలు (ఇటీవలి చిత్రం ఒకటి మినహా) నాలుగుపౌరాణికాలు ఉన్నాయి. ఆశించిన ఫలితాలను ఇవ్వనివి జానపద చిత్రాలే. వీటిలో పెద్ద సెట్‌లూ, గొప్ప పటులూ ఉన్నా ఇవి జనంలోకి ఎక్కలేకపోయాయి.

సాంఘిక చిత్రాలలో నిర్మాణ కార్యక్రమం సవ్యంగా లేక దెబ్బతిన్నవి ఉన్నాయి కట్టుదిట్టమైన పద్ధతులలో కొద్ది వ్యయంలో, అతి త్వరగా తయారైవచ్చి మంచిగా డబ్బు చేసుకున్నవి. మంచిమనసుకు మంచికోజాలు అతో ఒకింటి కోడలే, ముందడుగు.

ఈ మూడు, నిర్మాణ పద్ధతిలో, క్రమశిక్షణలో సర్వత్రా అనుసరణీయమైనవి 1958 చలన చిత్ర కథ ఆఖరు వాక్యం తాత్పర్యం. ★

కొత్తసంవత్సరంలో వార్తావరణం



మారు వేషంలో ఉన్నతనే, మారు వేషంలో ఉన్నతనే (దిగువ ఫోటోలో) ఎవరో కనిపెట్టనివ్వడం లేదు రామారావు. అదీ ఇదీ కూడా కథలో సమస్యను ఎదుర్కొనడానికి ధరించిన రూపాంతరాలు; ధరించిన 'నేపాళరాజు'-'అప్పుచేసి పప్పుకూడు' చిత్రంలో.

విజయా స్టుడియో 9-వ ఫ్లోరు దక్షిణభాగంలో కామెరాయూనిట్ అంతా సిద్ధం చేసుకు తీరుబాటుగా కూర్చుంది. దర్శక నిర్మాత సి. పుల్లయ్యగారు 'సైలెంటియుం దబ్బా' అని వక్కాణిస్తూ పావు గంటకి మూడుసార్లు చొప్పున అడుగుతున్నారు. ఫ్లోరు ఇవతల నీడలో గుమ్మడి వెంకటేశ్వరరావు భృగుమహర్షి వేషంలో ఉపవిష్టుడై, (కాఫీ) కషాయం సేవిస్తూ, నారాయణరెడ్డి రేడియో నాటకం 'రామప్పగుడి'లో గేయభాగాలను మిత్రులకు వినిపిస్తూ స్వారస్యం చెబుతున్నారు. సిగరెట్ల నీలిపొగలు బడకం కొద్దీ తారట్లాడుతూ అందమైన మోసరుగా ఏర్పడుతున్నాయి. కొంచెం అవతలగా పది మంది పడుచులు కూర్చుని పదకొండో చిన్నదాని పాట వింటున్నారు. ఆ అమ్మాయి, చాలా మెల్లిగా మధుమతిలోని 'ఆజారే' అనే పాటని పాడుతోంది ఆ క్షణంలో అక్కడికి వచ్చేవారికి అది ప్రశాంత చలచ్చిత్ర వనవాటికగా భాసించి ఆహా అనిపిస్తుంది.

పుల్లయ్యగారు ఇవతలికి వచ్చి "ఇంకా నేను వాచీ పెట్టుకోను" అని అనేసరికి ఇందాకటి ప్రేక్షకుడికి తిక ఊహా అపోహా అనిపించింది.

"ప్రొడ్యూసరూ డైరెక్టరూ కదా, మీరు వాచీ పెట్టుకోక పోవడమేమిటి" అంటాడు అమాయక ప్రేక్షకుడు కుతూహలాయత్త చిత్తుడై.

దానికి ప్రతిభాశాస్త్రి ఇచ్చగల జవాబు! "ఆయనకు రక్తపుపోటు వస్తుందని భయం."

'కాల'వేది భృగుమహర్షి (గుమ్మడి) మందహాసం చేస్తారు.

"అమంగళము ప్రతిహతమగుగాక! రక్తపుపోటు ఎందుకు రావాలి, ఆరోగ్య భాగ్యాలన్నీ ఆయుష్మంతుడున్నూ అయిన వాడికి."

"ఆ శ్రీ దేవుడి దయవల్ల అలాంటి సూచనలు, ఇంకో యాభైయేళ్ల దూరంలో కూడా లేవు."

మరి...? వాచీ లేకపోవుటేల!
వాచీ కాలసూచి గద
అయిన?

చేతిలోవుంటే టైము మీద బుద్ధేస్తుంది.

మూడే తొమ్మిది, పది, పదిన్నర, ముప్పావు పదియారే, యాభై ఐదు—ఆరు ఏడు ఎనిమిది తొమ్మిది—పదకొండు కావస్తోంది అన్న సంగతి—దాన్నిబట్టి ఇంకో రెండు గంటలలో ఒక కాల్ షీటు పూర్తి అయిపోతుందనీ, కేవలం ఒకరిద్దరి మూలంగా ఇంతమంది పెద్దచిన్నా - పొద్దుటే ఆరు గంటలకి వచ్చి కాచుకున్న వారంతా ఇలా పనిలేకుండా ఊరికే కూర్చోవలసి వచ్చిందనీ క్షణానికి లక్షసార్లు గుర్తుకు వస్తుంది. నిప్పువలె కోపం భగుమంటుంది...... ఇలా రోజూ జరిగితే కొన్నాళ్ళకి బ్లడ్ ప్రెషర్ రాకెం చేస్తుందిట. అందుకే వాచీకి దూరంగా ఉండటం అన్నారు పుల్లయ్యగారు. అందరూ ఒక్కసారి పకపకా నవ్వారు. నిముషాలకి రూపాయలలో అరత చెల్లించే పరిశ్రమలో ఇలా ఆలస్యం చేసేవారిమీద తన విమర్శని ఇంత కారంలో వెటకారం మిళాయించి, మంచి సంస్కారం ఉట్టిపడే తరహాలో, అద్భుతం ఉత్కంఠను పోషిస్తూ రసభరితంగా ఆవిష్కరించిన కళాకారుడు డైరెక్టరు సి. పుల్లయ్యగారిని అభినందించారు.

ఆరోజు ఆయన స్వంతచిత్రం 'శ్రీ వేంకటేశ్వర మాహాత్మ్యం' షూటింగు జరుగుతోంది. దిన్నిబట్టి నాయికా నాయకులు సావిత్రి రామారావులు ఆలస్యంగా వచ్చారని కాబోలనుకుంటే అది కేవలం దురభి

(61-వ పేజీ చూడండి)

విజయవారి సంక్రాంతి కానుక 'అప్పుచేసి పప్పుకూడు'లో రామారావు





'ఋష్యశృంగ'లో రాజసులోచన.

నిర్మాణంలో ఉన్న చిత్రాలు

కొత్తసంవత్సరం వచ్చేసరికి నిర్మాణంలోవున్న తెలుగుచిత్రాలు నలభై పైచిలుకు. వాటిగురించిన వివరాలు సంగ్రహంగా ఇక్కడ చూడవచ్చు. (ఇవికాక, నిర్మాణంలో లేనివి (అంటే స్క్రిప్టు చదవటం పనులు జరుగుతూ ఇంకా షూటింగ్ ఆరంభంకాని కొన్ని ఉన్నాయి.) మొదటిది కంపెనీ పేరు, తరువాతిది చిత్రంపేరు అని గ్రహించవలెను:

అశ్వరాజ్ : దీపావళి. నటులు ఎన్. టి. రామారావు, రంగారావు, గుమ్మడి, రమణారెడ్డి, కాంతారావు, ఎస్. వరలక్ష్మి. రచన సముద్రాల. సంగీతం ఘంటసాల. దర్శకుడు రజనీకాంత్.

భరణి. బడపిడి. నటులు భానుమతి, నాగేశ్వరరావు. సూర్యకాంతం. రామన పంతులు. రచన సముద్రాల. సంగీతం వేణు. దర్శకుడు రామకృష్ణ.

వి. ఎన్. ఫిలింస్ : రామదాసు. నటులు నాగయ్య, లింగమూర్తి, వసల సూర్యచంద్రరావు, రామశర్మ, కన్నాంబ, సూర్యకుమారి ఋష్యేంద్రమణి. రచన యడవల్లి. సంగీతం [illegible]

లలిత ఫిలింస్ : లవకుశ (గేవాకలర్) రామారావు, అంజలీదేవి, రంగారావు, గుమ్మడి, కన్నాంబ. కథ, మాటలు: సదాశివబ్రహ్మం, పాటలు సముద్రాల, సదాశివబ్రహ్మం. సంగీతం ఘంటసాల. దర్శకుడు సి. పుల్లయ్య.

శ్రీకృష్ణ చిత్ర : మంచి రోజులు. నటులు రమణమూర్తి, సి. ఎస్. ఆర్., రమణారెడ్డి, కుటుంబరావు, నాగభూషణం, శంకర, సూర్యకాంతం రచన శ్రీశ్రీ, ఆరుద్ర సంగీతం పెండ్యాల. దర్శకుడు పద్మనాభరావు.

గీతా పిక్చర్స్ : ఋష్యశృంగ. నటులు హరనాథరాజు, రాజసులోచన, గిరిజ, రేలంగి, గుమ్మడి, సి. ఎస్. ఆర్. రచన సముద్రాల జూనియర్. దర్శకుడు ముక్కామల కృష్ణమూర్తి.

చేతనా : గుళ్ళో పెళ్ళి. నటులు రమణమూర్తి, బాలయ్య, కృష్ణకుమారి, రమణారెడ్డి. సూర్యకాంతం. రచయిత అనిసెట్టి. సంగీతం రమేష్ నాయుడు. దర్శకత్వం కె. ఎస్. ప్రకాశరావు.

వాహిని : రాజమకుటం. రామారావు, రాజసులోచన, కన్నాంబ, గుమ్మడి, రాజబాల, పద్మనాభం. రచన డి. వి. నరసరాజు సంగీతం వేణు. దర్శకత్వం బి. ఎన్. రెడ్డి.

సాహిణి : బండరాముడు. నటులు రామారావు, సావిత్రి, రంగారావు, రేలంగి, నాగయ్య. రచన ఆత్రేయ సంగీతం దక్షిణామూర్తి, దర్శకుడు పి. పుల్లయ్య.

విశ్వరూపా : కూతురు కాపురం. నటులు జమున, సూర్యశ్రీ, హేమలత, జగ్గయ్య, అమర్ నాథ్, రమణారెడ్డి, కుటుంబరావు. రచన: సముద్రాల జూనియర్. సంగీతం రమేష్ నాయుడు, దర్శకుడు శోభనాద్రిరావు.

రిపబ్లిక్ : పెళ్ళిసందడి. నటులు నాగేశ్వరరావు, అంజలిదేవి, సరోజినీదేవి, చలం, సి. ఎస్. ఆర్., గుమ్మడి. రచన సముద్రాల జూనియర్. సంగీతం ఘంటసాల. దర్శకుడు యోగానంద్.

రాయల్ : దేవసుందరి. కాంతారావు, జానకి, రాజబాల, శివరావు. రచన శ్రీశ్రీ. దర్శకుడు హెచ్. ఎం. బాబు.

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్: ఇల్లరికం. నటులు నాగేశ్వరరావు, జమున, గిరిజ, రేలంగి, రమణారెడ్డి, గుమ్మడి. రచన ఆరుద్ర. సంగీతం చలపతిరావు, దర్శకుడు తాతినేని ప్రకాశరావు.

శారదా ఫిలింస్: జయభేరి. నాగేశ్వరరావు, అంజలీదేవి, రాజసులోచన, రంగారావు, గుమ్మడి, రేలంగి, నాగయ్య. మాటలు ఆత్రేయ, పాటలు మల్లాది రామకృష్ణశాస్త్రి, ఆరుద్ర. సంగీతం పెండ్యాల. దర్శకత్వం పి. పుల్లయ్య.

సెల్వకోట: రత్నకిరీటం. సావిత్రి, నాగే



అన్నపూర్ణావారి 'మాంగల్య బలం'లో రేలంగి, సావిత్రి, నాగేశ్వరరావు, రాజసులోచన, రమణమూర్తి.

కాలం. రచన. సముద్రాల జూనియర్. దర్శకుడు యోగానంద్.

పార్థసారథి ఫిలింస్: [illegible]. సావిత్రి, రాజసులోచన, జగ్గయ్య, రేలంగి, బాలయ్య. దర్శకుడు తాపీ చాణక్య. సంగీతం వేణు.

పొన్నలూరి బ్రదర్స్: దైవబలం. నటులు రామారావు, జయశ్రీ, రేలంగి, రమణారెడ్డి, శివరావు, ముక్కామల, గిరిజ, మాలతి. మాటలు పరశురాం, పాటలు సముద్రాల, అనిసెట్టి. సంగీతం అశ్వత్థామ. దర్శకుడు పొన్నలూరి వసంతకుమార రెడ్డి.

ప్రతిభ. 'రేణుకాదేవి మాహాత్మ్యం' నటులు జి. వరలక్ష్మి, గుమ్మడి, జగ్గయ్య, రచయిత డి. వి. నరసరాజు, దర్శకుడు ప్రకాశరావు.

పద్మశ్రీ పిక్చర్స్: శ్రీ వెంకటేశ్వర మాహాత్మ్యం. నటులు: ఎన్.టి. రామారావు, సావిత్రి, గుమ్మడి. మాటలు ఆత్రేయ. పాటలు మల్లాది రామకృష్ణశాస్త్రి. సంగీతం పెండ్యాల. దర్శకుడు పి. పుల్లయ్య.

పద్మశ్రీ ఫిలింస్: జగన్నాటకం. నటులు అమర్‌నాథ్, కృష్ణకుమారి, సూత్రధారి కోట నాగేంద్రరావు. రచయిత రామచంద్. సంగీతం అశ్వత్థామ.

బోయా: [illegible]. నటులు రంగారావు, కన్నాంబ, ముక్కామల, చలం, అల్లు రామలింగయ్య, జి. వరలక్ష్మి, సూర్యకాంతం, సురభి బాలసరస్వతి రచయిత రాపూరి సత్యనారాయణ. సంగీత దర్శకుడు సాలూరి రాజేశ్వరరావు. దర్శకుడు పి. సుబ్బారావు.

స్వస్తిశ్రీ అండ్ విజయ: రేచుక్క-పగటి చుక్క. నటులు రామారావు, రంగారావు, సావిత్రి. రచన సముద్రాల జూనియర్. సంగీతం టి. వి. రాజు. దర్శకుడు కమలాకర కామేశ్వరరావు.

నవశక్తి: మాయింటి మహాలక్ష్మి జమున, గిరిజ, సూర్యకళ, హరనాథరాజా, గుమ్మడి, రమణారెడ్డి, పెరుమాళ్ళు, కుటుంబరావు, శంకర. రచన ప్రత్యగాత్మ, దర్శకుడు రామినీడు.

సారథి: కాళిదాసు. నటుడు నాగేశ్వరరావు. రచన పింగళి నాగేంద్రరావు. దర్శకుడు కమలాకర కామేశ్వరరావు.

చందమామ: సిపాయికూతురు. నటులు జమున, సూర్యకాంతం. గుమ్మడి, కాంతి నటుడు సత్యనారాయణ, రాజనాల, రమణారెడ్డి, బాలకృష్ణ. రచన కొవ్వలి సంగీతం సుబ్రహ్మణ్యంరాజా. దర్శకుడు చెంగయ్య.

ఎస్. ఆర్: [illegible] జగ్గయ్య, కృష్ణకుమారి, జానకి, రమణారెడ్డి. దర్శకుడు సదాశివబ్రహ్మం.

శ్రీ వెంకటరమణ: బాలనాగమ్మ. రామారావు, అంజలీదేవి, రంగారావు, రేలంగి, రాజసులోచన. రచన సముద్రాల జూనియర్. సంగీతం టి. వి. రాజు. దర్శకుడు వేదాంతం రాఘవయ్య.



'శ్రీ కృష్ణ పాండవ యుద్ధం'లో ఒక దృశ్యం.

నిర్మాణంలో ఉన్న చిత్రాలు

శ్రీ వెంకటేశ్వర: సతీసుకన్య. నటులు అమర్ నాథ్, కృష్ణకుమారి, కాంతారావు. రచన రామచంద్. సంగీతం ఘంటసాల. దర్శకత్వం చంద్రమోహన్.

సింధూ ఫిలింస్: నమ్మినబంటు. నటులు నాగేశ్వరరావు, సావిత్రి, రచయిత కొసరాజు. దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు.

తిరుమల: సమాజం. నటులు జగయ్య, గిరిజ, రాజసులోచన, రేలంగి, నాగయ్య, గుమ్మడి, సి. ఎస్. ఆర్. రచన సముద్రాల జూనియర్. సంగీతం అశ్వత్థామ. దర్శకత్వం అడాల నారాయణరావు.

రాజ్యం: కృష్ణలీలలు. నటులు రంగారావు, లక్ష్మీరాజ్యం. రేలంగి. రచన సదాశివబ్రహ్మం. సంగీతం సుసర్ల దక్షిణామూర్తి, దర్శకుడు జంపన.

చంద్రిక: ఇంద్రజిత్. జగయ్య, ఎస్. వరలక్ష్మి. రచన సముద్రాల. సంగీతం అశ్వత్థామ. దర్శకుడు ఎస్. రజనీకాంత్.

భారతి: బభ్రువాహన. నటులు రామారావు, రాజసులోచన. రచన, దర్శకత్వం సముద్రాల రాఘవాచార్య.

ఎన్. ఎ. టి: సీతారామకళ్యాణం, ముఖ్య నటుడు రామారావు, రచన సముద్రాల. సంగీతం టి. వి. రాజు.

అనుపమ: గాలపల్లి. స్క్రిప్టు రచన కొండేపూడి లక్ష్మీనారాయణ. దర్శకుడు కె. బి. తిలక్.

సిటాడెల్: ముగురు వీరులు, నటులు హేమలత, ఆనంద్. రచన ముద్దు కృష్ణ, సంగీతం పామ. దర్శకుడు జోసఫ్ తలియత్ జూనియర్.

శ్రీ సరళ చిత్ర అండ్ జన్మభూమి: తొలిచిత్రం. ముఖ్య నటుడు అమర్ నాథ్. రచన రామచంద్. సంగీతం విశ్వనందం. దర్శకుడు శోభనాద్రిరావు.

శ్రీ గోకుల్: పేరు తెలియదు. ఎస్. వరలక్ష్మి, కృష్ణకుమారి, గుమ్మడి, రామశర్మ, మిక్కిలినేని, కె. వి. ఎస్. శర్మ, కుటుంబరావు. దర్శకుడు వి. మధుసూదనరావు.



మధురగాయని సుశీల.

1958లో తెలుగు చిత్రాలు 33

చిత్రం పేరు	దర్శకుడు
ఎత్తుకు పైఎత్తు	తాపీ చాణక్య
బొమ్మల పెళ్ళి	ఆర్. ఎం. కృష్ణస్వామి
భూకైలాస్	శంకర్
* చెంచులక్ష్మి	బి. ఎ. సుబ్బారావు
శ్రీరామాంజనేయ యుద్ధం	ఎస్. ఎం. ఆచార్య
దొంగలున్నారు జాగ్రత్త	బి. ఎస్. రావు
కృష్ణగారడీ	వై. వి. రావు
అన్న-తమ్ముడు	సి. ఎస్. రావు
గంగాగౌరీ సంవాదం	వి. ఎస్. రెడ్డి
సమ్రాట్ విక్రమార్క	పి. ఎస్. శాస్త్రి
భూలోకరంభ	యోగానంద్
శ్రీకృష్ణమాయ	సి. ఎస్. రావు
* శోభ	కమలాకర కామేశ్వరరావు
రాజనందిని	వేదాంతం రాఘవయ్య
* ముందడుగు	కృష్ణారావు
ఆడపెత్తనం	ఆదుర్తి సుబ్బారావు
కాత్తవరాయని కథ	రామన్న, ఐ. ఎన్. మూర్తి
అత్తా ఒకింటికోడలే	కె. బి. తిలక్
ఇంటిగుట్టు	వేదాంతం రాఘవయ్య
* మంచిమనసుకు మంచి రోజులు	సి. ఎస్. రావు
పెళ్ళినాటి ప్రమాణాలు	కె. వి. రెడ్డి
పార్వతీ కల్యాణం	భాస్కరరావు

అనువాద చిత్రాలు: కొండవీటి దొంగ, ఉత్తమ ఇల్లాలు, శ్రీరామభక్త హనుమాన్, బడిపంతులు, వీరప్రతాప్, పతిభక్తి, మహాదేవి, వీరఖడ్గము, విజయకోట వీరుడు, శ్రీ కృష్ణలీలలు, పులిచేసిన పెళ్ళి.

విడుదల అయి నూరురోజులు కాని నాలుగు చిత్రాలు మినహా మిగతా వాటిలో * గుర్తు పెట్టినవి శతదినోత్సవాలు జరుపుకొన్నాయి. మరి పదిచిత్రాలు అర్ధశతదినోత్సవాలు జరుపుకొన్నాయి.

—సేకరణ: ఎం. శ్రీహరిరావు, (ఒంగోలు).

పి. వి. వి. ఎస్. ఎం.: భట్టి విక్రమార్క. రామారావు, రంగారావు, అంజలిదేవి, రేలంగి. దర్శకుడు జంపన.

చంద్రికా పిక్చర్స్: శ్రీ కృష్ణ రాయబారం. రఘురామయ్య, అద్దంకి శ్రీరామమూర్తి, గుమ్మడి, గాదేపల్లి రామయ్య, మాలతి, సంధ్య, హేమలత. రచయిత మల్లాది రామకృష్ణశాస్త్రి, సంగీతం అశ్వత్థామ. దర్శకత్వం జగన్నాథ్.

శ్రీ రామా పిక్చర్స్: పేరు తెలియదు. కాంతారావు, శ్రీరంజని, కుసుమ, సూరిబాబు, రఘురామయ్య, ముక్కామల, రామశర్మ. దర్శకుడు బోళ్ల సుబ్బారావు.

రోహిణి: గజదొంగ, నటులు ఎన్. టి. రామారావు, సావిత్రి, సంధ్య. దర్శకుడు హెచ్. ఎం. రెడ్డి.

నంది పిక్చర్స్: సౌభాగ్యవతి: సావిత్రి రామారావు, రేలంగి దర్శకుడు జంపన.

సుజనా: సతీతులసి. నటులు ఎస్. వరలక్ష్మి ఎస్. వి. రంగారావు. దర్శకుడు మధుసూదనరావు.

* * *

రాజమహేంద్రవరం సినిమా ప్రేక్షక సంఘ కార్యవర్గం ఇటీవల శ్రీ పోతుల వీరభద్రరావు అధ్యక్షతన సమావేశమై ఆంధ్రప్రదేశ్ సినిమా ప్రేక్షక మహాసభలను రాజమహేంద్రవరంలో మార్చి నెలలో జరిపించాలని తీర్మానించారు. ఈలోగా ఫిలిం బాలెట్ జరిపి 1958 వ సంవత్సరానికి ఉత్తమ నటీనటులను దర్శక నిర్మాతలను ఎన్నిక చేసి సన్మానించ దలచారు. ఆహ్వానసంఘానికి పోతుల వీరభద్రరావు, (అధ్యక్షుడు) యాసంరెడ్డి వెంకట్రావు (కార్యదర్శి).

వార్తావరణం

(57-వ పేజీ తరువాయి)

ప్రారంభం అవుతుంది. ఆ రోజు వారికి ఇక్కడ పనిలేదు. ఉంటే, ఆరింటికల్లా బయల్దేరి మేకప్ వేసుకు ఏడుగంటలకు సెట్ మీదకు వచ్చేవారిలో రామారావు ముఖ్యుడు. ఆయన ఒక్కొక్కసారి పనిరద్దీవల్ల రాత్రి ఒంటిగంటవరకూ షూటింగులో ఉన్నా, మర్నాడు ప్రొద్దుట ఏడింటికి మామూలుగానే మేలుకుని ఆనాటి కార్యక్రమం ఆరంభిస్తాడు...

'శ్రీ వెంకటేశ్వర మాహాత్మ్యం'లో రామారావు, సావిత్రి, గుమ్మడి, సూరిబాబు, ఎ. వి. సుబ్బారావు, పేకేటి, శాంతకుమారి ఋష్యేంద్రమణి మొదలగువారున్నారు. రచన ఆత్రేయ. సంగీతం పెండ్యాల. కెమెరా పి. ఎల్. రాయ్. ఇప్పటికి పదిరీళ్లు పూర్తి అయింది.

ఏది ఏమైనా కొందరునటులకు ఇది నచ్చకపోయినా, మొత్తంమీద నేటి తెలుగుచిత్ర పరిశ్రమ వాతావరణంలో ఆలస్యానికి చెప్పుకోతగ్గ ప్రాముఖ్యం ఉంది. ఫిల్ములో ఖర్చులు పెరగడానికి చూపతగ్గ రీజన్లలో ఈ ఆలస్యం ఒకటి. ఇది కొందరి గిరాకీ పెరుగుతోందనడానికి గుర్తట. ఒకొక్కసారి ఆర్థిక ప్రణయ కలహాలలో ఒకరకం శృంగారచేష్ట ఒకొక్కసారి పనివత్తిడి. కొండొకచో బెట్టు ఎబ్బెట్టుగా కనపడకుండా సర్దే 'మెట్టు' ఒకొక్కసారి మునుపుకొద్దు చిత్రాలు నిర్మించనంవల్ల కష్టసుఖాలు తెలిసిన పెద్దనటులు కొందరు ఎన్నడూ ఆలస్యం చెయ్యకపోయినా, కొంతమంది చేసేవారున్నారు. ఇతర శాఖలలో కూడా ఉన్నారు. ఉన్నారన్నదానికి పైన పేర్కొన్న ఉదంతమే తార్కాణ. ఇలా పలువురు నిర్మాతలు అవస్థపడుతున్నారు అన్ని విధాలా ఖర్చులు పెరిగిపోయిన ఈ తరుణంలో ఆలస్యంకూడా వాటికి వంత పాడడం మంచిదికాదు, కొత్తసంవత్సరంలో పరిశ్రమలోని సభ్యులూ ఈ దుస్తంత్రాన్ని మంగళగీతం పాడతారని అంతా ఆశిస్తున్నారు—ముఖ్యంగా పెట్టుబడి పెట్టేవాళ్లు.

"నవంబరునెలలో ఒకటికాదు; రెండుకాదు. నాలుగైదు తెలుగు ఫిలిములు ఏకదమ్మున విడుదలకావటానికి నేనంటే నేనంటూ సిద్ధమౌతున్నాయి. నవ్యకళావారి మీరాబాయీ, జగదీశ్‌వారి విశ్వమోహినీ; ఆర్. ఎస్. పి. వారి తారాశశాంకము ఇంకా జెమిని మేలుచేస్తే చంద్రహాసా, బాలనాగమ్మా ఇంకా ఏవో యేవో। ఈవిధంగాపోటీలు పడటం వల్ల ఎవరికి ఏమి లాభమో"

(18 ఏళ్ళక్రితం వారపత్రికలో వార్త)

ఇదే స్థితి కొత్తసంవత్సరంలో మళ్ళీ ఏర్పడగల ప్రమాదముంది. కారణం ముడిఫిలిం కరువు. నిర్మాతలూ డిస్ట్రిబ్యూటరూ, సినిమా యజమానులు చిత్రాల విడుదలకు వేసుకున్న కార్యక్రమాలన్నీ, సకాలంలో ముడిఫిలిం రానందువల్ల వాయిదాలో పడుతున్నాయి. ఇప్పుడు సమస్య సడలి కోటాలు విడుదల కావడం ఆరంభిస్తే, ఇంతవరకూ వేచి ఉన్న నిర్మాతలు, ఇక భరించలేక ఒక్కసారిగా, ఇమ్మంటున్నా లేకపోయినా పోటీలుపడి విపణివీథిలోకి రాగలఅవకాశం ఉంది. పండుగసమయాలలో అయితే ప్రేక్షకులచేతిలో డబ్బు, మనసులో విశేషమైన ఉత్సాహం, కిక్కురుంటాయి గనుక ఒకటికి రెండు చిత్రాలనుచూచి ఆదరించగలరు. కాని మామూలు వేళలో అందరికీ అంతటి సామర్థ్యం, సావకాశం ఉండకపోవచ్చును. లక్షలాది వ్యయంతో, రాత్రింబవళ్లు వందలాదిజనంకృషి శ్రమతో పుట్టిన చలనచిత్రం కేవలం పోటీ కారణంగా దెబ్బతినడం (డబ్బు) గిట్టనివాళ్ళకి కూడా బాధాకరంగా ఉంటుంది...

అందువల్ల కొత్త సంవత్సరంలో ఈ ఉత్పాతం రాకుండా ఇప్పటినుండీ జాగ్రత్త పడడం శ్రేయస్కరం.

ఎంధుర స్త్రల!

దేవుడు మేలుచేసి యుద్ధం గడబిడికి అడ్డురాకపోయి, 'రాఫిలిం', వగైరా పరికరాలు సరిగా రావడంపడితే ప్రభాత్ పిక్చర్సువారు తెలుగులో మరొక్క 'ప్రహ్లాద'ను తీసారట.

—యుద్ధకాలంలో కథ. ★

'అప్పుచేసి పప్పుకూడు' చిత్రంలో గిరిజ, సావిత్రి.



★ రాజధాని కబుర్లు ★

(౬ వ పేజీ తరువాయి)

శ్రీ శ్రీరామమూర్తి రచించినదే 'కాళరాత్రి' నాటకం హైదరాబాదులో జరిగిన ఆంధ్రనాటక కళాపరిషత్తు మహాసభలో బహుమతి పొందుకుంది. వారు రచించిన మరో నాటకం 'మనిషిలో మనిషి' ఆంధ్ర పత్రిక వారపత్రికలోనే ప్రచురితమైంది.

'డయల్ ఎమ్ ఫర్ మర్డర్' అనే ఆంగ్ల రచనపై ఆధారపడిన నాటకం 'ఫణి'. ఈ కథనే చలనచిత్రంగా రూపొందించాడు హాలీవుడ్ 'సస్పెన్స్' డైరెక్టరు ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్.

భార్యని హత్య చేయాలని నిశ్చయించుకొని, సెకండు, నిముషాలు తూచి, ప్రయత్నం ప్రారంభిస్తాడు ఫణి. ఒక హంతకుణ్ణి నియోగించి, అతడు తన ఇంట్లో ప్రవేశించేందుకు తాళంచెవి ఒకటి అతనికి అందుబాటులో ఉంచుతాడు. హత్యాకాలానికి తనొక థియేటర్లో ఉండి 'అలిబీ' సృష్టించుకుంటాడు. హత్యాకాలానికి భార్యను టెలిఫోను పై పిలుస్తాడు. టెలిఫోనులో మాట్లాడ వచ్చిన ఆమెపై 'హంతకుడు' వెనుక నుండి పడతాడు.

హంతకులు ఎంత జాగ్రత్తగా హత్యప్రయత్నం చేసినా, ఏదో ఒక పొరపాటు చేయక మానరని, పట్టుపడక మానరని రచయిత అభిప్రాయం. ఇదే అభిప్రాయం నాటకంలోని డిటెక్టివ్ కథా రచయితకు కూడా ఉంది. ఆ కథా రచయిత సహకారంతో, నాటకాంతాన ఇన్‌స్పెక్టర్ జాఫర్ ఫణికి సంకెళ్ళు తగిలిస్తాడు.

శ్రీ ప్రభ్య శ్రీరామమూర్తి డిటెక్టివ్ నాటకాల రచనలో వివరాలపై చూపవలసిన శ్రద్ధ ఈ రచనలో చూపించారు. ఈ శ్రద్ధ ప్రదర్శనలో చూపినప్పుడే ప్రదర్శనలు విజయవంతం ఔతాయి. 'ఫణి' నాటకంలో కథ ఒక తాళంచెవి చుట్టూ తిరుగుతుంది. టెలిఫోన్ సంభాషణలపై ఆధారపడుతుంది.

సాధారణంగా నాటకాలలో నటనకు ప్రాధాన్యం తగ్గించి సెట్టింగుల ఆడంబరాలకు ప్రాముఖ్యం ఇచ్చే దృక్పథాన్ని నేను ఇదివరలో విమర్శించడం జరిగింది. 'ఫణి' వంటి నాటకాల్లో నటన కెంత ప్రాధాన్యం ఇవ్వాలో సెట్టింగులకు అంతే ఇవ్వాలి. నాటక రంగంపై ఉపయోగించే వస్తు సామగ్రి విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి.

గత వారం జరిగిన ప్రదర్శనలో టెలిఫోనులు, రంగంవెనుక భాగంలో ఉన్న దీపాలు, నటీనటులను, ప్రేక్షకులను కొంతవరకు ఇబ్బంది పెట్టాయనే చెప్పాలి. రంగస్థలంపై తక్కువ కాంతిని ప్రసారం చేసి, లోనున్న దీపాల కాంతిని ఎక్కువ చేయడం, అక్కడి మనుష్యులు ఇటునుంచి అటు ఇటునుంచి అటూ మసలుతూ రంగస్థలంపై తమ నీడలు పడుతున్నాయని గమనించక పోవడం జరిగింది. కొంతవరకు నటీనటులు పాత్ర నిర్వహణలో శ్రమించారనే చెప్పాలి. కాని ఈ చిన్న చిన్న లోపాలవల్ల ప్రదర్శన అనుకున్నంతగా రాణించలేక పోయింది.

'స్టేజి విలనులు': (1) టెలిఫోన్

నగరంలో అనేక నాటకప్రదర్శనలు జరుగుతున్నాయి ఈమధ్య. కథ బాగుండి, నాటకం బాగుండక పోవడమో; నాటకం బాగుండి నటన బాగుండక పోవడమో, నటనకూడా బాగుండి ప్రదర్శన బాగుండక పోవడమో జరుగుతుంటుంది.

అన్నీ బాగున్న నాటకం ఇంకా నాకంట బడలేదుగాని, అది కనబడితే, 'యురేకా' అనో, అటువంటిదే మరేదో అనో, ప్రదర్శనశాలనుంచి పరుగెడతా నేమో తెలియదు.

అలా పరుగెత్తే అవసరం ఇప్పట్లో వచ్చేటట్టు కనపడదు.

నాటకాలు బాగుండక పోవడానికి కారణం రంగస్థల దుర్మార్గులు కొందరు (లేదా కొన్ని) ఉంటారు (లేదా ఉంటాయి.) జీవితంలో నాయకీ నాయకుల్ని అన్నివిధాల కష్టపెట్టే దుర్మార్గులాగే, రంగస్థలంపై ఉండి రచయితల, ప్రయోక్తల, నటీనటుల, ప్రేక్షకుల మనస్సులకు క్లేశం కలిగిస్తూ వుండడం కొన్ని (కొందరు) స్టేజ్ విలన కలవాటు.

అటి స్టేజ్ విలనులందు ప్రథమురాలు టెలిఫోన్.

జీవితంలో టెలిఫోనులు చేసేపనులు మీకు తెలుసు. ప్రేయసీ ప్రియుల తీయనికంఠాలను టెలిఫోను దగ్గరకు తెస్తుంది. కాని ప్రణయ కలహాలకుకూడా అదే దారితీస్తుంది. ఒక నంబరు తిప్పితే మరో నంబరు పలికి ఒకప్పుడు నవ్వు తెప్పిస్తుంది. మరొకప్పుడు కొంపలు ముంచుతుందికూడా. ఒకప్పుడు మీ కంఠం ఎదుటివారికి వినబడుతుంది! వారి వాణిని మూసేస్తుంది. మరొకప్పుడు అవతల పెద్దమనిషి (లేక 'పెదమనిషి') 'హలో' అని గోలపెట్టడం మీరు వింటారు. మీరు ఎంత మొత్తుకున్నా మీ కంఠం వారికి వినబడదు.

ఒకసారి భవదీయుడు ఎవరికో టెలిఫోను ఎత్తితే రెండు కంఠాలు వినిపించాయి. ఒకటి ఆర్తత్రాణపరాయణుడిది. రెండవది అతగాడి భక్తుడిది. మొదటివాడు రెండవవానికి 'కంపెనీ లా' నిబంధనలకు హానికలగకుండా ఎలా ఉల్లంఘించవచ్చునో వివరించి చెబుతున్నాడు. భక్తుడికి భగవంతుడికీ మధ్య నిలవడం ఇష్టంలేక టెలిఫోన్ పెట్టేశాను.

నాటకరంగంపై కూడా టెలిఫోను పెట్టేబాధలకు అంతులేదు. దీనికి కారణం ఒకటే ఉంది. టెలిఫోన్ రంగస్థలంపై ఉంటుంది. దాని కంఠం తెరవెనుక సెజమేనేజరు చేతుల్లో ఉంటుంది. నటుడు టెలిఫోన్ ఎత్తడానికి, సెటిమేనేజరు గంట మోగించడం ఆపడానికి మధ్య కాలం అనేక ఆహ్లాదకరమైన పరిణామాలకు దారితీస్తుంది. టెలిఫోన్‌లో మాట్లాడడం ప్రారంభించిన తర్వాత కూడా గంట మోగడం జరుగుతుంటుంది.

మొన్న గుడివాడ పరిషత్తులో ప్రదర్శించబడిన "పంజరం" నాటకంలో ఒక నటుడు టెలిఫోన్‌లో సమాధానం చెప్పి రిసీవరు క్రేడిల్ పైన పెట్టేస్తాడు. తరువాత నాయకుడువచ్చి ఆ రిసీవరు ఎత్తి మాట్లాడుతాడు. అది హైదరాబాదు నగరం అయితే ఫరవాలేదు. కథ జరిగింది ఆంధ్రదేశంలోని మరో పట్టణంలో. పరిషత్తు ఆ నాయక పాత్రధారికి బహుమతి నిచ్చింది.

రెండువారాల క్రిందట సికిందరాబాదులో ప్రదర్శించబడిన "నాటకం" నాటకంలో ఒక హోటలులో ఒక గదిలో టెలిఫోన్ డయల్ చేసే లోపలె ఎక్కడో గంట మోగింది. హోటల్ 'ఎక్స్ఛేంజి' వంటిది ఉందనుకుందాము. మరోసారి గంట మోగిస్తే 'ఎక్స్ఛేంజి' పలక్కుండానే మరో గదిలో గంట మోగింది.

"ఫణి" నాటకంలో కథ హైదరాబాదులో నడుస్తుంది. ఖైరతాబాదులో పోలీసుస్టేషనుకు టెలిఫోను చెయ్యబోయిన నటులు ఒకసారి నాలుగంకెలు తిప్పుతారు. మరోసారి రెండంకెలే తిప్పుతారు. అయినా నాటకం నడవాలి కనకనూ, ఇన్‌స్పెక్టరు సమర్థుడు కనుకనూ తప్పనిసరిగా ప్రత్యక్షం అవుతాడు అతగాడు.

ఇది 'స్టేజివిలన్ నంబర్ వన్' టెలిఫోన్ ఉదంతం.

ఇదీ మన రాజధాని!

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖకు సంబంధించి ఇంతవరకు 'కలెపెంకపురం' అనే గ్రామం లేదని ఇదివరలో మనవి చేసుకున్నాను. ఇప్పుడు మరో సంగతి తేలింది. ఆ శాఖకు సంబంధించి ఇంతవరకూ, ఆంధ్రప్రదేశ్ అవతరించలేదు.

చిరాగ్ అలీ ప్రాంతంలో డి. పి. ఐ. కార్యాలయం ఉంది. మన పాఠశాలల్లో విద్యాబోధనకు సంబంధించిన సమస్యలన్నీ పరిష్కరించే కార్యాలయం అది. ఆ కార్యాలయానికి ముందు ఒక బోర్డు ఉంది. ఆ బోర్డు చుట్టూ చుట్టుకొన్న కొమ్మలు, రెమ్మలు, ఆకులతో, వనవాసం చేస్తున్న సీతమ్మవారులా ఉంటుంది. ఆ బోర్డు చెప్పిన ప్రకారం ఇప్పుడు నడుస్తున్న ప్రభుత్వం హైదరాబాదు ప్రభుత్వమే - ఇంకా.

ఇవి మన ప్రభుత్వ కార్యాలయాలు. ఇదీ హైదరాబాదు మన రాజధాని నగరం. ★

★ వడ్రంగిపిట్ట ★

(12 -పేజీ తరువాయి)

చేతిలోని ఉరిగేసిన ఆగిన కరాల్లో రకానికి ఆహ్వానం పంపింది

“పాప సేసుదొరా! నో యిదు కుకు...” అని అరిచాడు తలుపులయ్య.

‘...దావాల పంతులు-దావాలపంతులుని పిలుచుకురా’ అని దొర (పేలాడు.

“మీరుగావా వుండకోండి! ఎటొచ్చి ఎటుగానో...!” అంటోంది వెల్లంగొంతు.

తలుపులయ్య దొడిదారిని లంఘించాడు. “పడాలూ...పడాలూ!” అని ఆప్యాయంగా పిలుచుకొంటూ దావాల పంతులు రంగంలో ప్రవేశించాడు.

వెళ్ళంగొంతు పక్కకి తొలిగింది. “నే చెపుతూనే వున్నాను యిన్నారు గదు... చూడండి” అంది.

పంతులు శామ్యేల్ని పరకాయించి చూసి “అరి వెధవా! నిక్షేపం లాంటి టెంట్లో పడా చేస్తుటా! నీకర్మగాలా—మంగలి పడాల్ని పిలుచుకరండి! అన్నారు.

శామ్యేల్ కళేబరంచుట్టూ, బాడితా, ఉలి. బరమా విషాదగీతం గానంచేస్తున్నయ్!

“ఏది పడాల్! లంకపాగాడు కొడ... అందుకో!”

“ఏ తం! పంతులుగారూ! ఏటి లిటిగేశాజ్......ఈడు బిడిగుమ్మానికి గొళ్ళె కొయ్యబోయి, నిచ్చెన జారిపడ్డాడు. బంగు తిరగొట్టడు. తలుపు రెక్కలు బదులగొట్టాడు. ఆడుపడాడు ఏటి దానికి? ఒక్క పాణాలుపోతే, వట్ట పరివారం కొరగుగంటా. దిక్కుమాలినోడు ఊణ్ణి లాక్కొచ్చాడు. వటింటో పడి పస్తే...ఏం దారి? పంతులు గారూ!”

పంతులు ఆలోచనలో పడ్డాడు. ఎంతకీ అంతు తేలసంలేదు! మూలుగుతూన్న శామ్యేల్ కేసి చూసి ఫక్కున నవ్వాడు... పకలబడి నవ్వాడు!

పడాల్ దొరా, పంతులుని చూసి ఇకిలించాడు లోపల కుండుకున్నా సరే!

వాడే పడితే, తప్పెవరిది?

పడాల్ తలుపులయ్యచేత పిలిపించాడు. గొళ్ళె మెయ్యమన్నాడు. నిచ్చెన వేశాడు. జారింది, పడ్డాడు.

ఐతే నిచ్చె వెవరిది?

“పడాల్! ముందు నిచ్చెనక్కణ్ణుంచి, తీసిపారెయ్! పోలీసులు చూశారో, ఇలు కుంపమేసుకుపోతారు. నేరమంతా నీ మీద పెరుచుకుపడుతుంది. అసలే, సబిన్స్పెక్టరు క్రిష్టియనుట! అంచేత మెల్లిగా కథ మార్చెయ్యాలి! వాడికి మూర్ఛ రోగముందని చెప్తు ఎవరేనా అడిగితే...”

పంతుల్ని బావురుమని కౌగిలించు కొన్నంత పనీ చేశాడు, పడాల్:

“పంతులుగారూ! పొద్దున్నే ఎవరి మొహం చూసేనోగాని పెద్ద లిటిగేషనొచ్చి పడిందండి?”

తలుపులయ్య నంగిలి పడాల్ని వెంట పెట్టుకొచ్చాడు. పడాలు, శామ్యేల్ని చూసి, “ఈడా! ఈడికా వయిద్దెగం? సేను సెయ్యను! ఈడికి నాకు సిన్నప్పట్నుంచీ యిరోదం” అని సనిగాడు.

“నోరు మూసావుగాని...వైద్యం చెయ్యి! మీరూమీరూ అంతా ఒకాటే! మాలాడికి వైద్యం చెయ్యనన్నావని... పోలీసు రిపోర్టిచ్చానంటే, కేడీ లేచి లాక్కెడతారు! జాగ్రత్త!” అని కన్నుగీటాడు పడాల్ కేసి!

పడాలు పణుక్కుంటూ, పేదకుక్కలా పడిశామ్యేల్ని కదిలించాడు. చీకటిముద్దలా ఊపిరివిడుస్తున్నాడు.

“మూర్ఛలో ఉన్నాడండి! మర్రోపాల వచ్చేదాకా నిద్రొస్తాడి!” అన్నాడు తలుపులయ్యకేసిచూసి...

కుకేముక్కలు చింపి గాయం పడచోట మందుపూసి కట్టుకట్టాడు.

గంటకి కళ్ళు తెరచాడు శామ్యేల్. ‘బాక్షా’ని చూసుకుంటూ.

ఈ లోపులో శామ్యేల్ మొకర్ది పరుగెత్తుకొచ్చి శోకన్నాలు మొదలు పెట్టింది.

“నా సెక్క విరగొట్టితే, కపుదూసుకుంటాసే......మీవోడి మక్కవిరగ్గొటాడు! నాలుగు రూపాయలు అక్కడకక్క మరీ కదంటి! లేకపోతే... అంగం కిందం కదలనివ్వను!” అని దొర బిర్ర బిగుసు కూర్చున్నాడు.

పంతులు హుంకరించాడు.

తలుపులయ్య గొణుక్కుంటూ, “ఆడు పొత్త బతుకు మళ్ళ అలాడతావుంటే మళ్ళె మీ గోలేటిదొరా!” అన్నాడు.

“నీకు తెలందూరుకోరా! దావాపంతులు గారి లిటిగేషన్”

★ జీవనలీల ★

(20 వ పేజీ తరువాయి)

మతి వగర్వంగా "నే కలాంటివన్నీ కనిపెట్టగలను అక్కా! నేను ఎంత అమాయకురాలినైనా అంత అమాయకురాల్ని కాదు" అన్నది.

"అవును, అలాగే తోసుంది" అన్నది జయ చిరాకుగా. వనవిహారి హోటల్ కి వచ్చినప్పుడు ఎక్కువసేపు లేడక్కడ. అప్పుడు అతడ్ని గురించి మతికి ఓ రకమైన భావం కలిగింది. కాని ఇక్కడ చూస్తే అతను మరోరకంగా కన్పించాడు. ఎప్పుడూ హడావిడిగానే ఉంటాడు. ఒక్క క్షణంకూడా తీరిక ఉన్నట్లు కన్పించ దతడికి. బొమ్మలు వేస్తూ కూచుంటే అతడికి అసలు ఆకలే లేదులే ఉంది. ఎప్పుడూ కుంచె పట్టుకునే ఉంటాడు. అతడికి చమత్కారంగా మాట్లాడటం—ఎదుటివాళ్ళని నవ్వించటం అంటే ఇష్టం కాబోలు అనుకుంది మతి మొదట్లో. హోటల్ గదిలో తన కెంతో నవ్వించాడు; ఇక్కడకొచ్చి చూస్తే అతను ఒట్టి పబ్బులా ఉన్నాడు. తన భర్త చాలా ప్రతిభ కలవాడని, తెలివికలవాడని ఒకసారి జయ మతితో అన్నది కాని, అతనలాంటివాడిలా కన్పించటం లేదు. అంతకంటె అతడు ఒట్టి పిరికివాడని చెప్పవచ్చు. జయ అంటే అతడు భయపడతాడు—కుముద్ కంటె ఎక్కువ భయపడతాడు. అందులో సందేహం లేదు. ఇంత నిరీహుడైన సామాన్య వ్యక్తిమీద జయకి అలాంటి అలాంటి అభిప్రాయం ఎలా ఏర్పడిందో మతికి బోధపడలేదు. వనవిహారి ఏదైనా చెయ్యగలడు—అందుకు కళరంగాల్లో పేరు పొందవలసినవాడు—కాని దారిద్ర్యం మూలంగా ఇలా ఉన్నాడు పాపం: అన్న జాలిని మతి మనసులో జయే కలిగించింది. బొమ్మలు గీసి గొప్పవాళ్ళవుతారా ఏమిటి ఎవరైనా?... ప్రతిభ, శిల్పం, చిత్రకళ—అవేవి ఏమిటో మతికి తెలియదు. అయినా జయ—వనవిహారిల సంపర్కంలోని అసంబద్ధతని ఆమె బాగా గ్రహించింది. తెలివి తేటలయినా ఉంటే అది జయకి ఉంది. భర్తని పెద్దరికంగా శాసించగలదామె. ...నక్కి సామర్థ్యాలు తెలుసుకున్నా నాడైనా వనవిహారి భార్య అంటే భయంతోనుకే ఆమెకి మర్యాదగా చూస్తూంటారు. పేద గృహాన వైభోగంగా ... భాగ్యదీక్షకైన గాజులా నటించవలసిన స్థితి ఏమవుతాడో—వనవిహారికికూడా అలాంటి నిస్సహాయస్థితి వచ్చి పడింది.

"నాకే కనుక డబ్బు ఉంటేనా మతీ! డబ్బుకోసం కాదు బొమ్మలు వెయ్యవలసిన అవసరంకూడా లేకపోతే—!" అన్నది జయ మతితో.

"ఎవరేది చేసినా డబ్బుకోసమే చేస్తారక్కా! చెయ్యరూ?"

"మామూలు వాళ్ళు చేస్తారు. కవులకీ చిత్రకారులకీ అలాంటి స్వల్ప విషయాలమీద దృష్టి ఉంటే జరుగుతుందా?".

మతి కొంచెం ఆలోచించి—"డబ్బుకూడా విలువ ఎంచేటి మరికే చేతిలోకి డబ్బు వచ్చింటేచాలు ఊరికే ఖర్చుపెట్టేస్తారు. నీ స్వభావంకూడా ఆయన స్వభావం లాంటిదే" అన్నది.

"నీకదేమీ తెలియదు మతీ! శిల్పమనస్సు కొంచెంచే దాన్ని జనీ సమర్థన చేయలేకపోతున్నాను. డబ్బున్నప్పుడు ఏదో నాలుగు రోజులు కొన్నాళ్ళు లోటులేకుండా జరుపుతుంటాను, వారి ప్రతిభకి తగిన సమ్మానం జరుపలేకపోతున్నాను."

మతి ఒక్కొక్కప్పుడు దగ్గిరికివెళ్ళి వనవిహారి వేసే బొమ్మల్ని చూస్తూ నుంచునేది వెనకాల. వనవిహారి చిత్రాలో చెట్లు చేమలు, ఇళ్ళు—మేడలు, మనుషులు, వాహనాలు అన్నీ అద్భుతంగా కన్పించేవి మతికి. ఆమె వచ్చిన సంగతి గమనించి వనవిహారి వెనక్కి తిరిగి చూసేవాడు. అతడి చూపులో ఆపేక్ష వ్యక్తమయ్యేది. "కాస్త తీరిక చిక్కగానే నీ చిత్తరువు ఒకటి వేసియిస్తాను పిల్లా!" అనేవాడు.

"నాకు వద్దు" అన్నది మతి.

"ఏం, కోపం ఎందుకు వచ్చింది?"

"పిల్లా అని పిలవద్దని అనలేదూ?"

వనవిహారి నవ్వాడు—"నీతో పనిపిల్ల ప్రశ్నించటంవరకూ నిన్ను పిల్లా అని తప్ప మరోరకంగా పిలవనే పిలవను"

మతిని చూసి జయ ఆమెని చేతో సైగచేసి పిలిచింది. దగిరకి వెళ్ళగానే జయ ముఖం గంభీరంగా పెట్టి—"చిత్రాలు వేసేప్పుడు దగ్గిరకి వెళ్ళి వారికి చిరాకు కలిగించకు మతీ!" అన్నది.

'అబ్బో! ఏమి ఆజ్ఞ అంటేను!' అనుకుంది మతి......

—(ఇంకా వుంది)

★ వడ్రంగిపిట్ట ★

సూర్యాస్తమం దలగా ... కొంటోంది. చుట్టు ప్రక్క అవాళింతా పోగయ్యారు. నలుగురు నాలుగుమాటలూ అన్నారు.

పటేల్ దొర పెదకోటుకు "దానెం కొట్టు తలుపులు తీయించ రయ్యా రూ!" అంటూ హుంకరించి వచ్చాడు.

మాగిన జనం చూసి ఏకిపోతూడు!

పంతులు పటేల్ చెవులో ఊదుతూ, "శామ్యేల్ గాణ్ణి వదలొద్దయ్య ... కూలి డబ్బులిచ్చి... లేకపోతే, మాకింతా మిగూ కొచ్చిపడుతుంది."

మిమనా రెండ్యాళ్లకెం చూసి తేలబోతూడు కేవేల్!

"నిచ్చెసంకాంటి నా ముకుటే వంటే కాదు: ఈనే మామూలు మనిషి నెయ్యా అంటే... సోలెనకొమ్మపూరి బాబోయ్!" అని గొంతు చించుకొని, ఏడుపు సాగించింది ముసిల్లి...

శామ్యేల్ జీవితపరిస్థితి అటో యిటో అన్నట్టుంది.

పంతులు వలగా జారుకున్నారు.

పటేల్ దొర ఉక్కిరిబిక్కిరయాడు.

తలుపులయ్య శామ్యేల్ దగర కూర్చుని ఏడుస్తున్నాడు.

సెగొంగొంతు కట్టుపడిపోయింది.

... కొరుకుతుంది తలలో ... చిక్కుల పడుతున్నాయ్!

ఇలాంటి హోరుగాలి విసిరింది రివ్వున!

కొబ్బరి చెట్టుమీద వడ్రంగిపిట్ట ఎప్పుడో ఎగిరిపోయింది!

ముసల్దాని కోకన్నాలు క్రుతి తిరుగుతూ రాగంలో పడుతున్నాయి.

పటేల్ దొర పెద్దగాడు కిచ్చిన పది రూపాయలు రొంటిలో దోపుకుని మరింత కావురు మంది ముసిల్లి.

శామ్యేల్ చుటూ అలముకొన్న విషాద జాలంలో పడిన వడ్రంగిపిట్ట...గిలగిలతన్నుకు చస్తోంది. ఉలి, బాడిశ అతనిచుట్టూ తిప్ప తాగి మృత్యు నృత్యం చేస్తున్నాయ్!


తలుపులయ్య కన్నీటిబొట్లు రాల్చి కర్తవ్యాన్ని తలిపాడు!

"తలుపు చెక్కలు మనిషిని బలిగోరాయ్. ధాన్యంకొట్లో కిక్ వుంది."

అంది ఆకాశవాణి. ★

Printed and published for [illegible] Estates Private Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad


సైనికులందరూ నిద్రపోగా చూసి విజయుడు, భీమన్న ఒకొక్క గుడారమే వెతకసాగారు....
కన్నడు ఇందులోనే ఉన్నాడు-సందడి అదే
భీమన్న పిల్లిలాగ మెల్లిగా కాపలావాడి వెనక్కి నక్కి.....
తమ్ముడూ! ఇలా చూడమ్మా-
ఎవర.....
నన్నెరగవ్? భీమన్నని!
విజయుడు లోనికి ప్రవేశించి వీరవర్మనీ, గంగన్ననీ, బందీగా ఉన్న కన్నడినీ చూశాడు-
ఓహో! ఈ నాటకానికి సూత్రధారి గంగన్న అన్నమాట!
మహారాజా! నీ బంట్ల తెలివితక్కువతనం వల్ల ఈ వెధవ దొరికాడు- ఈసారి నేనే స్వయంగా వెళ్ళి అసలు రాజును పట్టి తెస్తా....
గంగన్నా! నీకెందుకంత శ్రమ- ఇదుగో నేనే వచ్చా-!


సంక్రాంతి విడుదల
అన్నపూర్ణా వారి
మాంగల్యబలం
నిర్మాత:
D. మధుసూదనరావు, B.A.
దర్శకుడు:
ఆదుర్తి సుబ్బారావు
ఆత్రేయ.
కొసరాజు • శ్రీశ్రీ.
సెల్వరాజ్.
వేణు
కృష్ణారావు • సుబ్బారావు.
సంజీవి.
నవయుగ రిలీజ్.